


ఆంధ్ర సచిత్ర
సినిమాలో నేపథ్యసంగీతం
27-4-6
ANDHRA SACHIT



ఉ ద్యా న వ న ం
ఫొటో : శ్రీధర రామకృష్ణమూర్తి, న్యూఢిల్లీ.



ఆంధ్రప్రదేశ్ లోని ప్రధానకేంద్రా లన్నింటిలో ప్రదర్శింపబడుచున్నది.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 33

27-4-60
బుధవారం

శార్వరి వైశాఖ శుద్ధ విదియ

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

వీనస్ వారి 'పెళ్లికానుక' లో
కృష్ణకుమారి.

ఉత్తరాలు

అధ్వాన్నం

ఈ మధ్య ఆంధ్రపత్రిక అసహ్యంగా తయారవుతోంది. కథలు చాలా అధ్వాన్నంగా వుంటున్నాయి. మా అభిమాన పత్రిక యిలా కావడం చాలా విచారకరంగా వుంది.

గోడుగునూరు సుబ్బారావు
కాకినాడ.

* * *

"ఆంధ్ర సచిత్ర వార పత్రికను" దాదాపు ఏడెనిమిది సంవత్సరాల నుండి చదువుతున్నాను. మధ్యలో కొన్ని పుస్తకాలు చదవలేదనుకోండి, చదువు గొడవలో పడిపోయి చాలా పుస్తకాలు చదవలేదు. ఈ శెలవల్లో అవి తిరగేశాను. కాని అవన్నీ చదువుతుంటే "ఇది ఆంధ్రపత్రికేనా" అనిపించింది. ముఖ్యంగా కథానికలు అధ్వాన్నంగా తయారవుతున్నాయి. ఎక్కడచూసినా రొమాన్సు ప్రేమలూ, జెలసీలు, ఇది తప్ప మరొక కథావస్తువు లేదు. ఈ కథలింత చౌకబారుగా దిగజారిపోవటానికి కారణం ఏమిటి? ఒకప్పుడున్న ప్రఖ్యాత రచయితలందరూ ఏమయినారు? "ప్రేమకథలు" వ్రాయకూడదనే నిబంధన పెడితే కాస్త బాగుపడతాయేమో ఈ కథానికలు!

మిస్ ఎక్స్, తెల్లప్రోలు.

రైట్ రైట్

13-4-60 సంచికలోని "సినిమా సెక్షన్‌లో (గొప్ప గొప్ప విషయాలు) సుజాత చిత్రం గురించి రాస్తూ మూఢవిశ్వాసంగా దుర్గాఖోటే, నటించిందన్నారు. తప్పు సార్! మూఢవిశ్వాసంగా నటించినది లలితాపవార్.

కలగర్ల నరసింహమూర్తి
బరంపురం.

రైట్ సార్-మీరే రైటు.

వ్యాసం పేరేమి

నేను వ్రాసిన వ్యాసం వేసుకొనేదీ వేయనిదీ వెంటనే ఈ కార్డు అందిన వెంటనే వ్రాయమని కోరుచున్నాను. ఏ తీరాలలో ఐనా ప్రచురించితే బాగుండునని నా ప్రార్థన.

ఆకెళ్ల వెంకటసత్యరామ
రఘుకుమార్
నరేంద్రపురం.

వ్యాసం పేరేమిటి?

ముఖచిత్రం

ఎచ్చటపడితే అక్కడ సినీతారల బొమ్మలతో విసిగియుండు కండ్లకు కొనబోయే వారపత్రిక 'ముఖచిత్రము'నందు కూడ సినీతారల పోజులతో మనస్సు బేజారైపోవుచున్నది. ముఖచిత్రము ఆకర్షణీయముగా నుండుటకు ప్రపంచగాన సినితారలుతప్పయితర దృశ్యములు లేవా?

(62-వ పేజీ చూడండి)

రాజధాని కబుర్లు

"పరిమళాలు వెదజల్లే మన పట్టణాలు"

అదిగో ద్వారక - అని పూర్వం ఎవరైనా అంటే; ఆలమంద అదిగో-అనే వారట వెంటనే మరొకరు. ఎక్కడో విన్నట్లు జ్ఞాపకం. అప్పట్లో ముఖ్యవీధి పారిశుద్ధ్యం ఆవిధంగా ఉండేదన్నమాట! మధురానగరిలో చల్ల నమ్మబోదామని ఒక భామ పోతూంటే, దారికడ్డంగా నిలబడ్డాడో కృష్ణుడు. దారి తెన్నూ కాన రాక ఆనంద భైరవిలో పాట ప్రారంభించింది లేమ. జిల్లాబోర్డు రోడ్లు అలా ఉండేవి కాబోలు పూర్వం!


సాహిత్యాన్ని తిరగేసి చూస్తే, పౌరాణిక గాథలు కవిత్వీకరించటం చాలా మంచిదనిపిస్తుంది. ఈ కాలంలో కవితలయినా, ఆ కాలంలో ద్వారక, మధుర ప్రధానమైన నగరాలని మనం అంగీకరించక తప్పదు. అటువంటి ద్వారకలోనే ఆవుల మందలు కాదూ, మదూ తెలియకుండా రోడ్లమ్మట తిరిగితే; అటువంటి మధురకు పోయే దారిలోనే, కొంత పాటు వుంటే దారి కనబడనంత ఇరుగ్గా ఉండేదంటే — చిన్న చిన్న పట్టణాల సంగతి ఏం చెప్పాలి!

ఐతే - పరిస్థితిలో అప్పటికీ ఇప్పటికీ విశేషమైన మార్పేమీ వచ్చినట్టు కనబడదు. ఇప్పటికీ నగరాల్లో ఆవుల మందలు తిరుగుతూనే ఉన్నాయి అటూ ఇటూ, మేత మేస్తూ, నెమరేస్తూ. విజయవాడవంటి పట్టణాల్లో ఇప్పటికీ పందుల స్వైరవిహారం ప్రదర్శిస్తూ సంఘాలు పెరుగుతూనే ఉన్నాయి. కాలువెంట ఉరుకుతూ, పొర్లుతూ, గర్జిస్తూ.

ఈ వారం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు: ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని పట్టణాల్లో ప్రవేశించేటప్పుడు ముక్కు మూసుకోవలసి వస్తుందని; ఆ 'పరిమళాలు' ఆ పట్టణాల్లో పురపాలన స్థాయి ఎంతో సూచిస్తాయని. రాష్ట్రస్థాయిన జరిగిన పురపాలక సంఘాల అధ్యక్షుల, కమీషనర్ల, ఇంజనీర్ల సంయుక్త సమావేశాన్ని గత ఆదివారం శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఆ సమావేశంలో కే వెయ్యాలని అధికారులూ నాయకులూ ఆయన కోరారు. ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు అధ్యక్షత వహించారు. పుర ప్రముఖులు వచ్చారు.

సమావేశం జూబిలీహాలులో జరిగింది. ఇంజనీర్ల తరఫున శ్రీ తిమ్మారెడ్డిగారు, కమీషనర్ల తరఫున శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగించారు. రాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల సమాఖ్య కార్యదర్శి శ్రీ కోట్ల నరసింహారావు వందన సమర్పణ చేశారు.

కానీటికి ఇన్‌స్పెక్టర్లు ఇద్దరూ ముందుగానే హాల్లోకి కాఫీ హోటళ్ళనుచేరి, కాఫీ టీలు సేవించటం, పానీయాలు సేవించి కబుర్లాడటం, తమ డ్యూటీ నిర్వర్తించటమని అనుకోవటం జరుగుతూంటుందని శ్రీ సంజీవయ్య విమర్శించారు. పాకీ పనివారు, వీధులూ శుభ్రం చేయటం లేదని, మంచినీరు సక్రమంగా చేయటం లేదని ఆయన చెప్పారు. తమకు ఇటువంటి అనుభవం ఉందని చెబుతూ, రాష్ట్రంలో ఒకటి రెండు పురపాలక సంఘాలు మాత్రమే పారిశుద్ధ్య కార్యక్రమం సరిగా జరుపుతూంటున్నాయని అన్నారు.



ఆంధ్రరాజధానిలో ఏప్రిల్ 7వ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం జరిగింది. మలేరియా నిర్మూలనాభ్యాసానికి కావలసిన కొన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రత్యేక శకటాలపై పట్టణంలో వీధులలో ఊరేగించారు.

★ రాజధాని కబుర్లు ★

ముఖ్యమంత్రి విమర్శలను ప్రతిధ్వనించారు మరొకరిద్దరు మంత్రులు.

సత్యం—ఔచిత్యం

మంత్రుల ఉపన్యాసాలలోని సత్యాన్ని శంకించలేం మనం. కొన్ని చదరపుమెళ్ళ పక్క వేసుకుని, 'పునర్జన్మించిన' కుంభకర్ణుడిలా నిద్రిస్తున్న హైదరాబాదు నగరపాలక సంఘమే సాక్ష్యం! ఎక్కడికక్కడే, ఏ పట్టానికా పట్టమే సాక్ష్యం.

ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్న ఓ మాజీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో రాష్ట్రప్రభుత్వోద్యోగుల్లో నిజాయితీ లోపించిందని ఒక ప్రకటన చేశారు. అప్పుడు రాష్ట్రోద్యోగుల సంఘం ఒక తీర్మానం చేసింది. అనుమానమున్నచోట, విచారణ జరిపించమంది. ఋజువైనచోట, శిక్ష విధించమంది. కాని అయోమయంగా ఇటువంటి విమర్శలు చేయకూడదంది. ప్రతిపక్షాలకు అధికారాలుండవు - లోపాలు కనిపిస్తే, బహిరంగ విమర్శలు చేయడం ప్రతిపక్షాల విధి. లోపాలను సవరించడం ప్రభుత్వపక్షం విధి:

ముఖ్యమంత్రి, తదితర మంత్రులు, ఆ నాడు ఆ సమావేశంలో ఆ విధంగా విమర్శించడం సహజమే, న్యాయమే! కాని పత్రికా ప్రతినిధులున్న బహిరంగ సమావేశంలో ఆ విమర్శ చేయడంలో ఔచిత్యం కనబడదు.

ప్రజాస్వామ్యంలో అధికారులు తమ క్రింది అధికారుల తప్పిదాలకు తాము బాధ్యత వహించవలసిన అవసరం లేదు. తమ బాధ్యత తిరస్కరించి, దోషులను శిక్షించవచ్చు! కాని—బహిరంగంగా క్రింది అధికారుల దోషాలకు బాధ్యత వహించవలసి ఉంటుంది.

హైదరాబాదు నగరపాలక సంఘ కార్యక్రమ 'నిర్ + వహణ' పద్ధతి లోకవిదితం. అవినీతికి నిర్వచనం ఆ కార్యాలయంలో దొరుకుతుంది. అసమర్థతకి అర్థం ఇక్కడే తెలుస్తుంది మనకి. సమర్థ అధికారులుగా ఇక్కడికి చేరినా, కాలు తిరక్కుండా పులుల్లా వచ్చిన వ్యక్తులు పిల్లులై, బిగువు లాగలేని జీవుల ట్లు బద్దలు చేస్తున్నారు.

కోఠీనుంచి పుత్లీబౌలీపోయే రోడ్డుకి ఎడం పక్క విశాలమైన పేవ్‌మెంటు ఉండేది ఇదివరలో. ఆ రోడ్డు ఎప్పుడూ బస్సులు తిరిగే రోడ్డు. అంతేకాదు. అక్కడే ఎప్పుడూ బస్సులు ఆగి ఉంటాయ్ అటూ ఇటూ కూడా. ఆ పేవ్‌మెంటును చంపి, 'మల్గీ'లను కట్టాలని బుద్ధి పుట్టింది నగరపాలక సంఘానికి. పబ్లిక్ వర్క్సు శాఖ వారించింది. ఫలితం లేకపోయింది. పని ప్రారంభించబడి—ఎన్ని నెలలయిందో! ఇక్కడ పని ప్రారంభించిన తరువాత పని ప్రారంభించిన మల్గీలు, న్యూ తాజ్ మహల్ హోటల్‌కి ఎదురుగా పూర్తై ఎన్ని నెలలుగా [illegible] అద్దె తెస్తున్నాయ్? ఎక్కడుంది ఈ జాప్యంలో లోపం?

ఇటీవల బస్సు స్టాండు ప్రక్కనే ఉన్న స్థలాన్ని నిజం ఏ మూడు రూపాయలకో నగరపాలక సంఘం రాజకీయ పక్షానికి అమ్మిందని వార్త. "విద్యా సాంస్కృతిక కార్యక్రమాల వ్యాప్తి" లక్ష్యమని వినికిడి. ఈ అమ్మకం ఏ న్యాయసూత్రాల ననుసరించి జరిగిందో?

అందువల్ల ముఖ్యమంత్రి, తదితరమంత్రులు చేసిన నిశితవిమర్శలో సత్యానికి మనం అందరం భోరున పడి రక్షించవలసిన నిదర్శనం నగరపాలక సంఘం. కాని ఈ సత్యాన్ని గ్రహించడానికి ఎంతకాలం పట్టింది ప్రదేశ్ ప్రభుత్వానికి? కోఠీనుంచి సుల్తాన్‌బజార్ వరకు ఉన్న రోడ్డు, కింగ్ మెమోరియల్ హాల్ నుంచి వైశ్య వసతిగృహం వరకు రెండు సంవత్సరాలుగా పూర్తి చేయబడకుండా ఉండిపోయిన రోడ్డు—ఇవి మంత్రులెన్నడూ చూడలేదా? నారాయణగూడాకి ఇక్కడపలికే మధ్యనున్న వంతెన వెడల్పు చేయించడం విషయంలో తొమ్మిది సంవత్సరాలుగా పడివున్న ప్రణాళిక సంగతి ప్రభుత్వానికి తెలియదా? ఇక్కడ పునాదిరాళ్ళు ఇరుగుపొరుగు ఇళ్లల్లో పొయ్యి నిలపడానికి పనికివస్తున్నాయి.

పరిష్కారమార్గం ఏమిటి?

ఆంధ్రదేశంలో సుందరమని అనిపించుకునే పట్టణాలలో ఒకటైన కాకినాడలో కూడా కొన్ని వీథులు దుర్గంధభూయిష్టాలుగా ఉన్నాయన్నారు మంత్రి శ్రీ పళ్ళంరాజు. ఎన్నికైన కౌన్సిలర్లు, శానిటరి ఇనస్పెక్టర్ల (అప) కీర్తిపై ఆధారపడి ఉండడం ఒక కారణం కొన్నిచోట్ల అన్నారు మంత్రి:

వ్యాధి నిర్ణయమైంది. మందు వేయడమే తరువాయి. ఈ పరిస్థితుల్లో పురపాలక సంఘాలకు ఎక్కువ అధికారాలు ఇవ్వడమే మార్గమా? బహుశః మనకు తెలియని అనేక కారణాలవల్ల, అదే పరిష్కారమార్గం అయ్యుండవచ్చు. కాని హైదరాబాదు నగరపాలకసంఘం విషయంలో ఇది మార్గంగా కనబడదు. కార్పొరేషన్ పదవుల్లో అధిక సంఖ్యాకులకు 'బాధ్యత' అనే మాటకి స్పెల్లింగు తెలియదు. కార్పొరేషన్ ఖర్చుతో ఒక ముసల్మాన్ పండుగ ఇటీవల జరపడం ఒక ఉదాహరణ. దీనికి తోడు నియమాలు, నిబంధనలు లేని, తెలియని ఉద్యోగులు నగరపాలకసంఘంలో 'పని చేస్తున్నారు'. 'పండోలవాడేను మా షాయ్' అని యిదివరకు ఈ 'కబుర్ల'లో రాసిన దొక ఉదాహరణ.

హైదరాబాదు నగరపాలక సంఘాన్ని రద్దుచేయవలసిన పరిస్థితి కొన్ని సంవత్సరాల క్రితమే ఉదయించింది. రద్దు చేసి సమర్థుడు, సహృదయుడు ఐన ప్రత్యేకాధికారిని ప్రత్యేకంగా నియమించాలి. ఉద్యోగులను బదిలీ చేసో, సవరించంగానో — ఆ కార్యాలయాన్ని ప్రక్షాళితం చేయాలి. కొంత కష్టపడైనా, ఆ సంఘాన్ని ఇరవైయో శతాబ్దంలోనికి తీసుకురావాలి. 'బీరూ సిగరెట్టు; పానూ, బీడా, వనితా, విత్తం' పద్ధతి పరిపాలన రాజధాని నగరంలో సాగడం మనకెవరికీ సంతోషింపదగింది కాదు. నగరపాలక సంఘం ఏ తీరున పాలిస్తుందో శాఖోపశాఖలుగా విభజించి వచ్చేవారాల్లో చూద్దాం. అది పాలించడం ప్రారంభిస్తే కాని, మిగిలిన వ్యవస్థలు పనిచేయడం ప్రారంభించలేవు.

'మధ్యలో మనవి మనవిమాటలు'

రెండు వారాలక్రితం అనర్ఘానంద స్వామి లేఖలో పేర్కొన్న రంగస్థలికి ప్రాచ్యరూపకల్పన ఏవిధంగా చేయాలో సూచించడానికి ప్రభుత్వం శ్రీ బి. ఎన్. రెడ్డి అధ్యక్షతన ఒక సంఘం నియమించడం అందరికీ సంతోషం కలిగిస్తుంది. కాని సంఘంలో కనీసం ఇద్దరు విమర్శించదగిన రూపానికి కారకులు, ప్రేరకులు. శ్రీ బి. ఎన్. రెడ్డికి సహాయకారులుగా అంతకన్న మెరుగైన వ్యక్తులు ఒకరిద్దరుంటే బాగుండేది.

* * *

ఇంగ్లీషు భాషలో మంచి మార్కులు, బహుమతులు తెచ్చుకుంటూన్న ఒక విద్యార్థి 1958 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు కూచొని 63 గురు విద్యార్థులలో ఒకడుగా శిక్షితుడయ్యాడు. 'కాపీ కొట్టినందుకు' ఓ ఏడాది పరీక్షలకు కూచోడానికి వీలు లేదని శాసించబడ్డాడు. 1959 అక్టోబరు పరీక్షలో [illegible] ఐదు మార్కులు తెచ్చుకుని కృతార్థుడయ్యాడు. న్యాయమూర్తి శ్రీ [illegible] ఇచ్చిన ఇక్కడి తీర్పుద్వారా బహిరం[illegible]

(60-వ పేజీ చూడండి)

న్యూఢిల్లీలేఖ

శ్రీకృష్ణ

పార్లమెంటులో జనతాకార్ల తర్జనభర్జన

జనంకోసం ప్రభుత్వం!


"జనతా షైళ్ళు" ప్రభుత్వం ఏర్పాటు చేసింది. త్వరలో 'జనతా కార్లు' కూడా రాబోతున్నాయి.

కానీ, జనతా ప్రభుత్వం, జనతా మంత్రులు, జనతా పరిపాలన అనేవి కూడా సాక్షాత్తూ సిద్ధించినప్పుడే జనం పూర్తి ప్రయోజనం పొందుతారు. రాజకీయ పరిపాలనా రైలుమార్గంలో జనతా ఎక్స్‌ప్రెస్ ఇంతవరకు నడిచినట్టు లేదు !! అందుకే పార్లమెంటు ప్లాటుఫారం మీద కనిపెట్టుకు కూర్చుంది జనత.

ఏదైనా కొంత సంచలనం సృష్టించాలనే తహతహ శ్రీ ఫిరోజ్ గాంధీకి ఎప్పుడూ వుంటుంది కాని, లాలూచీ బయటపెట్టడం ద్వారా ఇదివరలో ఆ తహతహ బహిర్గతం అయింది. దానిఫలితంగా సేఠ్ రామకృష్ణ డాల్మియా గుట్టు రట్టుకెక్కింది. జీవిత భీమా కార్పొరేషన్ గొడవలో శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ హెచ్. ఎం. పటేల్ – ఈ యిద్దరూ రాజీనామా యివ్వటం శ్రీ గాంధీ కృషి ఫలితమనక తప్పదు. ఇదంతా గతం – ఇప్పుడు అసంగతం.

అయితే శ్రీ ఫిరోజ్ గాంధీ కొన్ని ప్రభుత్వ ఆచారాలమీదా, పాలనా పద్ధతుల మీదా ఎక్కువ మక్కువ చూపిస్తూ – ప్రస్తుతం వాటిని సమర్థిస్తున్నారు. రక్షణ శాఖకు చెందిన ఆడిట్ నివేదిక ఆడిటర్ జనరల్ 'సమయంలో' అందచేయలేనట్లే ఆందోళన ఒకటి యిప్పుడాయన లేవదీశారు. రాష్ట్రపతికి నివేదిక సమర్పించేముందు అందుకు చెందిన శాఖకు చూపించాలనే పద్ధతిని ఆడిటర్ జనరల్ పాటించలేదని శ్రీ గాంధీ ఆరోపించారు. నాలుగువందల పైచిలుకు మందిగల సభలో పాలక

ఢిల్లీ ప్రపంచ వ్యవసాయప్రదర్శనంలో అమెరికన్ విభాగానికిచెందిన భవనాలను రాయబారి శ్రీ బంకర్ భారతప్రభుత్వానికి అప్పగించారు. 5 ఎకరాల స్థలంలో కట్టిన 4 భవనాలు, 32 సువర్ణగోపురాలతో ఇక్కడదదృశ్యంచూడముచ్చటగాఉంటుంది.



★ న్యూఢిల్లీ లేఖ ★

ముందెవరి సూత్రమే తనపై పడకు తప్పుకోగలిగారు శ్రీ గాంధీ. లోకసభలో శ్రీకృష్ణ మీనన్‌కిగల పలుకుబడికి యిదో నిదర్శనం!

రక్షణశాఖలో జరుగుతున్నవని చెబుతున్న అవకతవకలమూలాన ప్రజాధనం వృథా అవుతున్నదా అనేది ప్రశ్న! పన్ను చెల్లించేవారి సొమ్ము నష్టం అవుతున్నదా? ఆడిటర్-జనరల్ నివేదికలో కొన్ని అంశాలు పరిశీలిద్దాం

ఆడిట్ నివేదిక

"1958 మార్చిలో భారత ప్రభుత్వం మూడురకాల ట్రాక్టర్లను సప్లయి చేయడానికి గాను పరిమితంగా టెండరు కోరింది. అయితే టెండర్లు రాగా అందులో ఒకటి చాలా చౌకగా ఉన్నట్లు భావించి ప్రభుత్వం మొదటి రెండు రకాల ట్రాక్టర్ల సప్లయికోసం ఒప్పందం కుదుర్చుకున్నది.

మూడవరకం ట్రాక్టర్ల సరఫరాకు వీలుపడదని ఆ కంపెనీవారు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఇదికూడా ఒప్పందంలో భాగమే. వాణిజ్య, పరిశ్రమల శాఖ తోడ్పాటుతో నే యీ ఒప్పందం కుదిరింది. ఒప్పందం కుదిరిన నెల రోజులలోగా మొదటి రెండు రకాల ట్రాక్టర్ల సప్లయి జరగాలనీ మూడవ రకం వాటి నిర్మాణానికి పూనుకోవాలని ఒక షరతు. ఇండియాలో మూడవరకం ట్రాక్టర్ల తయారీకి అమెరికాలో కంపెనీ అధిపతులు అనుమతించడంలో యిబ్బందులున్నాయట! దాంతో ఈ ఒప్పందాలు భగ్నమయినాయి. ఇతర కంపెనీల ట్రాక్టర్లతో ఆ కంపెనీకి అంత అనుభవం ఉండదనే ఉద్దేశ్యంతో రెండవ కంపెనీ టెండర్లు కూడా తిరస్కరించింది ప్రభుత్వం.

ఇలా ఈ వచ్చిన టెండర్లను వినియోగించుకోకుండా రక్షణశాఖ 1958 నవంబరు 9వ తేదీన ఒక జపాన్ సంస్థతో ఎరికొత్త ఒప్పందం చేసుకుంది టెండర్లు మళ్లీ పిలవకుండానే ఇలా జరిగింది. ముందు తెచ్చిన 'సైన్యం అనుభవం' ప్రసక్తి లేకుండానే ఈసారి చకచకా నిర్ణయం జరిగిపోయింది. ట్రాక్టర్లను తీసుకునే ఒప్పందంలో జపాన్ సంస్థ హామీలు కొన్ని యిచ్చిందట. మునుపటి బ్రిటిష్ సంస్థలో అలాటి హామీ లేమీ లేవు. ఈ ఒప్పందం జరిగిన వెంటనే ట్రాక్టర్ల దిగుమతి జరుగలేదు. దిగుమతి అయిన తర్వాత వాటివల్ల జరిగిన సర్వీసులో అసలు తేలింది. ఈ ట్రాక్టర్ల ఉపయోగం పరిశీలించేటందుకు ప్రభుత్వం సాంకేతిక నిపుణుల సంఘం ఒకదానిని జపాన్ పంపింది. కాని అప్పటికే ఒప్పందంమీద సంతకాలు జరిగిపోయాయి!

జపాన్ ట్రాక్టర్ల ధరలు సమంజసంగానే ఉన్నాయి - అయితే వాటి పనితీరు బట్టి, సన్నికవిలువ అని పుటాయి. దండకారణ్య ప్రాజెక్టు పనికోసం 58 ట్రాక్టర్లను పునరావాస మంత్రిత్వ వర్గం వారు ఖరీదు చేశారు. అందులో 16 ట్రాక్టర్లు చెడిపోయి పనికి రాకుండా పోయినాయి కొంతకాలం."

ఇంతకూ ఆడిటర్-జనరల్ ఆరోపణలు నిజమేనా? ఈ ఆరోపణ కేవలం ఒక వైపు నుంచి చూసి సమగ్రంగా పరిశీలించకుండా చేసినవని శ్రీ కృష్ణమీనన్ ప్రకటించారు. ఇప్పుడు శ్రీ ఫిరోజ్ గాంధీ ఆ మాటను సమర్థిస్తున్నారు.

కాని శ్రీ గాంధీ, మీనన్‌లు అసలు కథంటూ ఏమైనా బయటపెట్టారా? అదేమీ లేదు! అలా అంటున్నప్పుడు ఆడిటర్ జనరల్ చెప్పినవే నిజాలుగా ప్రజలు భావించక చేసేదేమిటి? చేయాల్సిందేమిటి? ఒకనాటి జీప్ కార్ల గొడవలాగే ఇది మరోగొడవ. పై ప్రముఖులు ఇద్దరికీ రాత్రిళ్లు కొన్నాళ్లు నిద్రపట్టకపోవడం ఖాయం! ఇది అలాంటి బెడదమరి!

* * *

అశోకా హోటల్

1960 మార్చి 31, తో అంతమైన సంవత్సరంలో లెక్కలు ఇంకా ఆడిట్ కాలేదు. కానీ ఉజ్జాయింపు లెక్కల ప్రకారం రోజుకి 300 మంది జనం బసచేశారనీ, నికర లాభం ఎనిమిదిలక్షలు ఉండవచ్చునీ అనుకుంటున్నారు.

ప్రభుత్వంనుంచి పొందిన ఋణంలో 10 3 లక్షలు ఇదివరలో నే హోటల్ తీర్చివేసింది. వడ్డీ క్రింద అసలు అంతా కలిపి చెల్లించిన మొత్తం 30 17 లక్షలు.

* * *

సమిష్టి సమస్య

ఇటీవల రైల్వేమంత్రి ప్రశ్నోత్తరాల

తెలుపు—నలుపు

ప్రతికథకు పూర్వాపరాలు ఉంటాయనుకుంటే; జలియన్‌వాలాబాగ్‌ను జ్ఞాపకంచేసే పశు రుధిరుని పెంచిన దక్షిణాఫ్రికా విషాదగాథకూ ఒక పూర్వగాథ వుంది. పూర్వం ఇండియన్ సివిల్ సర్వీసులో పనిచేసిన శ్రీ ఫిలిప్ మేసన్ ఆఫ్రికాను గురించి ఒక గ్రంథం రచించారు. దానిపేరు 'ది బర్త్ ఆఫ్ ఎ డైలెమా' అందులో 'జాతి విభేదాలకు మూలకారణాలు' అనే ఒక గాథ వుంది

"పదిహేడవ శతాబ్దంలో గుడ్ హోప్ అగ్రానికి చేరుకున్న శ్వేతజాతీయులకు స్థానికంగా అక్కడ ఉంటున్న హాటెన్‌టాట్, బుష్‌మన్, బంటూ జాతులతో పొత్తు. ఉమ్మడి జీవనం. ఎందుచేతనూ కుదరలేదు. ఆఫ్రికన్ జాతిస్త్రీలను పనిమనుషులుగా, పురుషులను బానిసలుగానేసి జీతం కలాయించడానికి పునాది యిదే. పవిత్రగ్రంథమైన బైబిల్ అంటే ఆఫ్రికన్ జాతులకు ఏదో విముఖత్వం ఉండేది. ఆ పవిత్రగ్రంథం నిర్మలంగా పవిత్రంగా సాంగత్యం పొందకుండా వుండే మనస్తత్వ అభినివేశంతో శ్వేత జాతీయులు ఆఫ్రికన్లను అంతరంలో కించి అంటరానివారుగా చూశారు. వారిని మిత్రకళత్రాలుగా సమానులుగా చూడకపోవడం. కలిసి భోంచేయడం, స్నేహాలుగా కలిసి తిరగటం — అంతేకాక దైహికంగా గల సంబంధాలన్నీ దాదాపు నిషేధించి ఆఫ్రికన్లను దూరంగా ఉంచడం చేశారు.

నెదర్లాండ్స్ ఈస్ట్ ఇండీస్ కంపెనీ నుంచి ఆఫ్రికాకు అధ్యక్షుడుగా వచ్చిన తొలి శ్వేతజాతీయ అధికారికీ, పనిమనిషిగా ఉన్న ఒక హాటెన్‌టాట్ యువతికీ కొంత సంబంధం కలిగింది. పరస్పర తృప్తికోసం ఈ సంబంధం కలిగినా ఇద్దరూ ఇది ప్రేమ అనుకున్నారు మొదట. కొన్నాళ్లకు మనం చేస్తున్నది మహా నీచం, పాపం. మనం పతితులమైనామని అపరాధ శ్వేత జాతీయుడికి కలిగింది. తిరువాత పెళ్లి చేసుకున్నాడు. గతంగతః మరిచి పోవాలనుకున్నాడు. ఇకముందు తరాలవారు ఈ సాంకర్యంలో పడకుండా తగినదూరంలో ఆఫ్రికన్లను ఉంచాలని పదుంకట్టారు. దాంతో తెలుపు—నలుపు జాతులమధ్య, ప్రేమ, పెళ్లి—మంచితనం—మన్నన పోయినాయి.

కింబర్లీ బంగారు గనుదగ్గర శ్వేత జాతిస్త్రీలు కఫీర్ జాతిస్త్రీలను పనికత్తెలుగా కూడా నిషేధించారు.

తెలుపు — నలుపుల మధ్య గాలి కూడా వీచకుండా పోయింది.

తెల్లజాతి బ్రహ్మచారి ఒకాయన మొకంలో కింబర్లీ యువతితో సంబంధం పెట్టుకున్నాడని తెలిసినా, ఆ 'నీతి' బాహ్యుడు జాతిబాహ్యుడని ప్రకటించేది సంఘం." ★

సమయంలో మాట్లాడుతూ—"వ్యక్తిగతంగా ఏ మంత్రి ఏ పనిచేసినా దాని బాధ్యత సమష్టిగా మంత్రివర్గానికి అంతటికీ వర్తిస్తుంది" అన్నారు!

శ్రీ మొరార్జీ దేశాయ్ అదే సందర్భంలో తన పన్నుల ప్రతిపాదనలను సాటి మంత్రులే విమర్శిస్తున్నారని పేర్కొన్నారు.

ఇది ఇలా ఉండగా ప్రాథమిక విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా వినియోగించాలని, రాజ్యాంగ నిబంధనలను బట్టి ఇది న్యాయమేనని విద్యా మంత్రి అంటున్నారు.

శ్రీ జగ్ జీవన్ రామ్ తాను చెప్పింది ముఖ్యమైన రాజ్యాంగ విషయం అన్నారు. మంత్రుల సమష్టి బాధ్యత అనేది బ్రిటిష్ రాజ్యాంగ సౌధానికి పునాది రాయి అంటారు ఆయన. సమష్టి సంప్రతింపులతో బాటు బాధ్యతా ఉండాలని ఆయన వాదం. కనుక ముందు సంప్రతింపులుంటేనే బాధ్యత వహించగలరు మంత్రులు.

సమష్టి బాధ్యత లోపించిన ఘట్టాలకు నిదర్శనంగా మనకు గతంలో సర్ మన్మొఖం చెట్టి, లాల్ బహదూర్ శాస్త్రి, టి. టి. కృష్ణమాచారిగార్లు తమ స్వంతబాధ్యతకు రాజీనామా యివ్వవలసి వచ్చింది. బహిరంగంగా తనపై సాటిమంత్రులు విమర్శలు పడుతుంటే మరి ఆర్థిక మంత్రి అలా ఫిర్యాదు చేయక తప్పడంలేదు. కారణం ఒకటే. మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాతే పార్లమెంటులో ఈ ప్రతిపాదనలు జరిగాయి!

ఇక ప్రాథమిక విద్యకు కేంద్రనిధులు కేటాయించవచ్చునని రాజ్యాంగ నిబంధనలలో ఉంటే కేంద్ర, రాష్ట్రాల మధ్య ఈ శాఖల పంపిణీలే ఉండేవి కావు.

* * *

'జనతా' కార్

మొన్న లోక్ సభలో పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా 'జనతా కారు' విషయమై ఇలా చెప్పారు.

"వెనక శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు మనకు 'జనతా' రైళ్లు వచ్చాయి. వాణిజ్య, పరిశ్రమల మంత్రిగా ఆయన—మనం. మన దేశంలో మన కోసం తయారుచేసుకునే కారులను కూడా మనకు సమర్పిస్తారని ఆశిస్తాను. క్రింది మధ్యతరగతివారంతా, 6, 7 వేలలో అందుబాటులో అందమైన కార్లు కావాలంటున్నారు.

'జనతా రైళ్లు' లాగానే 'జనతా కార్లు' కూడా వెంటనే తయారుచేయవలసిన అవసరం ఎంతైనా ఇప్పుడు కనిపిస్తున్నది."

కాగా ఈ కార్లు పబ్లిక్ రంగంలో తయారవుతాయని పత్రికలు ప్రకటించాయి.

శ్రీ షా చేసిన వీరోచిత ప్రకటనతో సభాప్రాంగణంలో లింకన్ అందరికీ స్మృతిపథానికి వచ్చారు!

బాగా పరిశీలించి చూస్తే ఈ జనతా రైలుకీ జనతా కారుకీ సంబంధమే లేదు. రైళ్ల వల్ల విదేశ ద్రవ్య మార్పిడిలో నష్టం అంటూ ఏమీ లేదు. కార్లు తయారు చేయాలంటే 5 కోట్ల రూపాయలు ఈ మార్పిడిలో పోతుందని ఝా కమిటీ వెల్లడించింది. రైళ్ల యాజమాన్యం కేంద్ర ప్రభుత్వానిది. కార్ల యాజమాన్యం క్రింది మధ్యతరగతి వారిది. 6000—6500 చేసే కారు అంటే భాగ్యవంతులకారే అయిందిగాని సామాన్యులకు ఏ విధంగానూ అక్కరకు రాదు. కనుక అది 'జనతా కారు' కాదు. శ్రీ షా ఊహాగానాలతో మరి సోషలిస్టు పద్ధతి సమాజ నిర్మాణ కార్యక్రమం ఇంకా ఎలా ఎలా సాగుతుందో బాగా తెలీదు. ఒకటి మాత్రం నిజం. 'జనతా' కార్ల తయారీకి ప్రయివేటు పెట్టుబడులు లభించగలవు!

భారత్ ఋణాలు ఇచ్చిన వివిధ దేశాలు గత మాసం వాషింగ్టన్‌లో సమావేశమై, పబ్లిక్ రంగంలో చేతి గడియారాల ఫ్యాక్టరీ ఏర్పాటుచేసే అవకాశాలు పరిశీలించారని తెలుస్తోంది. ఈ సమావేశంలో వీరు ప్రయివేటు పెట్టుబడులు లభించే ఏ కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు ఖర్చుపెట్టరాదని సూచించారట.

ఒకవైపు జనతా కార్ల తయారీ శ్రీ షా కలగంటుండగా. మరోవైపు కార్ల మీదా, కార్ల ప్రయాణపు ఛార్జీలమీద అదనపు పన్నులు శ్రీ దేశాయ్ కలగంటున్నారు.

రానున్న తరాలకు అప్పులు విడిచిపెట్టక మూటకట్టి పెట్టడం అవసరమనీ, కాబట్టి ముందుకు కార్లు చాలవా అని ప్రశ్నిస్తున్నారు మధ్యలో శ్రీ బి. కె. నెహ్రూ!

మోటారు బండపై అన్ని పన్నులు రద్దు చేయాలని ఆర్థిక మంత్రిని శ్రీ షా ఒప్పిస్తే తేలికలో చౌకగా 'జనతా కార్లు' తయారు కాగలవు! ★



దివ్య సంస్మరణ

"తెలుగులో వచన ప్రబంధమును నేనే చేసితిని; మొదటి నాటకమును నేనే తెనిగించితిని; మొదటి ప్రకృతిశాస్త్రమును నేనే రచించితిని; మొదటి ప్రహసనమును నేనే వ్రాసితిని; మొదటి చరిత్రమును నేనే విరచించితిని; స్త్రీలకై వచనపుస్తకమును నేనే కావించితిని" ఇది శ్రీ వీరేశలింగంగారి స్వీయచరిత్ర!

కాని తెలుగు ధరిత్రి చరిత్రలో సర్వత్ర ఆయన సంస్కారి! అర్ధశతాబ్దంపాటు ఆంధ్రుల సాంఘిక వ్యవస్థాసౌధంలో దీపంలా వెలిగిన తెలుగువెలుగు పంతులుగారు. ఆయన పాతూ అనేకంగా వెలుగులను వెలిగించారు.


వ్యష్టి జాడ్యాలైన కన్యాశుల్కాలు, పడుపువృత్తి, సమష్టి జాడ్యాలైన బాల్యవివాహాలు, లంచగొండితనం, కులభేదం, వితంతువుల పాలిట కాళరాత్రిగా మసలే సాంఘికాచారం, వేరుపాతుకుని మహావటవృక్షాలై సంస్కారం తృణమాత్రంగానైనా మొలకెత్తదని సమయంలో ఆ వటవృక్షాలను సమూలంగా నాశనం చేసిన మహాప్రభంజనం శ్రీ వీరేశలింగం.

ఆయన జనప్రయోజనంకోసం పుట్టిన కారణజన్ములు.

"తన దేహము తన గేహము
తన కాలము తన ధనమ్ము తనవిద్య జగ
జ్జనులకు వినియోగించిన
ఘనుడీ వీరేశలింగకవి జనులారా."

అని శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవి చెప్పిన కందం కందుకూరికి పొందికైన నిర్వచనం. ఏప్రిల్ 16 వ. శ్రీ వీరేశలింగం, 112 వ. జయంతి తెలుగునాట జరిగింది. ★

రేణుక



"డాక్టరు కేమీ యింకా యింటికి వెళ్లేవా" అంది రేణు. అప్పుడే వచ్చిన కొడుకి (ప్రిస్క్రిప్షను వ్రాసియిస్తున్న లేడీ డాక్టరు మంజుల) తలెత్తి చూసి, "ఆ... సరే వెళు అమ్మతో ఒక గంటలో వస్తానని చెప్పు" అంటూ తన గొడవలో మునిగిపోయింది. నెమ్మదిగా స్ప్రింగ్ డోర్ తెరచి బయటకు వెళ్లి కారు స్టార్టు చేసింది రేణుక.

కారు షెడ్డులో పెట్టి వస్తున్న కూతుర్ని చూసి, 'పిన్ని నీతో వస్తానంది రాలేదేం రేణూ' అని అడిగింది కమలమ్మ.

"లాయరు విశ్వనాథంగారి అమ్మాయికి జ్వరం అట. అక్కడకు చూసి ఒక గంటలో వస్తానంది" అంటూ సోఫాలో కూలబడింది రేణు.

"సాయరు, అమ్మాయి వచ్చింది కాఫీ తీసుకురా" అని కేక వేసి అప్పుడే లోపలికి వస్తున్న భర్త నుద్దేశించి, 'డాక్టరు పని అంత సుఖం లేని పని మరొకటి లేదు బాబూ, కూర్చుని మాట్లాడుకుందామన్నా తీరిక లేదు దానికి' అంది కమలమ్మ. రామనాథంగారు నవ్వి, 'ఎవరి సంగతి నువ్వు చెపుతున్నది మంజులేనా దానికేమి రెండు చేతులా సంపాయిస్తున్నది. నాకన్నా లేదు అంత సంపాదన," అన్నారు.

"ఏం సంపాయించటం బాబూ నిదర వుండదు. సుఖం వుండదు" అంటూ ముఖం చిట్లించింది కమలమ్మ.

నాయర్ తెచ్చిన కాఫీ తాగటం పూర్తి చేసి 'ఏం తోచటం లేదు అలా తిరిగి వస్తానమ్మా' అంటూ కారు షెడ్డువైపు నడిచింది రేణు. వెళ్తున్న కూతురు వైపు చూసి కన్నీళ్లు వత్తుకుంది కమలమ్మ.

పూలతో అక్కడక్కడా తిరిగి పార్కు చేరేసరికి 6 గంటలు అయింది. మూలగా వున్న బెంచిమీద కూర్చుని ఆలోచనలో మునిగిపోయింది రేణు. కిలకిలమని నవ్వులు వినిపించేసరికి ఉలిక్కిపడి చూసింది. భార్యాభర్తలు యిద్దరు నవ్వుకుంటూ రేణు ముందు నించి వెళ్లిపోయారు. రేణు కన్నులలో నీరు తిరిగింది. తను కూడా ఎప్పటికయినా భర్తతో అలా నవ్వుతూ వుండే మధుర క్షణాలు వస్తాయా అనుకుంది. అమ్మ తనకోసం ఎదురు చూస్తుందని జ్ఞాపకం వచ్చి గబుక్కున లేచి నిలబడింది. వాచీ చూసుకుంది. ఎనిమిది అయింది. వడివడిగా తన కారువైపు నడిచింది రేణు.

హాలులో అడుగుపెట్టిన రేణుకు నవ్వులు వినిపించి పిన్ని వచ్చింది అనుకొని లోపలికి నడిచింది. 'ఏమమ్మా యింతసేపూ ఓకొ లేవా' అన్నాడు గుండె మండలించే స్వరంతో. 'నీది మరీ గాద స్తంభావా' అంటూ వచ్చింది మంజు. రేణు ముభావంగా వుండటం చూసి- 'ఏమ్మా ఈ మధ్య అలా నీరసంగా వుంటున్నావు వంట్లో బాగా లేదా' అంటూ ఆదుర్దాగా అడిగింది తల్లి.

"ఏదైనా టానిక్ తీసుకోరాదు రేణూ" అంది మంజుల.

"వంట్లో బాగా లేకపోతేనే కాని డాక్టర్! రామాపురం పేషెంటు ఎలావున్నాడు" అని అడిగింది రేణు.

"అదేమిటమ్మా పిల్ల అని అనక అలా అంటావు అదేం బాగాలేదు" అంది తల్లి.

రేణు కొంచెం నవ్వి, "డ్యూటీలో వున్నప్పుడు అలా అనటంవల్ల అలవాటు అవుతుంది" అంటూ, "పిన్నీ నువ్వు రాత్రికి యిక్కడే వుంటావుకదూ" అని అడిగింది రేణు

"వుంటాను గాని తొందరగా గాకమ్మా తల్లీ! యిందాకటినుంచి ఆకలి వేస్తోంది" అంది మంజుల. 'ఇప్పుడే బట్టలు మార్చుకువస్తాను' అంటూ తనగదిలోకి వెళ్ళింది.

"రేణు. రేణు చాలా తెలివైంది బావా. ఇంకొక్క ఆరు నెలలు నా దగ్గర వుంచండి. ఎమ్. బి. బి. ఎస్. ప్యాసవక పోయినా బాగా ప్రాక్టీసు మెంటు చేయగలదు" అంది మంజుల 'చిన్నప్పటినుంచి అంతే. ఒక్క క్లాసులోనూ తప్పకుండా డిగ్రీ తీసుకుంది' అన్నారు రామనాథంగారు.

'ఏమిటో బావా! చిన్నప్పుడే పెళ్ళిచేసి దాని జీవితం పాడుచేశాగు' అంది మంజుల.

"ఏం చేస్తుంటావు నరి మా నాన్నగారికి ఆడపిల్లలు లేరు. చనిపోయే ముందు మనవరాలి పెళ్ళి చెయ్యాలన్నారు దేనికి తప్పలేదు. తర్వాత మా నిశ్చయం సడుకూడా పోయారు. ఆయన వుంటే యిలా అయ్యేది కాదు" అంది కమలమ్మ.

"ఇంతకీ అల్లుడు ఏమంటాడు బావా" అంది మంజుల

"ఏమంటాడు? మొన్నటిదాకా అమ్మాయి చదువుఅయ్యాక కోడల్ని తీసుకు వెళతాము అని ఉత్తరాలు వ్రాసింది వియ్యపురాలు. సరే అనుకున్నాం. మొన్న అతను బొంబాయి వచ్చాడట గోసం, మా ఆఫీసుకి వచ్చాడు బాల్యవివాహాలు అంటే తనకి సమ్మతంలేదుట మీ అమ్మాయికి ఇంకొక పెళ్ళి చేయండి అంటూ మొదలుపెట్టాడు. ఇంటికి రమ్మని ఎంత బతిమాలినా వినలేదు. నా మాటకి అవకాశం యివ్వకుండా వెళ్ళిపోయాడు. అసలు సంగతి ఏమిటో నని వియ్యపురాలికి వుత్తరం వ్రాశాను" అన్నారు రామనాథంగారు

"అంతక ముందే కాబోలు పండుగలకి ప్రయాణంచేసి వచ్చేవాడు కాదు. వాళ్ళ తరుపు ఏమవుతుందో" అంటూ కంట తడి పెట్టింది కమలమ్మ.

"పూర్వకో అక్కయ్యా. వాళ్ళు మీ అమ్మాయిని ఏలుకోము అంటూంటే మనం మాత్రం ఏం చేస్తాం. మన రేణుకు ఇంకొక పెళ్ళి చేస్తే సరి. చూస్తూ గాని జీవితం పాడుచేస్తామా ఏమిట" అంది మంజుల.

'అంతే' అంటూ నిట్టూర్చారు రామనాథం గారు, రేణు రావటం చూసి అందరూ భోజనాలకి లేచారు.

* * *

మూర్తి ఇంటికి వచ్చేసరికి పార్వతమ్మ వుత్తరం చదువుతూంది. "ఎప్పుడూ లేనిది ఏమిటమ్మా ఆ ఉత్తరం అంత సీరియస్ గా చదువుతున్నావ్" అన్నాడు.

కొడుకు ముఖంలోకి చూస్తూ, 'మీ మామగారి దగ్గరినుంచి. నువ్వు ఈ మధ్య బొంబాయి వెళ్ళావా" అంది తల్లి నవ్వుతూ వున్న మూర్తిముఖం కోపంతో ఎర్రబడింది. 'అవును వెళ్ళాను' అన్నాడు. 'రేణుకి మరొక పెళ్ళి చెయ్యమన్నావటగా నిజమేనా? అటువంటిమాట నీనోటివెంట ఎలా వచ్చిందిరా! ఈ సంబంధం కుదిర్చినప్పుడు మీ నాన్నగారు ఎంత సంతోష పడ్డారో నీకు తెలుసా" అంటున్న తల్లికి సమాధానం చెప్పకుండా కూర్చున్నాడు మూర్తి—విపరీతంగా వచ్చిన కోపాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ.

వి. గీతాకుమారి

"ఇదివరకటనుంచి కోడల్ని తీసుకువస్తాను అంటే చదువు చదువు అంటూ తప్పించావు. ఆఖరికి యిదా నువ్వు ఆడిన నాటకం? మాట్లాడవేంరా మూర్తీ" అంది పార్వతమ్మ.

"నాకు యిష్టంలేదు" అన్నాడు మూర్తి.

"ఎందుకు యిష్టంలేదు అంటం తప్పక్కావా ఏమన్నావా."

తల్లిని తప్పించే ధోరణిలో—"చదువు ఏం చెప్పించలేదమ్మా దానికి బి. ఎ. అన్నా చదవకపోతే నా తరహాకు తగదమ్మా" అన్నాడు మూర్తి.

"చదువు ఎందుకులేదురా 4, 5. సం. క్రితం మీ మామగారు ఉత్తరం వ్రాశారు. అమ్మాయి స్కూలు ఫైనల్ పాసయ్యింది చదివించనా వద్దా" అని, "సంసారంచేసే పిల్లలకి చదువు ఎందుకు చదవించాలని ఉత్తరం వ్రాశాను" అంది పార్వతమ్మ.

"ఏమయినాసరే నాకీ సంబంధం యిష్టం లేదు" అన్నాడు మూర్తి.

"ఏమయినాసరే కోడల్ని తీసుకువచ్చి నువ్వు ఏలుకోవలసిందే" అంది గంభీరంగా పార్వతమ్మ.

"అమ్మా...యిది నా జీవితసమస్య. నా యిష్టం వచ్చినట్లు జరగనివ్వండి" అన్నాడు అంతకంటే తీవ్రంగా మూర్తి.

"మంచిది అలాగే కానియ్యి, రేపే నేను కాశీ వెళ్ళిపోతాను" అంటూ తనని తాను సంబాళించుకోలేక లోపలికి వెళ్ళిపోయింది పార్వతమ్మ.

మర్నాడు ప్రొద్దుట మూర్తి నిద్రలేచి మేడదిగి కిందకి వచ్చేసరికి వాకిట్లో బండి వుండటం చూసి ఎవరు వచ్చారా అనుకున్నాడు. ఎదురుగా వస్తున్న రామన్నని చూసి 'రామన్నా ఎవరొచ్చారు బండి వచ్చింది' అని అడిగాడు. రామన్న కళ్ళనీళ్ళు తుడుచుకుని—'అమ్మగారు కాశీ వెడుతున్నారు బాబూ, రాత్రే సామాను సర్దేశారు' అన్నాడు.

మూర్తి చేతిలో బ్రష్ కిందపడింది. నిన్న తనని బెదిరించటానికి అన్నారేమో అనుకున్నాడు. అమ్మ వెళ్ళిపోతుందని అనుకునేసరికి అతని గుండెల బలం సడలిపోయింది. 'రామన్నా అమ్మ ఎక్కడవుంది' అని అడిగాడు 'గదిలో వున్నారు' అన్నాడు రామన్న. గుమ్మం ముందునుంచి లోపలికి చూశాడు మూర్తి. పార్వతమ్మ నిశ్చలంగా కూర్చుని గదిలో నమస్కారం చేస్తోంది. అమ్మా అని పిలిచాడు ఆవిడ కళ్ళు ఎత్తి కొడుకువంక చూసింది.

"ఏమిటమ్మా ఈ ప్రయాణం. నిన్ను వేడుకుంటాను. మాని వెయ్యి అమ్మా" అన్నాడు.

"మీ నాన్నగారు పోయిన దగ్గరనించి నిన్ను పెంచి పెద్దవాడిని చేశాను. ఇంక నీకు నా అవసరం తీరిపోయింది. పోనీలే, అవంతా ఎందుకు, నీ యిష్టం వచ్చిన దాగిని పెళ్ళి చేసుకుని ఈ యింట్లో సుఖంగా కాపురం చెయ్యి. మహాక్షేత్రంలో కాలం తీసుకు వెడుతున్నాను. నా చావు కబురు దానివల్ల వింటావులే" అంది పార్వతమ్మ—చేతులలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్న కొడుకుని చూసి.

"నిన్ను వదలి వుండలేనమ్మా, కోడల్ని తీసుకువస్తాను. ఈ ప్రయాణం మానివెయ్యి" అన్నాడు మూర్తి. కొడుకుని దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకుంది పార్వతమ్మ.

* * *

ఆ రోజు సాయంత్రం కమలమ్మ హాలులో కూర్చుని పుస్తకం చదువుతుంటోంది. ఇంతలో రామనాథంగారు హడావిడిగా రావటం చూసి ఏమిటండీ ఆ కంగారు అంది. 'కమలా అల్లుడు వుత్తరం వ్రాశాడే అమ్మాయిని ఎల్లుండే పంపించమని' అన్నాడు.

తండ్రి : పేపరంతా కూడితే 6 మార్కులున్నాయ్ దీనిపైన అర్థమైంది అని ఉందేంరా?!

కొడుకు: ఏం లేదు నాన్నా, మాష్టారు 5 మార్కులు కలుపుకోమన్నారు.

అన్వేషణ

"కనుపించుటలేదు"

చెవిటపల్లి గ్రామవాస్తవ్యులైన కొరుపోలు సుబ్బారావుగారు తెలియపర్చిన దేమనగా,

'గత నాలుగు దినములనుండి నా జ్యేష్ఠ పుత్రుడు కనుపించుటలేదు. పేరు కృష్ణావతారము. వయస్సు తొమ్మిదిసంవత్సరాలు ఎత్తు మూడు అడుగుల ఆరుఅంగుళములు. శరీరపు వర్ణన కొరునలుపు. ముఖం నుదుట పెద్ద మచ్చ. శరీరపు చొక్కారంగు ధూవర్ణము.

వరా :- పిల్లవాడిని పట్టి తీసుకొచ్చినవారికి ప్రయాణపు ఛార్జీలు, నూటపదహార్లు సమర్పించుకొని సత్కారము చేయగలవాడను.

అని ఆనాటిపత్రికలో తప్పిపోయిన పిల్లవాడితాలూకు ఫోటో ఒకటిఅచ్చు వేయబడిఉన్నది. ఈప్రకటన నాకెంతో ఆనందము కలుగజేసినది. కారణము లేకపోలేదు. చెవిటపల్లి మా గ్రామానికి నాలుగుమైళ్ళే ఉంటుంది. తప్పించుకొన్న కుఱ్ఱవెధవ మా ఊరు వచ్చి రైలెక్కాల్సిందే. ఈ నాలుగు రోజులలో ఎక్కడికి వెళ్ళి వుండడని, ఈ ప్రాంతములలోనే ఎక్కడో తిరుగుతూ ఉంటాడని అనుకొన్నాను.

ఇక నేనొక కార్యక్రమము తయారుచేసుకొని వెంటనే కార్యానికి ఉపక్రమించాను. నేను ఏ పని చేసినా నూటపదహార్లు కండ్లముందు తాండవ మాడుతున్నాయి. కొంత పొట్టలో ఆహారమును పడవేసుకొని ఆ రోజు దిన పత్రిక చేతపట్టుకొని టేపు ఒకటి జేబులో వేసుకొని బయుల్దేరాను.

నేను రైల్వేస్టేషనుకు వెళ్ళేసరికి పట్టణము బండి ఒకటి కూతవేసుకొంటూ వచ్చి ప్లాటుఫారముపై నిలబడి వుంది. నేను హడావుడిగా టికెట్టు గాలించటము మొదలెట్టాను. ఒక పెట్టెలో కుర్ర వెధవ ఒకడు బెంచీల క్రింద నక్కి కూర్చుని నన్ను చూస్తున్నాడు.

నాకు అనుమానము వేసింది. తప్పకుండా వాడే అయి వుంటాడనుకొని పత్రికలోని ఫోటోతో పరిపోలుస్తున్నాను. ఫోటోతో దగ్గఱ పోలికలు నాకు కనపడ్డాయి. వెంటనే బయటికి లాగుకొని వచ్చి గబగబ టేపుతీసుకొని కొలత వేసుకొన్నాను. ప్రకటించిన కొలతకన్నా కొంత తక్కువే ఉన్నాడు. పేపరులో ఏమన్నా తప్పు పడిందేమోనని సరిపెట్టుకొన్నాను.

చొక్కా కూర్పాడలే వుంది. మురికి పట్టి చినుగులు పట్టిన చొక్కా తొడుక్కొని ఉన్నాడు. ముఖం నుదుట రూపాయి కాసంత మచ్చయున్నది. నేను ఆదరముతో చెయిపట్టుకొని "నీ పేరేమిటబ్బాయి" అని అడిగాను. అప్పటి వరకు నన్ను ఓరాకొనిని చూస్తున్నట్టు చూస్తున్నాడు.

పట్టణము రైలుబండి మెల్లగా ప్లాటుఫారమును విడువపోతున్నది. ఉన్నట్లుండి కుర్రవెధవ నా చేతిని కసిదీర కొరికి రక్తముకళ్ళజూచి మరీవెళ్ళాడు. నేను నిర్ఘాంతపడిపోయి తిరిగి తేరుకుని వాడికోసం రైలు వెంబడి కొంత దూరము పరిగెత్తాను. వాడు పెట్టెలో నుండి కొంటెగా వెక్కిరించాడు. హతాశుడనై ఈ తొలి ప్రయత్నము భగ్నమైపోగా కాళ్ళీడ్చుకొంటూ తిరిగి వచ్చాను ఆ మర్నాడు. మా ఊరి చివరలో నున్న అనాథశరణాలయానికి వెళ్ళాను. నాకు ఇక్కడ చుక్కెదురయింది. గేటు దగ్గఱ ఘూర్ఖా వాడొకడు భుజాన తుపాకి ఒకటి వేసుకొని పహరాకాస్తున్నాడు. వాడిని చూచేసరికి పై ప్రాణాలు పైనే పోయాయి. వాడు నన్ను చూచి చెయిచాపాడు.

ఘూర్ఖా వాడు తప్పక బీడీ కోసమే చెయిచాపాడని తలంచి రెండు బీడీలు చేతిలో పెట్టాను. రెండు బీడీలు చాలలేదేమో కండ్లెఱ్ఱజేసి నన్ను మింగేద్దామన్నట్లు చూస్తున్నాడు. ఇంకో నాలుగు బీడీలు తీసి చేతిలో పెట్టబోతున్నాను. నా రెండు బీడీలు మొహాన కొట్టి "అరే చేనకూప్ జావ్ రే, జావ్!" అంటూ తుపాకిని చూపించాడు. నాకు అక్కడ ఉండుట ఉచితముగా తోపక పహరా గోడచుట్టూ ప్రదక్షిణం చేస్తూ, తోటలో పనిచేయుచున్న అనాథల బాలురను జాగ్రత్తగా పరిశీలించాను. నాకు కావలసినవాడు దొరకలేదు.

లోనికిఎట్లయిన ప్రవేశిద్దామనుకొనే టంతలో కారొకటి లోనికి ప్రవేశించబోతున్నది. ఘూర్ఖా గేటు తెరచుటకు వెళ్ళాడు. ఇదే సమయమనుకొని కారువెనక పట్టుక్కూర్చొని లోనికి జొరబడి పోయాను.

నాకు కావలసినవాడికోసమై శరణాలయం గదులన్నియూ వెదికాను. పత్రికలోని ఫోటో ప్రతివారికి చూపించాను. మాకు కనుపించలేదంటే మాకు కనుపించలేదన్నారు. హతాశుడనై ఘూర్ఖా వేడి చూపులతో కొంపకు చేరుకొన్నాను.

పదిదినములు గడిచినప్పటికీ వాడు దొరకలేదు ఒకవేళ మనసు మార్చుకొని ఇంటికి చేరుకొన్నాడనే సందేహం కలిగింది.

చెవిటపల్లి వెళ్ళి సుబ్బారావు గారి ఇల్లు వాకబుచేశాను. తీరా వారింటికి వెళ్ళేసరికి, వారింటిముందుగా వాడెవడో పారిపోయిన వాడి పోలికలన్ని ఉన్న కుర్రకుంక వడివడిగా పోతున్నాడు. మారుమాటాలోచించకుండా వెనుక వాటుగా వెళ్ళి గబుక్కున వాటేసుకొని వాళ్ళింటికి లాక్కొని వచ్చాను.

అప్పుడే సుబ్బారావుగారు కాబోలు బొజ్జ ఊపుకొంటూ యమధర్మరాజును తలపిస్తూ వాకిట్లోకి వచ్చారు. నన్ను, చేతిలోని వారబ్బాయిని చూచి 'ఏమిటండోయ్ మా అబ్బాయిని అంగడికి పంపిస్తుంటే ఇటు లాక్కొచ్చారు. ఇంతకీ మిమ్మల్నేమన్నా అన్నాడా?" అని ప్రశ్నలవర్షం కురిపించాడు.

నేను మెల్లిగా విషయము గొణిగాను.

"ఓ! అదా, కుర్రకుంకలు ఎక్కడికి వెళ్తారండి. ఏదో అలిగి రెండురోజులు వాళ్ళ స్నేహితుని ఇంట్లోఉండి వాడే తిరిగి వచ్చాడండీ" అని వినయముగా చెప్పారు.

ఇక నా అన్వేషణకు సిగ్గుపడి ఈ జన్మలో ఇటువంటి కార్యాలకు పోబోనని నెత్తిన గుడ్డ వేసుకొని వచ్చాను ★

—తుమ్మల రాఘవరావు

రేణుక

కమలమ్మ సంతోషంగా 'నిజంగా నే! అంతా ఆ రామచంద్ర ప్రభువు దయ. ఏమండీ అమ్మాయి వెళ్ళేప్పుడు అన్నీ పెట్టి పంపించవద్దూ' అంది.

"అవన్నీ ఇప్పుడు వద్దని వ్రాశాకే, మరోసారి పెట్టి పంపించవచ్చులే" అంటూ, 'అమ్మాయి ఏది' అని అడిగాడు.

'గదిలో వుంది,' అంటూ, "అమ్మాయ్ నాన్న పిలుస్తున్నారు. పిలుస్తున్నారే" అంటూ కేక వేసింది కమలమ్మ. రేణు బయటకు వచ్చి తలిదండ్రుల సంతోషం అర్థం గాక చూస్తూ నిలుచుండిపోయింది.

రామనాథంగారు నవ్వుతూ "మీ ఆయన పుత్రం [illegible] ఎల్లుండే ప్రయాణం' అన్నారు.

"ఎల్లుండేనా నాన్నా" అంటూ ప్రశ్నించింది రేణు. "అవునమ్మా భగవంతుడు యిన్నాళ్ళకి జాలిని కనికరించాడు' అంటూ భక్తితో కళ్ళుమూసి నమస్కరించారాయన. రేణు, చెమ్మగిల్లిన కళ్ళు కిందికి దించి. 'మీ యిష్టం నాన్నా' అంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది.

* * *

రేణు వెళ్ళేది ఆ రోజే. కారు గుమ్మంలో సిద్ధంగా వుంది. సామానంతా కారులో పెట్టేశారు. మంజులకి నమస్కరిస్తూ— "నువ్వు పినతల్లివే గాక గురువు కూడా. నీకు కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియటం లేదు" అంది రేణు. రేణుని ఆశీర్వదించి, 'నేను చేసిందమాత్రం ఏముందమ్మా నీ తెలివితేటలతో పైకొచ్చావు, [illegible] మీ యిద్దరూ కలిసిరండి' అంది మంజుల పిన్ని. 'అమ్మకు ధైర్యం చెబుతూ వుండు' అంటూ తల్లి పాదాలకు నమస్కరించింది. కమలమ్మ కూతురు తల నిమురుతూ అలాగే వుండిపోయింది. మంజుల రేణుని కారులో ఎక్కించి చిన్న సూట్ కేసు యిస్తూ 'దీంట్లో ఖరీదయిన యింజక్షను బాటిల్స్ వున్నాయి. నా జ్ఞాపకార్థం వుంచు' అంటూ కారు డోరు వేసింది. కారు బయలుదేరి వెళ్ళిపోతూంటే మసకబారిన కళ్ళతో అటే చూస్తూ నిలుచుండిపోయింది కమలమ్మ.


బండి బెజవాడ ప్లాట్ ఫారమ్ మీదకు వచ్చి ఆగింది. రామనాథంగారు ఆదుర్దాగా అల్లుడికోసం చూశారు, ఎవరూ రాకపోయేసరికి ఆయనముఖం చిన్నబోయింది. సామాను కూలీకిచ్చి యిద్దరూ ప్లాట్ ఫారమ్ బయటకు వచ్చారు. ఆయన ముఖం ఎంతో వంతో వెలిగింది, 'అదుగోనమ్మా మూర్తి' అన్నారు. ఎదురుగా వస్తున్న భర్తనుచూసి సిగ్గుతో రేణు ముఖం ఎర్రబడింది. ఇంత అందమయిన మనిషికి అంతకోపం ఎక్కడి వుందా అనుకుంటూ మనసులో నవ్వుకుంది రేణు. మూర్తి దగ్గరకువచ్చి- 'బండి రైట్ టైముకు వచ్చినట్లుం' అంటూ 'సామాను కారులో పెట్టమని డ్రైవరును పురమాయించాడు. 'కారు మనదేను. డ్రైవరు యింటికి తీసుకువెళతాడు. మీరు వెళ్ళండి, నేను బజారులో పని చూసుకు వస్తాను' అంటూ వెళ్ళిపోయాడు మూర్తి. అల్లుడి ప్రవర్తన ఆయనకేం అంతుకాలేదు. అమ్మాయిని తీసుకొమ్మని సరిగ్గా పలకరించకుండా వెళ్ళిపోతాడేమా అని విస్తుపోతున్న ఆయన, కూతురు పిలుపుతో కారులో కూర్చుని యింటికి పోనివ్వవోయ్ అన్నారు.

కారు యింటిముందు ఆగగానే పార్వతి తను కోడలను ఎదురుగా వచ్చి లోపలికి తీసుకు వెళ్ళింది. రామనాథంగారు కాఫీ తాగుతుంటూ- 'పార్వతమ్మ అమ్మాయికి ఎవరూ యిక్కడ లేరా ఏం' అన్నారు. 'లేరు అన్నయ్యా! కోడల్ని తీసుకురావటానికి తొందరలో ముహూర్తం పెట్టవలసి వచ్చింది, వాళ్ళు వస్తారే వారం రోజులలో' అంది.

ఆ రాత్రి చాలా ప్రొద్దుపోయినతర్వాత యింటికి వచ్చి నిశ్శబ్దంగా పైకి వెళ్ళి పడుకున్నాడు మూర్తి.

ఆ మర్నాడు పార్వతమ్మని పిలిచి 'రెండు మూడురోజులలో శోభనం చేయటానికి ముహూర్తం పెడితే బాగుంటుంది, నేను వెళ్ళిపోవాలమ్మా' అన్నారు రామనాథంగారు. 'అలాగే అన్నయ్యా వాడినీ కనుక్కుంటాను' అంది పార్వతమ్మ. రాత్రి భోజనం దగ్గర కూర్చుని- 'బాబూ తొందరలో అష్టమి తీరితే వెళ్ళిపోవాలంటున్నారు మీ మామగారు. ఈ వారంలో ముహూర్తం పెట్టించమంటాను' అంది పార్వతమ్మ [illegible]. భోజనం చేస్తున్న మూర్తి తలఎత్తి 'ఏం అంత తొందర' అన్నాడు. 'తొందర కాదురా [illegible] నీకూ పాతిక దాటినయ్యి. దానికి యిరవయ్యి దాటినయ్యి" అంది తల్లి. "ఇప్పుడప్పుడే ఏం మాట్లాడకు. కంపెనీ పనిమీద ఫారిన్ వెళ్ళాలి. ఆరు నెలల వరకూ రాను" అంటూ చెయ్యి కడుక్కుని బయటకు వెళ్ళిపోయాడు మూర్తి.

ఒకవారం రోజులు వుండి రామనాథంగారు వెళ్ళిపోయారు. [illegible] రెండు నెలలు గడిచిపోయాయి. కోడలిముఖం చూస్తే పార్వతమ్మకి [illegible] ఆగేదికాదు! అఖరికి ప్రతిం భోజనం సమయం నిద్ర అన్నట్టు వుంటున్నాడు మూర్తి. పార్వతమ్మ ప్రోద్బలంమీద రేణు ఎప్పుడయినా పలకరించినా విననట్టుగా బయటకు వెళ్ళిపోయేవాడు. తన బ్రతుకు [illegible] అయిందని కుమిలి



రేణుక

పోయింది రేణు. మనశ్శాంతి కోసం అత్తగారికి వంటలో సహాయం చేసేది. విశ్రాంతి గా వున్నప్పుడు అత్తగారికి భాగవతం, రామాయణం చదివి వినిపిస్తూ కాలం గడిపివేస్తోంది రేణు. ఒకరోజు కోడల్ని దగ్గర కూర్చో బెట్టుకుని 'అమ్మాయ్ నువు చదువు రాదని వాడు బాధపడుతున్నాడు. నువ్వు స్కూలు ఫైనలు చదివావుగా, ప్రయివేటు పెట్టించుతాను. నువ్వు శ్రద్ధగా చదివి ఆ తర్వాత పరీక్ష కట్టమ్మా' అంది పార్వతమ్మ.

రేణు ఆశ్చర్యపోయింది. తను బి. ఎ ప్యాసయినట్లు తన తండ్రి చెప్పలేదా? కనీ తెలుసుకోకుండా మూర్తి తనమీద అయిష్టత చూపాడా. అయితే తను కూడా ఏమీ తెలియనట్లు నటించి ఈ అజ్ఞానికోపాలకు జవాబు చెప్పాలని అనుకుంది రేణు.

కోడలు ఆలోచించటం మాని 'ఈ ఒక్క సారి నామాట వినమ్మా, నీ కాపరం యిలా అయ్యిందని ఎంత బాధపడుతున్నానో ఆ భగవంతుడికి తెలియాలి' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది పార్వతమ్మ. రేణు కన్నులు కూడా చెమ్మగిల్లాయి 'ప్రయత్నం అత్తమ్మా' అంది.

ఒకరోజు పార్వతమ్మ కోడల్ని పిలిచి, "మంగళగిరిలో వుత్సవాలు జరుగుతున్నాయి. కుసుమాను వంటతీసుకు వెళ్ళి చూసి వస్తానమ్మాయ్" అంది. 'అలాగా! వెళ్ళిరండి అత్తయ్యా" అంది రేణు. ఆమర్నాడు పార్వతమ్మ వూరికి వెళ్ళిపోయింది.

ఆ రాత్రి మూర్తి చీకటిపడినా ఇంటికి రాలేదు. అంత ఇంటిలోనూ ఒక్క రే భర్త కోసం ఎదురుచూస్తూ కూర్చుంది రేణు. 10 గం. అయ్యింది. పని వాళ్ళంతా భోజనాలు చేసి పడుకున్నారు. భర్త కోసం ఎదురు చూస్తూ అప్పుడే కళ్ళు మూసిన రేణుకి కారు హారన్ వినిపించి వులిక్కి పడి లేచింది. డ్రైవరూ ఎవరో అబ్బాయి మూర్తిని మోసుకు రావటం చూసి నిశ్చేష్టురాలైంది.

మూర్తిని మంచం మీద పడుకో పెట్టి అతను అన్నాడు 'నేను మూర్తి స్నేహితుడి రాజా అంటారు" అని పరిచయం చేసుకుని, మూర్తి మాట్లాడుతూ స్పృహ తప్పి పోయాడనీ వెంటనే ఒక్క డాక్టర్ని తీసుకు వచ్చానని అన్నాడు. రేణు పిచ్చి చూపులు చూస్తూ రాయిలా నిలుచుండిపోయింది. 'మీరు ఏమీ కంగారు పడకండి, నేను వెళ్ళి డాక్టర్ను తీసుకు వస్తాను' అంటూ వెళ్ళిపోయాడు రాజా. భర్త దగ్గరకు వెళ్ళి నుదుటి మీద చెయ్యి వేసి చూసింది. జ్వరం బాగా వుంది. మెదడుకి సంభవించిన జ్వరం అని తెలుసుకుంది. తనని గురించి విపరీతంగా ఆలోచించటం మూలాన ఇలాగ అయిపోయాడు అనుకుంది రేణు. తన మూలాన అతను యింత బాధపడటం సహించలేకపోయింది. అతనికి జ్వరం తగ్గిపోగానే, తనను గురించి నిజానిజాలు చెప్పివేయాలని నిశ్చయించుకుంది. అతను యిప్పుడైనా సరే లేకపోతే అతని జీవితంలోనుంచి తను తప్పుకోవటమే మంచిది అని గట్టిగా నిశ్చయించుకుంది.

మంజుల యిచ్చిన నోట్ కేసి తెరిచింది. అందులో నుంచి నోట్సు తీసి ఈ వ్యాధికి సంబంధించింది చదివింది. సెంజిలోకి

(11-వ పేజీ చూడండి)





కనువిప్పు

నీలం రామారావు

"లేవే అమ్మా!

అన్నపూర్ణ లేవలేదు. కనులు తెరవలేదు. అలసిపోయినట్టుగా ఒరుసుకున్న పైటచెంగుపైనే పడుకుంది.

'అమ్మ లేవట్లేదు. అప్పుడే పది దాటిపోయింది. నాన్న వచ్చే వేళయింది. ఇంకా వంట కాలేదు. ఎలాగో - ఏమో!' అన్న భయంతో కమల వంటప్రయత్నాలు మొదలు పెట్టింది.

అన్నపూర్ణలో ఉడుకుమోతుతనం ఉబికి ఉబికి, కోపం-కసి-పట్టుదలలు ఉధృతం కాజొచ్చాయి.

'తను చేసిన పని తప్పా?......అసలే బీద కుటుంబం. ఏరోజుకారోజే నిత్య పోరాటం. ఇలా తన పదిహేను ఏండ్ల కాపురంలో మా సంసారం కష్టంగా సాగుతూ వచ్చింది. ఉన్న ఒక్క బిడ్డను-చెప్పుకుంటే సిగ్గు-కాకినాడలో తన చెల్లెలిదగ్గర ఉంచాను. చూస్తే పిల్ల ఎదుగుతోంది. ఇకనుంచైనా కలిగినదానిలో కొంతమైనా వెనక వేసుకోకపోతే ముందుగతేమిటని. అన్న ఆంతర్యంతో-గడిచిన రెండు సంవత్సరాలనుంచీ-భర్తకు తెలీకుండా-ఇచ్చిన దినబత్తెంలో కాస్తా కూస్తా మిగిల్చి కూడబెడుతూ వచ్చింది. అది పొరపాటేం తప్పా!.... పుష్కరాలు వస్తున్నాయి. కాకినాడనుంచి కమల వస్తుంది. ఎందుకైనా మంచిదని - పోపుల పెట్టెలో దాచిన నిలువ (కందిపప్పు డబ్బా అడుగున పరచి ఉంచిన మూడొందలు) తీసి, మరో చోట ఉంచుదామని-మొత్తం డబ్బును ఆత్రంగా తృప్తికి లెక్కిస్తూండగా - అకస్మాత్తుగా 'ఆయన' వచ్చారు. డబ్బు కంటబడి నానావిధాల ప్రశ్నలు వేసారు. సాకు చెప్పడంలో తను తడబడిపోయింది. ఆయన ఉగ్రరూపం దాల్చారు. 'ఇందుకేనటే, నేను ఇచ్చిన సొమ్ము ఏం కనిపించటం లేదు. హాని వస్తున్న పూటల్లో ఒక్క కానీ అయినా తీయలేదు—ఎవరికి పెడదామనే ఈ దాపరికం. ఇలా ఎంత దాచి ఎవరికి ఇచ్చావు?' అని నానా మాటలూ నిష్ఠూరాలు-ఆపై రూపాయలపైన కూడిన సొమ్ము - లాక్కుని - తనది తప్పని దెప్పిపొడుస్తుంటే-నిజానికి తనూ తప్పు చేసిందా! ఏడవడానికి, మరి తనకు ఎంతో బాధ అనిపించింది.

* * *

సోమయాజులు వచ్చారు. స్నానం చేసేవరకి పన్నెండు అయింది.

"ఏమేవమ్మా! నాన్న వచ్చారు. లేచి అన్నం వడ్డించు."

"ఏమిటే! నీ సాధింపు మరీ జాస్తి అయింది. లేకపోతే మీ తండ్రీ కూతుళ్ళు తింటారా ఏమిటి? నను కొసరా ఎవరూ లేరనిగా - ఉదయం అంతెంతేసి మాటలు అంటూంటే. ఎం వంటచేశావు గా-మరి మధ్య నీకెందుకు?"

లోనికి వస్తున్న సోమయాజులు చెవిన పడ్డాయి ఆమాటలు.

"ఓసేవ్ పూర్ణం! నీ రహస్యం పొక్కపోయిందనేనా ఆ ఉడుకుమోతుతనం! కమలా! అన్నం నీవే వడ్డించవే. ఇకనుంచి దీనికి ఒక్కయా పైస దొరకనీ కూడదు. నువ్వు ఉన్నన్నాళ్ళూ ఇంటి పెత్తనం నీదే. మీ అమ్మకు సంపాదన ఎలా వస్తుందో చూస్తా."

అన్నపూర్ణ త్రాచులా లేచింది కోపం తీరా అరిచింది. ఆదరాబాదరా మడికట్టుకుని వడ్డన చేసింది.

సోమయాజులు చిరునవ్వు విసిరి విస్తరి ముందు ఉపవిష్టుడయ్యాడు. భార్యను చూచాడు. మడిలో ఎంత అందంగా వుంది. మరీ-ఆకోపంలోనూ. పాపం! తను అన్న మాటలకి ఏడ్చినట్టుంది-కళ్ళు ఎర్రబారి ఉబ్బి ఉన్నాయి.

"ఓసేవ్ అన్నం! ఈ పాడు సొయ్యి కాని ఎంత పెరుగుబ్బులున్నావే. కొంపదీసి పప్పూ నూనెగాని మిశ్రమం చేయలేదుగదా!"

"అన్నం సున్నం. ఇంకో అవండి. నాకేం పెరుగు లేదనుకున్నారా!" కోపంగానే అంది అన్నపూర్ణ.

అతను భోజనం చేసాడు. తాంబూలము వేసుకుంటూ-"కమలా! ఆ గదిలో పెట్టె ఇలా తీసుకురావే!" భార్యవైపు ఓరిపిగా చూస్తూ అన్నాడు.

కమల తీసుకొచ్చింది.

"ఓసేవ్ కమలా! ఇందులో సామాను తీసి పొట్లాలు కట్టవే. అమ్మాయ్ నీకు తెలుసో లేదో, ఇది నూగుదీపం. భగవంతుని సృష్టిలో-స్త్రీ దృష్టిలో దీనికి ఎంత విలువ ఉందనుకున్నావు! ఏమే అన్నపూర్ణా! ఏమంటావు? అన్నట్టు దీని నిజవర్ణ ఏమిటో తెలిస్తే-ఏమాట! చెప్పనా!! వింటా!!!" పకలినవ్వు నవ్వుతూ అపహాస్యంగా అన్నాడు.


అన్నపూర్ణ మొహం సాయంకాలపు ఎండలా అయింది భర్త మాటలు విని.

అతను పోపుల పెట్టెను కొట్టాడు. గ్రామంలోకి చొరబడిన సింహాలను గూర్చి గ్రామసింహాలా పరుగులు తీశాయి బొద్దింకలు. "ఇవోహో! ఈ వాలుగురుల బ్యాంకికే అపకారాలు. ఈ బొద్దింకలకి యింతా అధిభుక్తులా! నిద్రలేరేమో! అసలువల్ల అందులోనే చచ్చిపడుంటాయి."

కమల ఫక్కున నవ్వేసింది.

అన్నపూర్ణ-కమలవైపు అపరచండికలా చూసింది.

'నాన్నగారూ! పిన్నిగారి ఇంటి పక్కన ఒమాస్టారు ఉన్నారండీ! పిల్లలందరూ అతన్ని బొద్దింక మాష్టారూ' అని అంటారు. అది జ్ఞప్తికొచ్చింది" తనవవ్వుకు



★ కనువిప్పు ★

ఆధారం చూపి అరిగి కమల కిలకిలమని నవ్వింది.

"కమలా! దీపం చమురు - అగ్గిపెట్టె పట్టుకురావే!" వసారా గొయ్యపడిలో సడేన సోమయాజులు పెద్దపీటలా బోజా పెట్టి అన్నాడు.

అన్నపూర్ణ జడిసినట్టు చురచుర చూచింది.

దనువుపై చిలకరించిన పన్నీరులా- ఆ పెట్టె పై కిరోసినును చల్లాడు అగ్గిపుల్ల గీసి అంటించాడు. అది కాలిపోతుంది.

అన్నపూర్ణ కళ్ళల్లో కన్నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

మౌనంగానే భర్తను చూచింది- 'ఇది న్యాయమేనా' అన్నట్టు.

కొంటెగా నవ్వుతూ భార్యను చూచాడు 'పొగరు అణిగిందా' అన్నట్టు.

వాళ్ళిద్దర్నీ చూచింది కమల-'బలేవాళ్ళు మీరు' అన్నట్టు.

మరునాడు సోమయాజులు ఆఫీసుకు వెళుతూ కమలకు డబ్బులు ఇచ్చాడు-మిగిలినవి యిచ్చి లెఖ్ఖలు చూపాలని చెప్పి. ఆ నాటినుంచి ఇంట్లోకి కావలసిన సామానులు తేవటం-అయిన ఖర్చులకు లెక్కా పత్రంగా వివరించి-మిగిలిన డబ్బులు తండ్రికి యిచ్చేది.

మొదట్లో పెత్తనం చేయటం సరదాగా కనిపించింది. ఎలాగైనా కమలను కాకినాడకు పంపేసేయాలని ఆలోచించింది. కాని-పుస్తకాలను గమనించి కబురంపాక-ఎలా? పుస్తకాలు పోయాక అదే పోతుందని సరిపుచ్చుకుంది.

కమల బజారుకు పోయేప్పుడు-కొట్లో ఉండే కథల పుస్తకం పైకి మనసు పోయేది. ఎప్పుడో చూచింది-మంచిబొమ్మలు ఉంటాయని. అందులోని కథలు చదవాలనే ఉంటుంది. ఎలా! నాన్న కొనరు. ఓ సారి పిన్నిగారి ఇంటి ప్రక్కవాళ్ళు చదువుతూంటే తీరాతను అడిగి తీసుకొచ్చుకుంటే "ఓసి గడుగ్గాయీ! అటువంటి పుస్తకాలు చదవరాదే! ఆడపిల్లవు ఎందుకు విను!" 'బామ్మ' పాతకాలపు మాటలవల్ల చదువలేకపోయింది. కాని అప్పట్నుంచీ చదవాలనే కోరిక కోరికగానే ఉండిపోయింది. పైగా బజారుకు వెడుతూంటే కొట్లలో వ్రేలాడే ఆ పుస్తకాలను చూస్తుంటే ఏమిటో పిచ్చిపట్టినట్లవుతుంది.

* * *

"ఇదేమే కమలా! కూరనిండా మన్ను!"

"కొందండి నాన్నా! పోపు సామాన్ల నిండా దుమ్ము పడిపోతుందండీ! పోపుల పెట్టె లేదు మరి... నేనేం చేసేది..."

'పోని మరొక్క డబ్బా కొనడం కూడా దేనికి-పైగా ఆ పెట్టే కావాలని పట్టేమిటి? పునః రెండవ బ్యాంకికి ప్రారంభోత్సవం చేయరాదా! పోనీ" మళ్ళీ కొంటే ఎంత కొంప మునుగుతుందో అన్న దిగులుతో అన్నాడు సోమయాజులు. మరునాడు దానికని పైకమిచ్చాడు మళ్ళీ ఓ షరతు-ఆ పెట్టె కమల అలమార్లోనే ఉండాలని- అన్నపూర్ణకు దానిపై సంపూర్ణాధికారం ఉండకూడదని.

అన్నపూర్ణ కూతుర్ని పిలిచింది.

'చూడు కమలా! మొన్నను గోవిందమ్మ కొంది-సీతారత్నంది. ఎంత కొత్తగా ఉందో. దానిలో చిన్న తాళం కూడాను. చాల గట్టిగా ఉంటుంది. దాన్నే కొనవే" అని 'స్వార్థం' కొంత కలిపిన సలహాను ఇచ్చింది అన్నపూర్ణ.

కమలకళ్ళు [illegible]లా మెరిసాయి. "తాళం ఉందా!" నోరు జారిపోయింది. ఆ తాళం తీసే అప్పెట్టెనుంటే... కథల బుక్కు... చిల్లర డబ్బులు... ఏవేవో ఆలోచనలు. అమ్మ సలహా తన ఎత్తుగడకు బలీయమైనకోట అనుకొంది - యువరాణిలా - పదమూడేండ్ల కమల.

* * *

సాయంకాలం తరవాత - కమల పుస్తకం కొంది. కొన్నానన్న గర్వంతో మనసు ఎగిరి గంతేసింది. ఆ ఉత్సాహంతో - కమల సింగారాలే మురిసేసుకుంది-పుస్తకం పుటలు ఆత్రుతగా తిరగవేస్తోంది. ఉండి ఉండి ఆ అమ్మాయి కళ్ళు జిగేల్మన్నాయి. ఏదో 'ఎక్స్' మనసు చుట్టూ చుట్టేసినట్టు అలుకుపోయింది...కనిపించింది రవ్వల (బొమ్మల) నెక్లెస్ ఇది నా మెళ్ళో ఉంటేనో...కళ్ళల్లో కలలు కంది... నెక్లెస్ వివరాలు చదివింది. ఆశ్చర్యపోయింది. అక్షరాలుగాని తప్పులు దొర్లుతున్నాయేమో! అన్న భ్రాంతి కలిగింది. ఎన్నిమార్లు చదివినా - ఐదు రూపాయలే వెల. నిజానికి అక్కడ ఉన్నది అంతే. కాని-కాకినాడలో - తాయారమ్మ- నెక్లెస్ మూడు వందలు అయిందంట! మరి ఇక్కడ ఐదు రూపాయలనే ఉంది! అబద్ధాలమారి. తాయారమ్మ కల్లలాడిందన్న మాట...... పోపుల పెట్టెలోని — మిగిలిన డబ్బులు గలగలా నవ్వుతూ—కమలకు ఓటు ఖంగ్ ఖంగ్ మని భరతనాట్యం చేశాయి. దాంతో ఆ చిన్ని బుర్రలో ఆలోచనలు అనంతంగా వచ్చిపోతున్నాయి ఆ మిగిలిన చిల్లరకు — జాగ్రత్తగా మొత్తం చేస్తే — ఏడూ భర్తీ అవుతాయి ... తరువాత నెక్లెస్ కొనుక్కోవచ్చు ... ఇక్కడ కొంగు ......

కాకినాడలో ...... ఊహాలు ఉయ్యాలలు ఊగుతున్నాయి.

మర్నాటి నుంచి 'ఐస్ ఫ్రూట్'లకు కమల నోరు కట్టుబడిపోయింది. కొనుక్కోమని నాన్న యిస్తున్నవి కూడా — దినుసులు కొనగా మిగిలినవాటితో బాటు అణాగుల సీనారేకుల పోపుల పెట్టెలో భద్రపఱచి — తాళం మొలకు కట్టుకుంటోంది.

* * *

గోదావరీ ప్రాంతీయులు ఎదురు చూస్తున్న పుష్కరం వచ్చింది. యాత్రికులు వేనవేలు వచ్చి స్నానాలు చేస్తున్నారు. బ్రాహ్మణులకు — పుష్పగిరి రేవులో ఊపిరిసలుపని పని. చేతికందిన డబ్బు సోమయాజులు, రాత్రివేళల్లో కూడా రేవులోనే ఉంటున్నాడు. వేళకువచ్చి — అల్పాహారాన్ని పుచ్చుకుని — బత్తెం డబ్బులు ఇస్తూ — మధ్యాహ్నంపూట పోషాఫీసుకు వెడుతూ మిగిలిన కాలమంతా రేవులోనే గడపేస్తున్నాడు

అన్నపూర్ణలో — ఇటువంటి సదవకాశాన్ని తినదికొనకుండా చేసిన కమలంటే కోపం ముంచుకొచ్చింది. ఇంకెంతలే- మహా ఉంటే వారంరోజులు —! అని - తనను తాను సంబాళించుకొనేది.

పుష్కరాల వాడావుడి తగ్గింది. కమల — కాకినాడకు వెళ్ళటానికి యింకా నాలుగు రోజులుంది.

ఒకనాటి మధ్యాహ్నం. సోమయాజులు రేవుకు వెళ్ళాడు. అన్నపూర్ణ పురాణ కాలక్షేపానికి వెళ్ళింది ఇదే మంచి తరుణం అనుకుంది కమల. పోపుల పెట్టె తాళం తీసింది. ఐదుగదులలో సామాను ఉన్నాయి. ఆవదానిలో — ఎండు మిర్చి పైపైన ఉన్నాయి. వానిని తీసింది. తర్వాత వత్తుల దూది తీసింది. తరువాత రిబ్బను ఆ అడుగున వత్తైన దూదిపరుపుపైన — చిల్లరడబ్బులు హాయిగా నిద్రిస్తున్నాయి. కమల వానిని మేల్కొల్పింది. ఖంగ్ ఖంగ్న బద్ధకం విరచుకుని లేచాయి. కమల లెఖ్ఖించింది. లెఖ్ఖకు తేలింది నాలుగున్నర. కమలకు ఆశ్చర్యం — సంతోషం — విచారం ఒకటి తర్వాత ఒకటి వచ్చాయి.

అంతడబ్బు తను కూడబెట్టగలిగానన్న ఆశ్చర్యం — సంతోషం; అనుకున్నదానికి ఇంకా ఎనిమిదణాలు తక్కువని - విచారం- ఆ సంతోష విచారాల మధ్య తిరిగి తిరిగి లెఖ్ఖ పెడుతుంది.

తలుపు కిర్రుమంది. గిర్రున తిరిగింది కమల తల.

"అమ్మా! కమలా! ఏంచేస్తున్నావే. ఒళ్ళు తిప్పాగా ఉంది. చిన్న అల్లం ముక్క ఉంటే యివ్వు" అంటూ లోనికి వచ్చాడు. సోమయాజులు.

కమల ఒళ్ళు ఝల్లుమంది. ఏంచేయడానికీ

బహుమతిపొందిన కార్టూన



చిత్రకారుడు : ముండవెల్లి రామారావు, పర్లాకిమిడి.

మనసుకు స్ఫురించలేదు. భయంతో గుండె దడదడా కొట్టుకోవడం ప్రారంభించింది. మొహం వెలవెలబోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. 'అమ్మో! నాన్న యిటే వస్తున్నాగా' వణుకు పట్టుకుంది.

సోమయాజులు దగ్గరగా వచ్చాడు.

కమలకు మరీ భయం వేసింది ఆ భయంలో ఆమె చేతి గుప్పిటపట్టు సడలిపోయింది. డబ్బులు గల్లున శబ్దంచేసి గచ్చుపైపడ్డాయి.

సోమయాజులు అదిరిపడ్డాడు. ఆశ్చర్యంతో చూచాడు. నేలపై చెల్లాచెదురుగా పడున్న చిల్లరమధ్య తెల్లని సీనారేకుల పెట్టె—నీలాకాశంలో తారలనడుమనున్న తారాపతిలా—వెన్నెలనవ్వు వొలకపోస్తుంది. అతనికి అంతా అర్థమైంది......కోపంతో కమలను చెంపకొట్టాడు.

కమల భోరుమని ఏడ్చేసింది. 'నాన్నగారూ' అని వెక్కి వెక్కి ఏడుస్తూ అతని ఒడిలో ఒరిగిపోయింది. సోమయాజులు మనస్సు చివుక్కుమంది. కమలను బుజ్జగించి—ఎందుకిలా చేశావు అన్నాడు. తనదాపరికాన్ని గురించి కమల ఏకరువు పెట్టింది. ఇంకెప్పుడూ చేయనండీ అంటూ అతన్ని కౌగలించుకుంది. కమల మాటలు వినేసరికి—సోమయాజులకి కడుపు పగిలేలా నవ్వువచ్చింది.

"ఓసి వెర్రిబాగులదానా! అవి గిల్టునగలే. సంవత్సరానికిముందే బొగ్గయిపోతాయి. అందుకే—మీ అమ్మబుద్ధి నీకుపుడతా.

చూడు కమలా! డబ్బును పొదుపుచేస్తే—నేను ఎందుకు కొప్పడతాను! మీ అమ్మ సంగతి నీకు తెలీదులే. అది లేవు ఇది లేవు అని చీటికిమాటికి నా ప్రాణం తీసేది. పోనీ నా చేతిలో లేనపుడు పస్తుపెట్టేది కాని—ఒక్క కానీ తీసి దాచుకునేది కాదు — అందుకు. ఏ వకేసారి—అమ్మ వచ్చిందంటే నిన్నూ నన్నూ ఆడిపోస్తుంది. ఊరుకో" పంచెతో కూతురు కన్నీళ్ళు తుడుస్తూ బుజ్జగింపుగా అన్నాడు.

సోమయాజుల కోపం. తొందరలో కమలపై చేయి చేసుకున్నాడు. ఏడుస్తుంది. ఇంతలో భార్యవస్తే-కమలదాపరికం తెలిసి ఎక్కడ తనపై విరుచుకుపడుతుందో అని.

ఆనాటి సాయంకాలం—

కమల స్వహస్తంతో—అన్నపూర్ణ సమక్షంలో—ఇచ్చిన గదుల పెట్టెను సోమయాజులు ప్రేమాదరాభిమానములతో అవనత శిరస్కుడై గ్రహించి పెద్ద పెద్ద అంగలతో పుష్పగిరిరేవుకు బయలుదేరాడు.

అన్నపూర్ణ అయోమయంగా చూచింది.


కమల భావగర్భితంగా నవ్వుతుంది.

సోమయాజులు — పోపుల పెట్టెను చూస్తుంటే తనలో కలిగిన మార్పు గుర్తొస్తుంది 'నిజానికి భార్యదాపరికం బైట పడేవఱకూ తను ఒక్క కానీ నిలవ వేసి ఎరుగడు. ఆమె గండి లాక్కున్న డబ్బును 'సేవింగ్స్'లో వేసినప్పట్నుంచి— కొద్ది కొద్దిగా వెనుక వేయడం మొదలు పెట్టాడు. పుష్కరాలు వచ్చాయి. స్నానాదులు చేయించడంలో డబ్బు దండిగా వచ్చింది. ఆ సమయంలో రోజుకి రెండురూపాయల పైన పొదుపుచేశాడు'...తనను మేల్కొల్పిన పెట్టెను గోదావరినదిలో పారవేయడమంటే కొద్దిగ బాధ అనిపించింది అతనికి.

పుష్పగిరిరేవుకు చేరుకున్నాడు.

పోపులపెట్టె—పొదుపుపెట్టె—సీనారేకుల గదులపెట్టె—పావన గోదావరిలో—చేసిన పాపానికి నిష్కృతిగా సోమయాజులుగారి వేదోక్త మంత్రపఠనంతో—పవిత్రబ్రాహ్మణుని చేతులతో—బుడుంగున మునిగి—మూడు మునకలు వేసి—కడుపార జలమునాగ్రోలి—గోదావరీ నదిమతల్లి గర్భంలో—లీనమైపోయింది.

సోమయాజుల నేత్రాలనుండి—ఆనంద బాష్పాలు రెండు రాలాయి. ★



తెలుగు వెలుగులు 31

శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు చేయని వ్యాపారమంటూ లేదు; చేపట్టని ఉద్యోగమంటూ కూడా లేదు. మడి దున్నడం మొదలుకొని మంత్రి పదవిదాకా వీరి కైవడం లోనివే. ముఖ్యమంత్రి పదవి కొంచెంలో తప్పిపోయింది; ఆ యోగభ్రంశ ఫలమే ఉపముఖ్య మంత్రిత్వం.

రెడ్డిగారు రాజకీయాలలో 'రాక్షసులు'. చాతుర్యంలో చాణక్యులు. యుక్తులలో యుగంధరులు. ముక్కుపై జారిన కళ్ళజోడు పై అంచులనుంచి చూపు తూపులు పారిస్తూ కొన్ని ఎత్తులు, కళ్ళజోడును పైకి ఎగదోస్తూ ఎన్నో ఎత్తులు వేయగల నెరవరులు.

ఆ మొండితో తమకంతో పెట్టి పెంచి పెద్ద చేసిన హైదరాబాదు ఆంధ్ర మహాసభలో యువనాయకత్వం ఉప్పెనలా కప్పుకొని వచ్చినప్పుడు 1943 లో జరిగిన పదవ వార్షిక సమావేశంలో 'హై' అంటూ అధ్యక్ష పదవిని చేపట్టడంలోను; పదకొండవ ఆంధ్ర మహాసభ తర్వాత యువకులతో పొత్తు కుదరక ఆంధ్ర జాతీయ పక్షానికి విత్తునాటి రెండేండ్లపుడు దానిని స్టేట్ కాంగ్రెస్‌తో అంటుకట్టి ఆంధ్ర మహాసభ అన్నదే అంతరించిందని అనిపించడంలోను; స్వామి రామానందతీర్థతో పొరపులు పుట్టురాగా పోటీ స్టేట్ కాంగ్రెస్ స్థాపకులలో ఒకరు కావడంలోను; సర్దార్ పటేల్ వంటి మహానాయకుల మధ్యవర్తిత్వంతో మరల స్టేట్ కాంగ్రెస్‌లో సమబలంతో ప్రవేశించడంలోను; ప్రత్యేక తెలంగాణా రాష్ట్రవాదం శిఖండి చాటున విశాలాంధ్ర నిర్మాణంపై చేరసారాల శరాసారాలు ప్రయోగించడంలోను; పదేళ్ళుగా ఎడతెగక మంత్రిపదవిని నిర్వహించగడంలోను వీరి ఎత్తులసత్తా వీరి చాణక్యంలోని చరమసాయి ఎంతటివో అందరికీ ఆకళింపయినవే.

రెడ్డిగారిలో కాకతీయరాజుల రాజసం, నవాబుల నజాకత్తు సగపాలుగా సమ్మిళితమయాయి. కాదూమరి! మల్లిక్ కాఫూర్ నుంచి ముస్లిం నాగరికత తెలంగాణాలో పాదుకోలేదూ! కనుకనే, తెలంగాణా ప్రజల హక్కులకు భంగం, ప్రాంతీయ ప్రజల అవసరాలు—అని వీరు అడపా దడపా నినాదాలు చేయడం నిలుపరు.

వీటికి తోడు "స్వస్థాన వేష భాషాభిమతాస్సంతః" అన్న చింతామణి వాక్యంలోని మొదటి అంశంపై వీరికి మమకారం మెండు. ఉభయ ప్రాంతాల ప్రజల అలవాటలలో, ఆచారాలలో కొంత తేడా ఉందని వీరి గాఢవిశ్వాసం. అందువల్ల దేశం కలిసినా మనసులు కలవక పోతే మోసమని తరచు వీరి సూచన.

అయితే, స్వభాషా విషయంలో వీరికి పట్టింపేమీ లేదు. సచివాలయంలో వీరు ఉర్దూలోనే హుకుములు జారీచేస్తారు. ఆంధ్రప్రదేశ్ సమష్టి ప్రజల ప్రయోజనం కోసం వాటిని తెలుగులోకి మరొకరు తర్జుమా చేసుకోవాలి. వీరికి మాతృభాష తెలుగుకన్నా, అసలు రాజభాష ఇంగ్లీషుకన్నా నిజాం రాజకీయభాషలు ఉర్దూ ఫారసీలే హెచ్చుగా వచ్చు. వాటిలోనే వీరు న్యాయశాస్త్రం పఠించారు; న్యాయశాస్త్రాచార్యులుగాను ఉన్నారు; హైకోర్టు వకాలత్ చేపట్టి 'బాబే హుకూమత్' (నిజాం నాటి ప్రీకౌన్సిల్) లోను తాజిరాత్‌తో మామ్లాలను తేజ్ విజ్ చేయించారు. ఇంగ్లీషు చదివినవారి తెలుగులో తరచు ఇంగ్లీషు పదాలే వినిపించేటు వీరి ప్రసంగాలలో "ఈ నియామీ మస్లా హాల్ కావాలని మీ మన్షా అయ్యిండొచ్చు మగర్ అది హర్ గిజ్ హాల్ కాదు దర్ అసల్ అచాంకహో ఏదీ ముమ్కిన్ కాగు." అని ఫారసీ పదజాలం వచ్చిపడుతూ ఉంటుంది. కాని, నేడు శాసనసభలో తెలుగులోనే సమాధానం చెప్పడానికి హృదయపూర్వకంగా కృషి చేస్తున్నారు.

తెగడినా పొగడినా తమ అంతస్తుమటుకు మరచిపోరాదనేది వీరి మతం. ఒకప్పుడు 'మీజాన్' తెలుగు దినపత్రిక 'ధూపదీపాలు' వినోద శీర్షికలో ప్రకటించిన ఉగాది బిరుదావళిలో తమ పేరు కనిపించనందుకు వీరు నొచ్చుకొని మరునాటిదినాన తమ పేరుతోపాటు అనుబంధ బిరుదావళి ప్రకటించేవరకు కునుకు తీయలేదు. మంచికో, చెడుకో తమను ఉపేక్షించడం ఎలా జరుగుతుందన్నది నేటికీ— డెబ్బయి సంవత్సరాల వయసులోను— వీరి సమస్య: జరుగరాదన్నది వీరి ధీమా.

ఏమైనా రెడ్డిగారు అలనాటి రెడ్డి రేడుల చిటారుకొమ్మ; కుతుబ్‌షాహీ, అసఫ్‌జాహీ నవాబుల నమూనా ★



నిజమయిన కల

ప్రక్క మంచంమీద శారద, సుజాత గాఢ నిద్రలో మునిగిపోయారు. సుమతి బయటకు వచ్చి చుట్టూ చూసింది. నిద్రపోయే పసిపాప మొహం మీది నవ్వులా, నగరమంతటినీ నిశ్శబ్దం అలముకుంది.

ఆరోజు సాయంత్రం శారదా, సుజాతా, తనూ, కాలేజీనుంచి సిటీబస్సులో వస్తున్నారు. వాళ్లిద్దరూ సెలవుల్లో ఎక్కడికిపోవాలా అని చర్చిస్తున్నారు. తను మామూలుధోరణిలో వింటూ కూర్చుంది. అదేమీ కొద్దూ, తనవూరు పోదాం రమ్మని చెప్పాలనుకుని తలెత్తింది.

ఎదురు సీటులో తన వంకే చూస్తున్న సుందరం కన్పించాడు. చటుక్కున తన మొహం రంగు మారింది. గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. ఆక్షణంలో అతన్నక్కడ అలా చూడగలుగుతుందనుకోలేదు. బస్సు ఆగగానే లేచి నిలబడింది. 'మన మిక్కడ దిగి రిక్షాలో పోదాం కొసలుకు' అంటూ. ఎందుకని వాళ్లు అడగలేదు. ఆ అలవాటు లేనలు. అక్కడదిగి బస్ కళ్లి పోయేంతవరకూ దూరం నిలబడింది. క్రమంగా కనుమరుగైంది బస్.

'అలా అయిపోయారేం ఒక్కసారిగ' అని అడిగింది శారద. రిక్షాలో హాస్టలు చేరుకున్నారు. తనకు ఎవరితోనూ మాట్లాడాలనిపించలేదు. హృదయంలోంచి వచ్చిన జ్వాల. జ్వరంవచ్చినట్లు కణతలు కొట్టుకున్నాయి.

'మానుంచి ఏవిటో దాస్తున్నావు. నాతో చెప్పకూడదా! సుమతీ' అనునయంగా అడిగిందిసుజాత.

అదేమీ మధురానుభూతి కాదు వివరించ లతో అతను! ఆ ఎత్తయిన విగ్రహం, జేబులాగిన నీలిరంగు జర్కిన్లో పచ్చని ఛాతీ అతని ముందు తనే తీసికట్టనిపించింది. అంతటి నిశి వింజాలు ఊహల్లో కొత్త త్రొక్కుకు తిరిగి ప్రశ్నిస్తున్నట్లుంది. ఎప్పుడూ నిగూఢంగా నిర్లిప్తంగా వుండే సుమతికి ఈ స్థితిలో చూస్తే వాళ్ల హృదయం తపించింది.

సుందరంతో తనకు తొమ్మిది నెలల క్రితం పెళ్లయింది. తన కష్టంలో పెళ్లి చేసుకోవాలని వుండేది కాదు, వద్దని వుండేది కాదు.

నిజానికి పెళ్లినిగురించి ఒక నిశ్చయానికి రాకముందే, ఆలోచించేపాటి వ్యవధి లేకుండానే అయిపోయింది. పెళ్లి వెనక క్రమ్ముకున్న మధురమైన భావాలూ-ముందెప్పుడో తెమ్మన్న వాళ్లు తొలగిపోయాయి. కాని పెళ్లి చేసుకోవటంలో తన తప్పేమీ లేదు. ఆనాటి మనుతలు అలాంటివి. బి. ఏ.లో వుండగా నాన్న పెళ్లి సంగతెత్తితే ఎప్పుడూ వుండే మందహాసమే మెరిసింది కొబ్బోలం తన మొహంమీద. ఆ తిరువాత పెళ్లి ఖాయమైంది. పెళ్లి కారముందనగా తల్లితో పాటు మాడటానికి వచ్చాడు తనని. తను వాళ్లకీలోకి వెళ్లింది. సంకోచం లేని చూపు

ఎవరదీ?

"ఠక్! తలుపుతియ్యి! ఠక్!"

"వస్తున్నానండీ!"

"ఇప్పుడే మీ కోసం ఎవరో వచ్చివెళ్ళారండి"

"పేరడగలేక పోయావా"?

"అడిగాను. 'అవసరం లేదమ్మా. మళ్ళీ వస్తాను' అని చెప్పి వెళ్ళిపోయారు."

"పోనీ ఏ ఊరో అడగలేక పోయావా"?

"ఈ ఊళ్ళో వాడిలాగే వున్నారు".

"ఎలా వుంటాడు"?

"ఎర్రగా, లావుగా, లాల్చీ వేసి, పొట్టిగా వున్నారు".

"చంపేశావు. నా మేనేజరన్న మాట! ఆ! జ్ఞాపకం వచ్చింది. ఇవాళ ఆదివారం. సినిమా ప్రోగ్రాం వేసికొందామన్నాడు. ఏమనుకొంటాడో ఏమిటో?"

"ఏమనుకొంటాడండీ, మీరు మరీను."

"సరిపోయింది. మన వుద్యోగమంతా వాడి చేతిలో వుంది."

"పోనీ ఈ విషయం నాతో చెప్పినా ఈ గొడవ ఉండకపోను"

"ఏమని పిలవాలేమిటి?"

"బయటనుంచి "ఆ నం ద రా వ్" అని రెండుసార్లు కేక వేశాడు. నేను లేడని చెప్పా. వెళ్ళిపోతూంటే పేరడిగాను,"

"నా కోసమని చెప్పటం, మర్యాద చెయ్యటం, ఏం లేదన్నమాట?"

"అయ్యో! మీకేదండీ! మీ ఫ్రెండ్సు ఎవరైనా వస్తే లోపల్నుంచే సమాధానం చెప్పమన్నారు?"

"మంచిపని చేశావు! 'ఇంత అహంకారమా' అని లోపల ఏమంటాడో, ఏమో గోల తేలిగ్గా మాట పడుతున్నాను ఆఫీసులో."

"అయితే ఒకమాటు అలా వెళ్ళిరండి! ఇటు బస్ స్టాపుకే వెళ్ళి వుంటాడు?"

"ఇంటికి వెళ్ళిపోయాడేమో! కర్మ చేటు!"

"అయినా, అంత మతిమరుపేమిటండీ"?

"ఏం చెయ్యను. అలా బజారు నించి వచ్చేటప్పుడు కలుద్దామని నీతో చెప్పి పోదామనుకున్నా."

"అయితే త్వరగా వెళ్ళిరండి! సినిమా హాలుదగ్గర మీ కోసం ఎదురుచూస్తుంటారేమో?"

"అయితే తలుపేసుకో. ఆయన కనపడక పోతే ఇప్పుడే వస్తాను. లేకపోతే సినిమా చూసి పదిగంటలకి వస్తాను."

* * *

"ఆనందరావ్...ఆనందరావ్"

....

"ఇప్పుడే మీ కోసం వెళ్ళారండి. వచ్చేస్తారు కూర్చోండి."

"ఫరవాలేదులే అమ్మా! పెద్ద రాచకార్యం ఏమీ లేదులే."

"ఇలా కుర్చీలో కూర్చోండి. ఇప్పుడే వచ్చేస్తారు"

"మళ్ళీ వస్తాలె. నువ్వుండమ్మా!"

* * *

"ఠక్!"

"ఏమండీ కనిపించాడా!"

"లేదు. సినిమాహాళ్ళన్నిటి దగ్గరా చూశాను. ఆయన ఇంటికి కూడా వెళ్ళాను. ఇంట్లో కూడా లేడు."

"అయ్యో! ఇప్పుడే వచ్చి వెళ్ళారండీ! కూర్చోమని చెప్పా. మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపోయారు."

"ఎంతసేపయింది వెళ్ళి?"

"ఇప్పుడంటే ఇప్పుడు. రెండు నిమిషాలం."

"ఎటు వెళ్ళాడు?"

"మళ్ళీ అటే వెళ్ళారు. మీ కొరకే కాదుగదా అనుకొన్నాను."

"కోపంతో వెళ్ళిపోయాడేమో, లేకపోతే నన్ను చూసి పలకరించకుండా ఎందుకు పోతాడు?"

"పోనీ మీకేనా చూడలేకపోయారా!"

"నాకు మతి సరిగా వుంటేగా. రాక రాక వచ్చాడు. ఇంత పరాభవం జరిగితే రేపు నన్ను ఉద్యోగంలోంచి తీసుకుంటాడు... నువ్వు కూర్చోమని ఎందుకు చెప్పలేదు"?

"చెప్పానండీ! పరాయి మనిషితో అంతకన్నా ఏం మాట్లాడను?"

"ఇలా జరిగిన విషయం చెప్పలేక పోయావూ?"

"ఆయన ఎవరో నేనెవరో ఎరుగని ఏం అడగను? నాకు భయం."

"సరే. నే మళ్ళీ వెళ్ళివస్తాను. ఈ సారి వస్తే గట్టిగా కూర్చోమని చెప్పు."

"ఏదైనా అనుకుంటాడండీ. మీరు మరీ చాదస్తం."

"అదీ నిజమే. కాని నాలుగయిదుసార్లు చెప్పు కూర్చోమని."

"మీకేం? రేపు ఫలానా ఆనందరావు పెళ్ళానికి కొత్తగా పెద్ద వినయం లేదని నాకొస్తుంది!"

* * *

"నీ కవలం నిద్దురోయేగా!... నే వెడుతున్నా."

"ఆనందరావింకా రాలేదమ్మా?"

"వచ్చారండీ. వచ్చి మీకోసం మళ్ళీ వెళ్ళారు."

"అయ్యోపాపం! నా గురించి అతను శ్రమపడుతున్నాడు."

"మీరు వస్తే కూర్చోమని చెప్పమని చెప్పి వెళ్ళారు".

"ఎంతమాట!"

....

"ఈ కాఫీ తీసికోండి."

"ఇంత త్వరగా ఎలా తెచ్చావమ్మా!"

"మా ఇంట్లో ఎప్పుడు ఫ్లాస్కులో ఉంటుందండీ!"

"మంచిది. ఈ యింటికి అద్దెంత యిస్తున్నారు?"

'నలభై రూపాయలు! ఆ వచ్చేదంతా ఏదో కాలక్షేపం చేస్తూంటాం. ఏదో మీ దయవల్ల మావారు అనుకున్న ప్రమోషను వస్తే యే బాధా వుండదు."

"నా దయేమిటి లేమ్మా! ఆ దైవం చల్లగా చూడాలి కాని!...అమ్మాయి! నే వెడతాను పొద్దున్న వస్తానులే."

"వద్దు. కూర్చోండి వచ్చేస్తారు."

* * *

"ఠక్!"

"నమస్కారమండీ!"

"ఆయన లేరండి మీకోసం వస్తే."

"ఎవరు? ఆయనా?"

"చిత్రం! నన్ను కాళిదాసు అంటారు. మొన్ననే విలారుపడదగ్గర గోపన్నపాలెం అని పల్లెటూరినుంచి నన్నిక్కడికి ట్రాన్స్ఫరు చేశారండీ."

"మీ రేం చేస్తున్నారు?"

"ఏదో తెలుగుపండితుణ్ణిలెండి. మీ ఇంటి పక్క యింట్లోనే ఉంటున్నాం. మధ్యాహ్నం వచ్చా ఇక్కడికి. ఈ ఊరుపాకడ నియమాలు తొత్తిగా ఏమీ తెలియవు. మీరు మంచివారు, ఉదారులు అని విని మీతో స్నేహం చేసుకుందామని వచ్చా. పక్క పక్క ఇళ్ళూ, ఇతరత్రా మనకి మనకీ అవసరాలుంటాయి. ఏమంటారు?"

"రెండు మూడుసార్లు నా కోసం వచ్చింది మీరేనా!"

"అవునండి! వినిటో. నాతో పని చేద్దామనుకొంటే అది చేసేదాకా నిద్ర పట్టదు. అదో తత్వం!...నాయనా! ఆనందరావ్ వస్తాను. మళ్లీ కలుసుకుంటూవుండొచ్చు!"

"ఏమండీ ఇంతకీ మీ మేనేజరు కాదా ఆయన!"

"ఎవడో చాదస్తం మనిషి. నా దుంప తెంచి వదల్చాడు,"

"పాపం. ఊరంతా తిరిగివుంటారు!"

"ఏం తిరిగితేనే. ఈ శని గాడు చేశా డిదంతా!"

* * *

"ఆనందరావ్!"

"మా మేనేజరు!"

"దయచెయ్యండి."

"కాఫీ వుందా?"

"లేదు! కాస్తాను. నిమిషం పట్టు."

"నమస్తే సర్! రండి! కూర్చోండి!"

"ఆఁ! ఇందాక మా ఇంటికి వచ్చావుట!"

"మరేనండి, తమరివాళ సినిమా ప్రోగ్రాం వేసుకుందామన్నారు కదండీ!"

"అరెరె! నేనామాటే మర్చిపోయాను సుమా!"

వై. యస్. యం.

★ నిజమైన కల ★

దివ్యసుందర స్వప్నాల్లో తేలి పోతూ తేలి పోతూ కాలం గడుపుతున్నాడో! తను తేరుకొని ఆలోచించుకొనే సరికి అవధి దాటిపోయింది. సంధ్యారాగపు [illegible] కలలో కలసి మసిలిపోయినా ఆ పెళ్లి జరిగిపోయింది. స్వప్నం కరిగిపోయింది. పెళ్లయిన మూడు నెలలకే కలతలు వచ్చాయి. అతను తప్పాడు. తన సంబంధం కుదరలేదు. అతను వద్ద తప్పువదానికి తనకు కారణం కావాలి. అతను చెల్లితో కబురు చేశాడు చదువు మానెయ్యమని.

ఆనాటి నుంచి తన జీవితంలో ఎప్పుడూ 'పాఠం' లేదు తను. అతనిచేత తాళి కట్టించుకున్న నేరానికి చదువు మానెయ్యాలా! ఆ వెంటనే తన నిస్సహాయతకు నిజంగా ఏడుపు వచ్చింది పరాధీన. ఎంత నిరంకుశత్వం! సద్భావం లేకుండా ఏమనుకుంటారో అనే ఆలోచన లేకుండా, ఎంత పని చేశాడు. ఒక్క క్షణం ముందుగా, అతని గుణం యిలాంటిదని తెలిస్తే, ఈ పెళ్లి తప్పించుకుంటానికి ఏం చెయ్యగలిగినా చేసేది. అంతా జరిగిపోయింది.

కంకణాలు — ఫలితంగా కంటకాలు!

పెళ్ళయిన నాలుగో నెలలో అత్తగారు వెంటపెట్టుకుని తీసుకెళ్లింది. అతను సెలవు మీద రాలేదు. సాయంకాలం వచ్చేసరికి ఇంట్లో ఎవరూ లేరు. కొండంత దాహం ఇల్లంతా సద్దారు చేసింది. అనురాగంతో పాటు ఆ తనూ [illegible] తీయగా పాటలు పెట్టాడు. [illegible] చిన్నప్పటి కలలు, తలనిండా [illegible] ఆశలన్నీ అతనిమీదే నిల్పుకున్న తలపులతో కళ్ళలో ప్రతిఫలిస్తున్న, కోర్కెలతో పులకరించిన మనసుతో ఎదురు వెళ్లింది. తనని ఒక్క చూపు చూసి తిన్నగా గదిలోకి వెళ్ళాడు. తను వంటింటిలో నిలబడింది. అతనికి అన్నీ చేసిపెట్టే దాసదాసీల పులకరింతల్లో [illegible] నింపుకుని గదిలోకి వెళ్లింది.

'నిలబడ్డావేం కూర్చో' అన్నాడు.

అతని కళ్ళలోకి చూసింది. తను ఎదురు చూచిన ప్రేమ లేదు వాటిలో. కొత్తగా అన్న ఆనాటి అధికారం ఉన్న గర్వం ప్రస్ఫుట మౌతున్నాయి. కంఠంలో [illegible] మాటలు మనసు విప్పకుండా మాట్లాడాడు.

తానే ప్రసంగించి ప్రశ్నిస్తే, ఏమనుకుంటాడో అనుకుంది. ఆయన అంతగా అనిష్టం లేకపోతే చదువు మానేసాననుకుంది.

'ఎలా ఉన్నావ్. చదువుతున్నావా? కాగా, ఇకనుండీ కొంత చెప్పుతున్నాను.'

ఎత్తిపొడుపు తోలిన ధ్వనించాయి ఆ ప్రశ్నలో.

మాధుర్యం లేదు ఆ మనిషిలో. మాధుర్యం లేదు ఆ స్వరంలో.

'అలా ఎత్తిపొడవక్కర్లేదు. చదివితే వస్తుంది కాదు. చదవ పోతే రాదు' అందా మనసు.

అయినా అప్పటికి మాట్లాడలేదు.

'సుమతీ! నిజంగా చెప్తున్నాను. కొత్తరం కావాలంటే చదువు మానుకో.'

మనస్సులో అదిరింది. 'నన్ను అనుమానిస్తు న్నారా మరి?' అంది.

'చెప్తున్నాగా. మాటాడు వింటావని' అన్నాడతను.

తను ఎలాంటివాడ్ని అసహ్యించుకుంటుందో ఆ కోవలో మనిషి అతను. ఇంత చిన్న విషయమూ లేని మనసులో ఇముడ్చుకో లేని అతన్ని సమ్మతించటం ఏమౌతుంది తన భావి!

'సుందరం' అంది కటువుగా. వివాహిత తన ప్రేమనంతటినీ పొందవలసిన నిలువది.

'చెప్తున్నాగా. నేనింకా చదువుతానని' నిశ్చయంగా నిశ్చయంగా తిరిగింది.

ఫలితమేమంటే కలతన్ని కరిగిపోవటానికి. అతనన్ని అంతరించటానికి. మళ్ళీ ఒక్కసారి తిరగదు. సంభవించేనా ఆమె చేసింది! సుమతి నిట్టూర్చింది. ఏం చేస్తుం టాడో అతను నిప్పటికీ. తనవున్న తోటి ఆ చేదు అతనిగుంటుందా.

> తల్లి : మా రోయ్, అంత తీ
> గాయాలు చేస్తుంటే అరటిపళ్లు
> తెచ్చావేం! మరిపోయావా?
>
> కొడుకు : లేకపోతే అరటి
> గాయాలైతే ముగ్గానికి కారం
> రాలు తగులుతుందని
>
> —అచ్చి రఘురామ శర్మ, మద్రాసు.

'ఆలస్యం చేస్తున్నావు సుమతీ. ఇంకా స్నానం చెయ్యలేదు' సుధాత వచ్చింది కొత్తగా కస్తూరి తగిలించుకుని.

'ఇప్పటికవసరం అతని యిష్టమే వస్తావు ఇలా' అంది సుమతి.

'అయితే ఇలాంటి సంగతి. ఏమంటావు? ఆరోగ్యం పాడవుతుంది. ఆలోచించు కొంచెం' సుధాతి వెళ్ళిపోతూ అని లోపలికి వెళ్లిపోయింది.

'ఏమని చెప్పాలి?' ప్రక్కకు తిరిగి సుమతి తనను తాను అడుగుకుంది.

రెండు నెలలు బరువుగా తిరిగిపోయాయి.

పెళ్లంటే ఎంతో ఆనందంతో ఉన్నవన్నీ కొత్తదనంతో కూడుకుంటాయి అనుకోలేదు. సరదాగా చదువు, సినిమాలూ, ముద్దు ముచ్చట కలబోలూ, అంటే తను ఊహించు కుంది. ఊహించినదానికి భిన్నంగా జరిగి పోతుంది. తన్ను గురించి ఆలోచించ కన్న వారికి కట్టుకున్న వారికీ సంబంధం లేదు.

తర్వాత తెల్పింది అతనికి తన మనసు తీసుకుని చదువుకున్నానని. [illegible] అతనిమీదే అలోచనలు. [illegible] కలుసుకోలేని పరిస్థితులు. కొంతకాలం లేని ఎడబాటు.

ఇంకా ఎంతో ఉంది ఏం చేస్తుంది! ఎక్కడ తన విజ్ఞానానికి సఫలత. శోభాయా బా ఆశలూ నీటన్నిటికీ పరిపూర్ణత ఎక్కడకి ఎంతవరకు ఏం చేసినా తను చేరగలిగింది అతని దెంతే. అతనిలాటి నాయకుడిని నచ్చ చెప్పుకోవాల్సింది తనే. ఈ మాత్రం ఆలోచన కొందరిలో ఉంటే బాగుండేదో అనుకుంది.

'తరువాత కొన్నాళ్ళకి తెలుస్తుంది' అతన్ని తానుగా కలుస్తుంది. కలత్వం కరిగిపోయి క్రమంగా నిర్మలమౌతున్న కళ్ళు, కొందరికి కాని వీలు కాని వ్యక్తిత్వం లేదు వారిలో.

'ఎలా ఉంది చదువు' అన్నాడతను.

ఇదే ప్రశ్న కొందరికి కలగాలని [illegible] ఇప్పటి వేడుకలో [illegible] తప్పించుకో లేరు.

'చదువుకున్నా మానేసినా కాదనను. [illegible] సాధించి వస్తే కాదు' అంది. అతను [illegible] [illegible]

[illegible]

— కె. మాధురి.



జీవనగంగ

పురాణం సూర్యప్రకాశరావు

(గతసంచిక తరువాయి)

అతిసాధారణమైన దృశ్యం. మధుసూదనం తలలో రైళ్ళు పరుగులు పెడుతున్నాయి, నగర ముఖ్యవీధులు కోలాహలంగా వున్నాయి. రొదలు పెడుతున్నాయి. లేతగా వున్న వీధులవార మురుగు కాలవలమీద తెట్టెలు తెట్టెలుగా తేలుతున్నాయి. దోమలు. హోటళ్ళ ముఖద్వారాలు కిటకిట లాడుతున్నాయి సినిమాలు మంటున్నాయి రేడియోలు. కళ్ళముందు సుందరాంగుల విలాసం ఓరకంటితో కనిపెట్టూ చేతికర్ర పొడుచుకుంటూ దారిగా పోతున్నారు వయసుమళ్ళినవాళ్ళు. కొత్తా పాతా అడుక్కునే బిచ్చగాళ్ళని తప్పుకుంటూ ఏవేవో వ్యాపకాలతో, ఏవేవో ఆశలతో అవసరాలతో, ఆవేదనలతో, జనం సాగిపోతున్నారు. కాలానుగుణంగా మారేవాళ్ళూ, కాలానికి ఎదురు తిరిగేవాళ్ళు, ఓడిపోయేవాళ్ళు, గెలిచేవాళ్ళు, ఆదర్శాల కోసం అర్రులు చాచేవాళ్ళు. అందుబాటులోవున్నా అనుభవించలేనివాళ్ళు, నియమాలు నిజాయితీ గలవాళ్ళు, తెల్లవాళ్ళు, నల్లవాళ్ళు, చిన్నవాళ్ళు పెద్దవాళ్ళు... ఇంకా... ఇంకా... వచ్చేవాళ్ళు, పోయేవాళ్ళు......రొద......రొద......ఎంత వ్యామోహం!!!"

"అహా ఇలాంటి వీధివార నిలబడి రోజులు గడపొచ్చు"—ఒకరి అభిప్రాయం. గంటు రంగుల కలలరెపరెపలు అతని మెదడుని చరుస్తున్నాయి.

వీధిమధ్యలో మోగులంగోటు సీగు నిలిచింది. నగర పురపాలక సంఘంమీద విమర్శ రేగింది. ఆ నీళ్ళని తప్పించుకోబోయి నడక నించి హఠాత్తుగా వచ్చి ఒళ్ళంతా బురద కొట్టిన లారీని తిట్టుకుంటూ పోయేవాడిని చూసి, నవ్వేవాళ్ళు నవ్వారు. జాలిపడారు కొందరు. ఆ కుర్రవాడు సిగ్గుపడి రిక్షాలో ఎక్కి వెళ్ళిపోయాడు.

"తప్పుకోండి బాబూ"

మధుసూదనం రోడ్డువార నిలబడి చూస్తున్నాడు. ఆ హెచ్చరికతో తెప్పరిల్లి కొంచెం పక్కకి తప్పుకున్నాడు.

"ఎక్కడికి బజారుకేం అయ్యా?"

మధుసూదనం పక్కకి చూశాడు. పనిమనిషి కొడుకు వెంకన్న.

"సారికేకే"

"అమ్మగారు పట్నం వెళ్తానన్నారు వెళ్ళారాండి"

"ఆఁ"

"మా దొడ్డమనిషి అయ్యా! చేయెత్తి మొక్కచ్చు"

"ఏం?"

"ధర్మాత్ములు అడిగింది ఎన్నడూ కాదనలేదు. ఏదడిగినా ఇదిగో మనషులే పోయే అన్నం పెడుతుంది. మా దొడ్డమనిషి మళ్ళీ వస్తారా అయ్యా"

"నీకు మళ్ళీ ఆవిడ రావాలని ఉందా?"

ముసిముసిగా నవ్వాడు వెంకడు.

"ఇప్పుడప్పుడే రారు"

వెంకన్న ముఖం విచారంగా పెట్టాడు.

"అయితే చిన్నమ్మగారు మంచివారు కారా?"

"ఆఁకొందరయ్యా. ఆ మాట నేనన్నానా?"

"నరేలేటేరా! నాజాగారి పెద్దభార్య మంచిదంటే చిన్నభార్య గయ్యాళిదనేగా అర్థం"

"ఛా! ఛా! ఆ మాట నేననగలనా బాబూ, చిన్నమ్మగారూ మంచోరే"

"అలా అని ఆదివగర పగలు లేకపోతే ఒక మనిషికి పోయే అన్నంకూడా పెట్టదు"

నవ్వుకుంటూ గెంతుకుంటూ వెంకడు వెళ్ళిపోయాడు.

మధుసూదనం మెల్లగా బయల్దేరాడు. సంసారంలో పొదుపుగురించి అతని ఆలోచనలు సాగాయి. "ఇక రేపట్నుంచి రెండుసేర్ల పాలు అవసరంలేదు అర్ధసేరు చాలు. తనూ, సుభద్రమ్మా, పిల్లలూ... కాఫీలు మానేసి నెలకో ఇరవై మిగు

జరిగిన కథ

బడిపంతులు గంగాధరంగారికి పేకాట ఉంటేచాలు, నిద్రాహారాలక్కరలేదు. ఇంట్లో గంపెడు పిల్లలు. ప్రతికాన్పుకూ పరలోకప్రాప్తంవరకు వెళ్ళి వచ్చేభార్య — వీరెవరూ ఆయన దృష్టిలోకి రారు. పెద్దకొడుకు మల్లిబాబు ఒక్కడే ఇంటికి దక్కు. పిల్లలు, భార్యకి గంగాధరంపై చనువు లేదు. వారిని చీటికిమాటికి చితగ్గొటడం ఆయన అలవాటు. ఒకరోజున ఆయన పేకాటలో కూర్చున్న సమయంలో, ఇంటివద్ద చిన్న పిల్లలుతప్ప ఎవరూలేని పరిస్థితిలో భార్య ప్రసవించి ప్రమాదంగా చనిపోయింది. తల్లిపోయిన కొద్దిరోజులకే పిల్లలసంగతుణ అనేసెంతో బంధువులు తనతల్లి చెల్లెలు, అభంశుభం ఎరగని సూరితి — రమణమ్మని తన తండ్రికి కట్టబెట్టజూస్తున్నారని మల్లిబాబు పసికట్టాడు. ఈఘోరం అరికట్టాలని అతడెంతో ప్రయత్నించాడు. లాభంలేదని తెలిసి విరక్తితో ఎవరికీ చెప్పకుండా ఇల్లువిడిచి వెళ్ళిపోయాడు.

మధుసూదనం చాలీచాలని జీతంతో, ఎంకా పెళ్ళికావలసిన చెల్లెలుతో, దుర్భాగ్యపు అలవాటు పడిన తండ్రితో అవస్థపడే మనిషి. విశాఖపట్నంలో ఉంటున్న బావ లక్ష్మణరావుదగ్గరికి తన తల్లిని చెల్లెల్ని పంపించి కొంతకాలంపాటు అక్కడ ఉంచితే తను అప్పులు తీర్చుకుని కొంత తెరిపిన పడవచ్చునని ఆశిస్తాడు.

ఉంది. పొలం కౌలులో చాలా కలిసి రావచ్చు కూడా, షావుకార్లు అన్నీ అదుపులోకి రావచ్చు. ఈ ఏడాదిలో అన్ని బుణాలు సుళువుగా తీరిపోవాలి. అమ్మ వాళ్ళు నా పాటికి ఎంత దూరం పోయివుంటారు! అంత మంచి మనిషని అంటారు. బంధువులూ అదేమాట అంటారు. పాలవాడూ, షావుకార్లు కూడా, ఇరుగు పొరుగు వాళ్ళు అదేమాటంటారు. ఇంత మందిని ఆకర్షించే శారీరకం అందం లో ఉంది. [illegible] ఆమె నాజూకు గొప్ప ఆకర్షణ! అలాంటి మనిషి ఉండాల్సిన చోటు ఇది కాదు. ఏ జమీందారు కుటుంబంలోనో పుట్టవలసిన మనిషి. తను భరించలేడు" మధుసూదనం ఇంటికి పోవటం ఇష్టంలేక [illegible] పడుకొన్నాడు. ఇల్లంతా బోసిపోయి వుంటుంది. రేడియోలోంచి వినవస్తున్న వాయిద్యాల మోత మధుసూదనం భరించలేక అక్కడ్నుంచి ఇవతలికి వచ్చేశాడు. సుభద్రమ్మ [illegible] పిల్లల్ని పెట్టుకుని ఎదురుచూస్తూ ఒక్కతే కూర్చుని వుంటుంది. తన కోసం [illegible] అతిగా ప్రేమిస్తున్నానంటూ ఎక్కువ బాధలు పెట్టే కంటే అమ్మ అనిపించేవిధంగా ప్రేమ పుట్టించింది. బట్టల కొట్టులోనో షావుకారు కొట్టులోనో అరువు పెరిగిందన్నమాటే'

మధుసూదనం ఇంటికి చేరేసరికి అనుకున్నట్టుగానే సుభద్రమ్మ గుమ్మం వారగా పిల్లల్ని పెట్టుకొని ఎదురు చూస్తూ కూచుని వుంది.

"ఇంత ఆలస్యంగా వచ్చారేం? కూర్చుందుకు చోటు దొరికిందా? సామాను లెక్క [illegible] జాగ్రత్తగా పెట్టారా?" ప్రశ్నలు వేసింది సుభద్రమ్మ.

మధుసూదనానికి ఇంట్లో తల్లి [illegible] అవినీతి మాటల్లోంచి ఆవిడను పెద్దగా అనుకుంటారు. అక్కడ కూడా ఆ మంచి మనిషి గురించి ఇలాంటి ప్రచారమే ఆమె చేసుకుంది. అన్నిటికీ ఈ లోకం చేసిన మహాపాపం పెనవేసుకుంటూ వుండటం"

"ఏం! మాట్లాడరేమండీ?"

"అంతా సవ్యంగానే జరిగాయి. ఏమండీ ఆలస్యమూ కాలేదు. కూచుందుకు చోటూ దొరికింది. సామాన్లన్నీ జాగ్రత్తగానే సర్దాను."

"వెళ్ళగానే ఉత్తరం రాయమని మరీ... మరీ.. చెప్పారా?"

మధుసూదనం నవ్వుకున్నాడు. తల వూపాడు.

"అబ్బ ఏమీ తోచటం లేదండి. ఇల్లంతా బోసిపోయినట్టుంది. ఆ కంటెంట చాయలకి పోవటానికి మనసు ఒప్పటంలేదు."

"వేలికి వేస్తే..."

ఒక ధనవంతుడూ ఉన్మాది అయిన వ్యక్తి వణికిపోతూ అర్జంటుగా సర్జన్ దగ్గరకి వచ్చి "డాక్టర్ - నేను తెలీకుండా ఒక గుర్రాన్ని మింగేశాను వెంటనే ఆపరేట్ చెయ్యండి" అని అడిగాడు.

'గుర్రం మింగటమేమిటి? అదెలా సాధ్యం?' అన్నాడు డాక్టర్.

కాని ఇతని సంగతి తెలిసిన ఒకవ్యక్తి - ఈయనకు ఉన్నట్టుండి ఒప్పించడం కష్టమని మత్తుమందు ఇచ్చి ఆపరేషన్ చేసినట్లు నటించి అవతలో గుర్రాన్ని పెట్టి ఇదుగో ఇలా చెయ్యకపోతే ప్రాణం తీసేయడం ఖాయమని అన్నాడు.

డాక్టర్ అలా చేసి 'ఇదుగో మీరు మింగిన గుర్రం' అన్నాడు ఉన్మాదితో.

ఉన్మాది పరకాయించి చూసి - 'కాదు - నేను మింగింది ఈ గుర్రం కాదు - తెల్ల గుర్రమండీ' అన్నాడు ఆ ఉన్మాది!!

"ఈ తలపు మృత్యువుతో సమానం. ఇదే మృత్యు రహస్యం" పెద్ద వేదాంతిలా అతను కళ్ళు మూసుకుని అన్నాడు

ఆమె నవ్వుతూ 'అవును' అంది.

మధుసూదనానికి జీవితంలో సుభద్రమ్మ పెద్ద అండ. మనసు ఉద్రేకపడినా, చిరాకు పడినా ఆమె మాటలు శాంతపరుస్తాయి. చల్లబరుస్తాయి. అమూల్యమయిన సలహాలు ఇవ్వగలదు. అమూల్యమయిన సలహాలను పాటించగలదు. సర్వసాధారణ మనిషి. ఆమె మాటలు తనలాంటివాళ్ళకే అర్థమవుతాయి. అందరికీ అర్థం కావు. కొందరికి కటువుగా కూడా వుంటాయి. ఆ మనిషిలో మంచి మబ్బులో పొద్దులాంటిది. కొంత కన్ను పొడుచుకుని చూస్తే పొడ కనబడొచ్చు. మనో నేత్రంతో లోతుగా పరిశీలిస్తే అతని మంచి తేటగా కనిపిస్తుంది. అమ్మ దృష్టిలో ఈమె జాలి పడదగిన మనిషి కాదు సమాన భావంతో ప్రేమించదగిన వ్యక్తి కాదు. ఈ సంబంధం గురించి నాన్న చెప్పినప్పుడు అమ్మ ఇదే మాట అంది."

"అన్నం తిందాం, లేవండి"

"నువ్వు ముందు కానియ్యి"

"ఒక్కతినీ తినలేనండీ"

"అదేమిటి"

"ఇంత పెద్ద ఇంట్లో ఒంటరిగా భోజనం అలవాటు పోతే నేనొక్కతినీ తినలేకపోతున్నాను."

"ఆ విషయం అలా వుంచి ఒక సంగతి చెప్పబోతున్నాను."

"ఏమిటండోయ్" అంది ఆశ్చర్యంగా సుభద్రమ్మ.

"ముందు అన్నం సంగతి చూడు. తింటూ చెబుతాను"

భోజనం దగ్గర మధుసూదనం ఉద్రేకంగా ఉపన్యాసం ప్రారంభించాడు. అతని మనసులో ఉన్నదంతా చెప్పేస్తున్నాడు. "రేపట్నించి కాఫీ మానెయ్యాలి" అన్నాడు.

"నేను ఎప్పుడూ తాగటం లేదుగా. ఎప్పుడో తాగేవాళ్ళం మీరూ. ఇప్పుడు లేదు"

"మనం కొంటున్న పాలల్లోనూ [illegible] ఇక రేపట్నించి కాఫీ మానెయ్యటానికి నిశ్చయం. పిల్లలకి గ్లాసులు తినిపించు. పిలయితే నువ్వూ తిను."

"ఒంటికి పడదండి"

"పోనీ మానెయ్యి"

"ఇప్పుడు మానక చేస్తున్నదేమిటి? అది నాకేగా."

"ఇక పోతే నా సంగతి" అతను తల వంచుకున్నాడు.

"అదే పెద్ద సమస్య" అంటూ సుభద్రమ్మ నవ్వేసింది.

మధుసూదనం కోపం నటిస్తూ "నేను కాఫీ మానలేనని నీ ఉద్దేశం కదూ? చూస్తావుగా"

"అయితే అన్నీ పాలు పనికొస్తాయి"

"దివ్యంగా"

"మజ్జిగ కలిపోయిందనుకో [illegible] మానేదాం"

'నెయ్యికూడా ఒక పీడ చాలు'

మధుసూదనం కాగితం కలం తెచ్చి ఎకౌంట్ చేస్తూ లెక్క వేశాడు. మొత్తం మీద డబ్బయి, ఎనభై రూపాయలు ఖర్చు తగ్గిపోతుంది. ప్రతి నెలా చెల్లు పెట్టేదానికంటే తెచ్చే పచారులే ఎక్కువగా ఉంటున్నాయి. ఇక ముందు నెలమొదట్లో సరుకులు తెచ్చి పడేసి చాల చిరాకగానూ మళ్ళీ కొట్టుకి పోకూడదు. అంతే. ఏమంటావు?"

జీవనగంగ

"ముందు అన్నం తినండి. ఒకవంక అన్నం తింటూ ఏవిటీ రాతలు"

"నువ్వు చెప్పేదేవిటి. అడ్డువడకు".

సుభద్రమ్మ తలమొత్తుకుని నవ్వుకుంది.

"ఇక వారానికోమారు తప్పించి ప్రతి రోజూ పిండివంటలు చెయ్యకూడదు"- సుభద్రమ్మ తలవూపింది.

"నాలుగు రోజులకి ఓ మూరు కూరలు తెస్తాను. అవి నాలుగురోజులూ జాగ్రత్తగా సరిపెట్టాలి".

"........................"

"నీకు వేళాకోళంగా వెక్కిరింతగా వుంది. నవ్వుతున్నావు."

"వింటున్నానండీ,"

"సరే... సరే... ఇకపోతే"... పాలకూరి ముక్కలోకి మెతుకులుపోయి ఉక్కిరిబిక్కిరి పోయాడు. తలమీద అరిచేత్తో చరుచుకుంటూ 'అబ్బ' సపాలం తిరిగిపోయింది" అనుకున్నాడు.

సుభద్రమ్మ మంచినీళ్లు అందిస్తూ "మాట్లాడకండి. కానిని మంచినీళ్ళు తాగండి. సద్దుకుపోతుంది" అంది.

భోజనం అయేవరకూ మధుసూదనం మాట్లాడితే ఒట్టు.

సుభద్రమ్మ ఎంగిళ్లుతీస్తూ "అన్నీ అనుకున్నట్టుగా జరుగుతాయి. మీరు తొందర పడకండి" అంది.

"తీరా అసలు రహస్యం తెలిసి తిరుగు ఇంటిలో పనక్కరాదుగదా అమ్మ".

"మీ ఆలోచన మరీ బాగుందండి అన్నగారు ఎలా నవ్వుచెప్పాలో అలాగే చేయుతారు."

"అదే ధైర్యంతో నేనూ వున్నాను".

"వివరంగా ఒకజాబు అత్తగారిపేర మీరు రాయండి. బాగుంటుంది."

"ఇది మంచి ఆలోచనే. అలాగే చేస్తాను"

"గదిలోకి నిద్రపోతున్న పిల్లల్ని చూస్తుంటే చిన్నతమ్ముడు జ్ఞాపకానికి వచ్చాడు. ముగ్గురూ కొద్ది భేదాలతో ఒకేలాగే వుంటారు. అందరిలోనూ తమ్ముడు పెద్ద. వాడి పెద్దరికంలో తాఇద్దరువుంటూండే వాళ్ళు. ఈ పిల్లలు పెద్దవాళ్ళయి విద్యాబుద్ధులు నేర్చుకుని కుటుంబమర్యాదని నిలబెట్టాలని అందరూ అనుకుంటారు. ప్రతి తల్లిదండ్రులూ అలాగే అనుకుంటారు. కొడుకుపుడితే వాళ్ళు పెద్దవాళ్ళయి దోసిళ్ళ కొద్ది సంపాదించి సుఖేస్తారని కలలు కనేవాళ్ళూ వుంటారు. తన మనసులో భావాలకి అనుగుణంగా వాళ్ళు పెరగాలని చూస్తారు. ఆ మూసలో వాళ్ళని పెంచుతారు. వాళ్ళు కొత్త అటూ ఇటూ మెదిలే పెద్దరికం చెలాయిస్తారు. ఆ పిల్లవాడు స్వతంత్రుడయితే, అతనికేవో భావాలు వుంటే అక్కడ తప్పకుండా సంఘర్షణ చెలరేగే అవకాశం వుంటుంది. సర్వసాధారణంగా పెద్దవాళ్ళ అభిప్రాయాలకి అనుగుణంగానే జరిగిపోతూంటాయి. పిల్లల అభిరుచులు తెలుసుకుని ఆ ప్రకారం వాళ్ళ జీవిత మార్గాన్ని నిర్ధారించటానికి తగినవ్యవధా లేదు. అవకాశాలూ లేవు. అంతా డబ్బు! డబ్బు!! ఏది చదువుతే ఎక్కువ సంపాదించవచ్చునో అనే తప్పించి మరో ఆలోచన లేదు. డబ్బు జీవితంలో చాలా ముఖ్యమయిందే. కాని జీవితమంతా డబ్బుకాదు. కాని అందరి ఆలోచనలు అంతే, అమ్మకిమటుకు ఈ డబ్బు ఆలోచన లేదు. ఆవిడ చిన్నతనంలో ఒక రూపాయి పెడితే ఒక చీర వచ్చేది. అన్నీ పొలంనించి వచ్చేవి. ధాన్యం మారకంతో అవసరాలు తెచ్చిపెట్టుకునేవారు. కాలం మారింది. అవిడ మారలేదు. డబ్బుపిచ్చి అవిడకి లేదు. అవిడకి తప్ప అందరికీ ఆ పిచ్చి ఉంది. అందుకనే బట్టలకొట్టువాడు అవిడ్ని పిచ్చేస్తాడు. మనిగటుకుని 'మంచి బట్టలు వచ్చాయమ్మా. పరికిణీగుడ్డలు, లాగుగుడ్డలు చాలారకాలు వచ్చాయి. చూసిపొండి' అని ఊరిస్తుంటాడు. పచారీకొట్టువాడు అరా వస్తువు చేతికి అమ్ముతూంటాడు. పాలవాడు నీళ్ళలో పాలుకలిపి పోస్తూంటాడు. పనిమనిషి కొళ్ళ పట్టుకొచ్చి పోతుంది. చిన్నప్పుడు "అమ్మని వదిలిపెట్టి ఒక్క నిముషం ఉండగలనా!" అనుకునేవాడు. ఇప్పుడు సంవత్సరాలు అవిడకు దూరంగా ఉండాలనుకుంటున్నాడు. ఆమెకు కాలంతో పని లేదు. తను కాలప్రవాహంలో కొట్టుకు పోతున్నాడు. అవిడభారంకూడా మోస్తూ పైకి తేలలేకపోతున్నాడు. అవిడ కా విషయం తెలియదు.

తలంపులన్నీ తెంచుకుని సుభద్రమ్మ చేతులు తుడుచుకుంటూ లోపలికి వచ్చింది.

మధుసూదనం కిటికీవార బయట చీకట్లోకి చూస్తూ కూర్చున్నాడు.

"అమ్మగురించి బెంగపెట్టుకున్నారా!"

మధుసూదనం ఇటువైపు తిరిగాడు.

"డబ్బు పాపిష్టి దంటాను" అన్నాడు.

"అది కృతఘ్నులు అనకోవల్సినమాట."

"కాకపోతే ఈ గొడవలన్నీ యేమిటి చెప్పు."

"అది మనలో ఉంది. డబ్బుని అనుకునేం లాభం."

"చెట్టుకింద బైరాగి సుఖంగా వుంటాడు."

(46-వ పేజీ చూడండి)



హరివంశము
ఊరిత శివశర్మ

బృందావన విహారపర్వం 9.

నందుడు ఇంటికి వచ్చేసరికి బాగా ప్రొద్దుపోయింది. గోవర్ధనగిరి దగ్గర మేత మలసిన పశువులు ఇంకా రాకపోతే, వాటిని వీరికి వారికి అప్పగించి, మాటాలంగచ్చి వుంటారని. ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటికి చేరేసరికి ఇల్లంతా శోభాయమానంగా వుంది. లోపలనుంచి ఒకటే నవ్వులు, ఒకటే కోలాహలాలు - వినిపిస్తున్నాయి. చాలా మంది ఆడవాళ్లు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. నందునికి లోపలకు పోవడమో, పోకపోవడమో, తేలలేదు. అంతలో ఇంటినుండి "అయ్యో! పాము" అన్నమాటలు వినిపించాయి. ఆ కంఠం రోహిణీదేవిది. నందుడు గాభరాపడిపోయాడు. "ఎక్కడ! తల్లీ! ఆ పాము!" అంటూ లోపలకు వచ్చాడు. అతడు లోపలకు రాగా స్త్రీలంతా లేచి నుంచున్నారు. రోహిణి నీలకు జడ వేస్తూ కూర్చుని వుంది. నందుని ఆమాటలు విని ఆవిడ పక్కన వున్నది అక్కడుంగల స్త్రీలు గొల్లుగా కలకలా నవ్వారు. ఆ నవ్వులలో యశోద నవ్వు కిలకిలా నందుని చెవులకు సోకింది. "నందయ్యా! పాము అంటే అంతభయమా అయ్యా! ఏమే! పిల్లా! ఎక్కడే ఆ పాము అన్నది" రోహిణి. నీల సిగ్గుపడింది. నీల శిరోజాలు నల్లగా దీర్ఘంగా, మున్నని నల్లత్రాచు పోలి, నలని కుమ్మొదలు దంపతులవలెవున్నాయి రోహిణీదేవి పాయలు తీసి జడ అల్లుతోంది. నందయ్యా! నీ కోడాలిని అడుగు" అన్నది, నందుడు నీలవంక చూస్తున్నవాడు చూస్తున్నట్టే నిలబడిపోయాడు "అమ్మగారూ! కుంభయ్యగారు దొరలు. మనకు వారి పిల్లను ఇస్తారంటారా? ఏమమ్మా! ధర్మదా! ఏమంటావు?" అన్నాడు. "ధర్మద ఏమి అంటే ఏమి లాభం! ఈ పిల్ల ఏమి అంటుందో అడుగు" అన్నది రోహిణి. "తల్లీ! మాతల్లిని అట్లా కల్లం చెయ్యకండమ్మా! పిల్ల పడిపోతుంది" అన్నది ధర్మద. అప్పటి దాకా అంతా నిలబడే వున్నారు. నందుడు వారిని చూచి "కూర్చోండి! కూర్చోండి" అన్నాడు. యశోదవంక కొంటెగా చూచి "మా ఇంటికి ధర్మద! నీవు వచ్చావని మా వదిన నాయందు మర్యాద చూపుతున్నది" అన్నాడు. అంత వయస్సులోను యశోద సిగ్గుపడింది. "మరదలు! మీ అన్నగారి మాటలు విన్నావా? చిన్నతనపుమాటలు" అంది యశోద. "అవును! అవును! నందయ్య చిన్నవాడూ నూ! నీవు పెద్దదానివని" అని "కూర్చోండి! కూర్చోండి" అన్నది రోహిణి ఇరుగు పొరుగు గోపికలు "మేము పోతాము" అన్నారు. యశోద "సరే" నంది. వారికి తాంబూలాలు ఇచ్చి పంపించింది. "రోహిణి తల్లీ! ఇవ్వాళ కొత్త ఆచారం వచ్చిందా" అన్నాడు నందుడు. "అవి మా పుట్టినింటివారు తెచ్చినవి లెండి" అంది యశోద. "అట్లాగా" అన్నాడు నందుడు. అంతా నవ్వుకున్నారు. కూర్చున్నారు. నీల నందుణ్ణి చూచి సిగ్గుపడింది. దానికి ఇక్కడ అంతా క్రొత్త వచ్చిన క్షణంలో మేనత్తతో ఏమి వున్నదో గాని, ఆ తర్వాత దానికి రోహిణీదేవితో చెడ లోకమైపోయింది. అదిన్నీ చాలి ఒక్క క్షణం వుండటంలేదు. "ఏమే! రోహిణీఅమ్మ

గారు ఎవరని! ఆమెను వదలడంలేదు నువ్వు!" అని గూడా ధర్మద అన్నది. 'నేను ఎవరిని నేనమ్మ! వదిన! రాగానే నేను ఎవరినో గ్రహించింది" అన్నది రోహిణి నందుడు రాగా ఆ పిల్ల సిగ్గుపడటం చూచి "ఏమే! మామగారిని చూడాలేమిటి! సిగ్గుపడు తున్నావు. నిన్న కొండ అలేవాళ్లమూచి వడు" అన్నది రోహిణి. నీల తన ముఖాన్ని రోహిణీదేవి ఒడిలో దాచుకుంది. "ఓసి! పిచ్చిపిల్లా! ఇంత సిగ్గయితే ఎట్లాగే! మా కృష్ణయ్యతండ్రి వస్తే అల్లరివాడు! కొంచెం గడుసుతనం నేర్చుకో" అన్నది రోహిణి. "మా చిన్నతల్లి మా ఊళ్లో! గడుసుతనం దాని దగ్గరవుంది" అన్నాడు నందుడు. "అవును! అవును! బృందావనంలో అంతా అదే చెప్పుకుంటున్నారు" అంది యశోద. "మా దారా! తల్లీ! తమ్ముడు రాగానే దీనికి గడుసుతనం వచ్చేసింది" అన్నాడు నందుడు. అంతా నవ్వుకున్నారు.

నందుడు: "ఇంతకీ ఆ కుంభయ్య ఏడీ? కన్పించ లేదు."

ధర్మద: ఆయనా! ఆయన ఆ గొడ్ల సావిట్లో మంచం వేసుకు పడుకున్నారు.

నందుడు: అయితే ధర్మద! మీ ఆయన ఎప్పటినుంచి ఇట్లా సావిట్లో నిద్రలు చేస్తున్నారు?

యశోద: మా వాడు కూడా గొడ్లవాడా!

ధర్మద: అని మేము అన్నామా?

"కాదు! కాదు!" అన్నాడు నందుడు. "ఆయన విదేహంలో ప్రసిద్ధిచెందిన కీలారాధిపతి. దొర. పరేగాని, మీవాణ్ణి లేపుకురా! నువ్వు వదులే! నేనే లేపుకువస్తాను" అంటూ నందుడు సావిడి వైపుకు బయలుదేరాడు.

కుంభుడు సావిట్లో మంచంమీద పండుకొని నిద్రపోతున్నాడు. నందుడు అతణ్ణి చూచాడు. ముఖం ఎంతో శాంతంగా వుంది. కాని అందులో విషాద రేఖలు కన్పిస్తున్నాయి. మనస్సులో కూడుకొనివున్న కష్టమో. దుఃఖమో, ఏదో, అతని ముఖంలో అప్పుడు కన్పిస్తోంది. అంతటి దొరకు, జీవితంలో కష్టం ఏమిటా అనుకున్నాడు నందుడు. తనకన్న కుంభుడు ఎంతో చిన్నవాడు. అప్పుడే అతని ముఖంలో ఈ రేఖలు ఏమిటా అనుకున్నాడు నందుడు. కుంభుడు గాఢ నిద్రలో వున్నాడు. ఎందుకు లేపటం అనుకున్నాడు నందుడు నందుడు తిరిగి ఇంటివైపుకు బయలుదేరాడు. అంతలో కుంభుడు నిద్రలో ఏదో కలవరిస్తున్నాడు: "ఆగండి! ఆగండి! మీ పొగరు అణచేవాడు పుట్టాడు" అంటున్నాడు ఆ నిద్రలో. నందునికి అది అర్థం కాలేదు. నందుడు అతణ్ణి లేపలేదు. ఇంట్లోకి వచ్చాడు. మంచం వాల్చుకు కూర్చున్నాడు. "ఒదినా! అన్నగారు అడివినుంచి వచ్చారు గదా! మంచి తీర్థం కావాలేమో అడిగావటమ్మా!" అన్నది ధర్మద. "అట్లా చెప్పు తల్లీ! ఈ గోపికలు. అది అప్పుడప్పుడు అన్నీ మరచిపోతూ వుంటుంది" అన్నాడు నందుడు. యశోదవంటి ఇంటిలోనికి వెళ్ళి ఇన్ని మజ్జిగ తెచ్చి ఇచ్చింది. నందుడు ఆ మజ్జిగ పుచ్చుకొని ధర్మద వంక చూచాడు. ఇట్లా అన్నాడు:

"తల్లీ! కుంభయ్య ఏదో కష్టంలో వున్నట్టు వున్నాడు. మేము వినవచ్చునా?"

ధర్మద: అన్నయ్యా! ఇప్పుడెందుకు ఆ సంగతులన్నీ. ఇది ఉత్సవసమయం. తర్వాత ఆయనే చెబుతారు. ఇంతకీ మా నీల అదృష్టం ఎట్లావున్నదో?

యశోద "అదేమిటే! ధర్మద! అట్లాఅంటావు!" అంది. ఆమె మాటలువిని అంతా ఆశ్చర్యపోయినారు. రోహిణి అన్నది: "ధర్మద! అదేం సంగతి చెప్పవే! కుంభయ్యకువచ్చిన ఆకష్టం ఏమిటో? మాకు ఆవిషయం ఇక్కడ వినాలనే అయిపోయినాయి. ఆకష్టం వినగలం". అంతలో నీలవంక చూచింది. ఆ పిల్ల ముఖం చెటుకుమంటే వ్వాడి, క్రిందపడి, ఎండకు కగిన వాజ మొగ్గవలెవాడిపోయింది. ఎవ్వరికీ ఏమీ అర్థంకాలేదు. అంతకష్టం ఏదో, అక్కడ వుండగా, పిల్ల,



అసలు ఇక్కడికి ఎలా రాగలిగారా ! అనుకున్నారు అంతా. ఇది ఏదో పెద్దపనే ననుకున్నాడు నందుడు.

"తల్లీ ! భర్మద ! మేము ఆకష్టం ఏమిటో వినరాదా! మాటలకు ఆమాత్రం స్వతంత్రం లేదా! తీర్చటం మాచేత నవుతుందేమో చూస్తాము" అన్నాడు నందుడు.

భర్మద: అన్నయ్యా! అది వారికి చెప్పవలసిన విషయం. పైగా మగవాళ్లు మాట్లాడుకోవలసినది.

నందుడు : సరే! నువ్వు అట్లా అంటే. నేను ఇక మాట్లాడను.

నీలా హిడింబి భుజములమీద తలవాల్చి వెక్కి వెక్కి ఏడుస్తున్నది. "అమ్మా! ఊరుకో! నా తల్లి కాదూ! మా నాన్నమూర్తే కేలు చేస్తారు" అన్నది భర్మద,

అక్కడ ఎవరుగాని కుంభుణ్ణి గమనించినట్టు చూడలేదు. నందుడు పిలిరాగానే కుంభునికి మెలకువచ్చింది. అతడు లేచాడు. అప్పటికే నందుడు వావిడిపాటవోయినాడు. ఎందుకు పిలిచి అపడం అని కుంభుడే లేచివచ్చాడు, గాగా ఇంటిలో ఈ సంభాషణ జరుగుతున్నది. అంతా విన్నాడు కుంభుడు. నీల విద్యుదం చూచాడు. అతనికుండె బరువై పోయినది. జనకునకు పితృకంటిని ఈ కూతురు తనకు. అది కంటనీరు పెట్టగా, అతనికి దుఃఖం పొరలుకువచ్చింది. అర్రున్నాడు. తనకు ఒకకష్టంరాగా, ఆకష్టం తీరడానికి తాను ఈ కూతురును పణంగా ఒడ్డి, జూదం ఆడుతున్నాడు. జనకునకు, తనకు వారిః ఏమిటనుకున్నాడు కుంభుడు "తల్లి ఎవ్వరు! మా నాన్నమూర్తే కేలుచేస్తారు" అని భర్మద అన్న మాటలు అతని హృదయంలో అతిమర్మమైనస్థానంలో తగిలాయి సీగురుతల్లి లేదు. ఆ నాన్న మనుష్యకాడు. ఆ నీతకుగూడా మనుష్యుఅయిన తల్లి వుంటే, భర్మద అన్నమాటకే అర్థం వుండేదనా! ఈ ఆలోచనలతో కుంభుడు లోపలకు వచ్చాడు. లోపల ఎవరితలో మనలలో మార్పు డి, అతనిరాక ను ఎవ్వరూ గమనించలేదు. "బావగారూ ! మీ వూరిలో నిటికేగాక, మీకే గాలిలో ఎగిరే కొన్ని పోయదుమూరు లక్షణాలు వున్నట్లు వున్నాయండీ!" అన్నాడు. అప్పుడు అంతా గమనించారు. భర్మద నాలుక కొరుక్కున్నది. "ఓరి నీ! మనం అనుకున్నమాట విన్నారు గావుల్ను" అంది యశోదతో. "ఏమోయి! కుంభయ్యా! పెద్దవాడివైనావు. పెద్ద మాటలు మాట్లాడుతున్నావు. సరేలే! రా! ఇట్లా కూర్చో" అన్నాడు నందుడు. ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. కుంభుడు బావగారి ప్రక్కగా మంచంమీద కూర్చున్నాడు. రోహిణి అన్నది: "కుంభయ్యా! నేను అడక్కూడదు. కాని పెద్దదాన్ని ధైర్యం చేస్తున్నాను. ఏమిటి అసలు విషయం". "ఏమి విషయం" అన్నాడు కుంభుడు. "కుంభా! నీవు ఏదో కష్టంలో వున్నావు. రాత్రిలో నీవు నిద్రపోకుండా వుండగా చూచాను నీ ముఖంలో ఆకష్టం అంతా మూర్తీభవించినట్లు కన్పించింది. మేము వినకూడదా!" అన్నాడు

హరివంశం

నందుడు. "బావా! చెప్పవలసింది ఏమంటారా?" అన్నాడు కుంభుడు. "తప్పదు" అంది రోహిణి. "తల్లి! అంతే నంటారా" అన్నాడు కుంభుడు. సప్తవృషభముల వృత్తాంతం వారికి వినిపించాడు. అప్పటికి ప్రొద్దుకూకుతోంది. గోపకులు గోవులను తోలుకువస్తున్నారు. యశోద అక్కడవున్న అందరిని మరిచిపోయి వీధిగుమ్మందాకా వెళ్లి అక్కడ నుంచుంది. నందుడు ఆమెవంక సాదరంగా చూశాడు. ఆమె వెనుక నీల వెళ్లింది. రోహిణికి నవ్వువచ్చింది. "ఇదుగో! పిల్లా! ఆ తల్లితోటే నాకు తెగతెంపులుగా వున్నాడు. ఇక నువ్వు కూడా ఒక్క రైతు తోడైతే, ఇక చెప్పాలా!" అంది. "అంత భాగ్యం నాకు వుండవద్దు తల్లీ!" అంది ధర్మద. కుంభుడు చిన్నముఖం చేసుకున్నాడు. రోహిణి అన్నది: "ధర్మ! నువ్వు మాట్లాడుతున్నది మిధిలలోనా! బృందావనంలోనా! బృందావనంలో ఎవ్వరూ ఇట్లా మాట్లాడరు. ఒకప్పుడు మిథిలలోకూడా ఇట్లా మాట్లాడేవారుకాదు. అది త్రేతాయుగంనాటి సంగతి అనుకో! ఇది ద్వాపరం. మిథిలా మాహాత్మ్యం బృందావనంలో వెలిసింది."

ఆ మాటలు ఆ దంపతులకు అర్థమైనాయి కాలేదు. నందుడు: "తల్లీ! తల్లీ! మాట ఇచ్చేశాను. సరే! [illegible] మనస్సు మాకు తెలిసినట్లు మరి ఒకరికి తెలియదు" అన్నాడు. కుంభుడుకు ఏదో అర్థమైంది. ధర్మదకు ఏదో అర్థమైంది. వారి హృదయాలలో బరువు తగ్గినట్లువుంది. అంతలో వేణువు మ్రోగింది. ఆ నాదంవిని తన్మయులు కాని వారెవ్వరు? కుంభుడు అనుకున్నాడు: "మా యశోద గుండెలో ఎప్పుడూ ఈ నాదం మ్రోగుతూ వుంటుంది." ధర్మద అనుకున్నది: "నీల అందంలో వేణువులు మ్రోగుతున్నాయి"

రామకృష్ణులు వచ్చే వేళకు ఇల్లుకు ఇల్లు వాకిట్లో నుంచున్నారు. ఎందుకో శ్రీధాముడు తెలపోయినాడు. రామకృష్ణులు రోజూ గోలచేసుకుంటూ వచ్చేవాళ్లు. ఈ రోజున గోలలేదు. పరమగంభీరమైన ముద్రలుతాల్చి వస్తున్నారు. అందులో ఇంకా రౌద్రభావాలు కన్పిస్తున్నాయి. అదియేమా అనుకుంది యశోద. రోహిణి వారిని చూచింది. నందుని వంక చూచింది. వారికి ఏదో జరిగిందన్న సంగతి ఒక్కటే అర్థమైంది. కుంభునకు, ధర్మదకు ఇదియేమీ అర్థం కాలేదు. రామకృష్ణులు పశువులను తోలుకొని దొడ్డిలోనికి పోతున్నారు. నందుగూడా పోబోయినాడు కాని ఆగాడు. రోహిణి "ఒరే! కుంభయ్యగారి అబ్బాయి! ఇట్లా రారా!" అంది. వాడికి రామకృష్ణులతో పోవడమో, పోకపోవడమో తెలియక, అటు పోలేక, ఇటు రాలేక, ఊగిపోతున్నాడు. వాని వాలకము చూడగా కృష్ణునకు నవ్వువచ్చింది. నవ్వాడు. అప్పుడు అందరు నవ్వారు. "రోహిణీ అమ్మగారు! వాడిపేరు శ్రీధామయ్య" అన్నాడు కృష్ణుడు. "నీపేరు వరంధామయ్య" అన్నాడు శ్రీధాముడు. అంతా తిరిగి నవ్వుకున్నారు. "అః! పిల్ల కొంచెం కూతపట్టిందే" అన్నది రోహిణి. "వాడు పిల్లేమిటండోయ్! కొంచెం పొట్టిగావున్నాడనా!" అన్నాడు కృష్ణుడు.

మళ్లీ అంతా నవ్వులకు దిగారు. పశువులు కొట్టాకి వెళ్లాయి. రామకృష్ణులు గదిలోకి వెళ్లారు. శ్రీధాముడు అందరితోను ఇంట్లోకి వచ్చాడు. వాడికి ఇంకా మహా పరవశంగా వుంది. ఏదో పరమమైన ఆనందాన్ని అనుభవిస్తున్నట్లు వున్నాడు వాడు. ఏదో మహాభాగ్యాన్ని దర్శించిన వానిలాగా విస్మయంలో పడివున్నాడు వాడు. రోహిణి అడిగింది. "ఏమిరా! శ్రీధామా! ఏమిటి? భాండీరందగ్గర ఇవ్వాళ ఏమిజరిగిందిరా?"

శ్రీధాముడు: "నీకు ఎట్లా తెలుసు" అని ఆశ్చర్యపోయాడు. "అయితే ఏదో జరిగిందన్నమాటే! చెప్పు ఏమి జరిగిందో!" అని అడిగింది రోహిణి. అక్కడ వున్న అందరూకూడా ఆ జరిగినదానిని వినాలన్న కుతూహలం చూపించారు. "శ్రీధామా! ఏమి జరిగిందో చెప్పు" అన్నాడు కుంభుడు. శ్రీధాముడు: "ఏమి జరిగిందా! కన్నయ్యా, బలరామయ్యా కలిసి, ఒక రాక్షసుణ్ణి చంపారు. అబ్బా! వాడు ఏమిరాక్షసుడు! నేను ఎప్పుడూ చూడలేదు. నాకు నిజంగా భయం వేసింది. వాళ్లే లేకపోతే ఏమయ్యేవాడినో!"

యశోదకు మూర్ఛవచ్చినంత పని అయింది. "శ్రీధామా! వాడు ఏమిరాక్షసుడురా! ఎట్లావున్నాడు! మా పిల్లలకు ఏమీ అపకారం చెయ్యలేదు కద!" అన్నది.

నందుడు: బాగుంది వరుస! పిల్లలు రాక్షసుణ్ణి చంపారంటుంటే, అపచారం చేశాడా అంటావేమిటే? ఒరే! శ్రీధామా! నువ్వు వెళ్లి బావవాళ్లతో ఆడుకో! తర్వాత చెబుదువుగాని

కుంభునకు ధర్మదకు ఇది విచిత్రమనిపించింది. తాము వచ్చిన వేళ మంచిదైంది. లేకపోతే ఎంతమాట అన్నా వచ్చేది అనుకున్నారు. రాక్షసవధవృత్తాంతాన్ని శ్రీధాముణ్ణి అడిగి తెలుసుకుందామనుకున్నారుగాని, నందగోపుడే అడ్డంటుంటే, అడగడం భావ్యం కాదనుకున్నారు.

నీల కోరుకోలేదు. శ్రీధాముడు అట్లా బయటికి వెళ్లగానే, తనూ బయటికెళ్లింది. శ్రీధాముణ్ణి ఆపి "ఒరే! అన్నయ్యా! అక్కడ ఏమిజరిగిందో నాకు చెప్పు" అని మారాముచేసింది. నీల బయటికి పోవడం చూచి రోహిణి నవ్వింది. "ఏమమ్మోయి! ధర్మద! మీ నీల జాగ్రత! మావాడు వట్టి అల్లరివాడు చెవుల్లో ఎవరినన్నా అనగు. చెబుతారు" అంది. అంతా నవ్వుకున్నారు.

శ్రీధాముడు నీలకు చెబుతున్నాడు: నీలా! వీళ్లు అతి విచిత్రమైన వాళ్లే అసలు మనుష్యులేనా అనిపిస్తుంది. అంతా ఆడుకుంటూనే ఉన్నాము. బావను, నాకూ పోటీ. అదిఏదో ఆట. హరిణప్లుతంట. లేడిలాగా చెంగు చెంగున దూకుతూ పరుగు పెట్టడం. ఇద్దరేసి, ఇద్దరేసి చొప్పున అట్లా పోటీపడి పరుగు పెట్టాలి. ఎవరు గెలిచే వాళ్లు, ఆ ఓడిపోయినవాళ్ల భుజాలమీద ఎక్కి సవ్వారీ చెయ్యాలి. ఎన్నింటికి కొంటెగురులు వున్నాయనుకో! బావ నామీద సవ్వారీ చేశాడనుకో!

నీల—సవ్వారిసంగతి ఎలాగైతే! అసలుసంగతి చెప్పు.

శ్రీధాముడు— అంతా ఆడుకుంటున్నామా! మాలోకి ఎట్లా వచ్చాడో, ఒక పిల్లవాడు వచ్చాడే. వాడుకూడా ఆటలో చేరాడు. అంతా వాణ్ణి అక్కడివాడే అనుకున్నారు. వాడికీన్నీ, బలరాముడు బావకీన్నీ, పోటీ బలరాముడు బావ గెలిచాడు. వాడి భుజాలమీద సవ్వారి చెయ్యాలన్నమాట! ఆ బావ వాడి భుజాలమీద ఎక్కాడు. వాడు మామూలుగా పరుగు పెడుతున్నట్టే పెట్టి, అంతట్లో రాక్షస రూపం ధరించి, బలరామయ్యబావతో సహా ఆకాశంలోకి ఎగిరి పోయాడు. అంతే! వాడిరూపం చూస్తే నాకు భయం వేసింది. మూర్ఛవచ్చినంతపని అయింది. అప్పుడు బావ వచ్చి, నా భుజం తట్టి, బలరామయ్యకు సహాయం వెళ్ళాడు.

నీల— వాడు బలరామయ్యను వదిలి, బావదగ్గరకు వచ్చాడా ఏమిట్రా!". నీల భయపడిపోయింది. అంతలో రామకృష్ణులు గొడ్డిలో పశువులనుకట్టి ఇంట్లోకి వస్తున్నారు. నీల అటుచూచి "ఒరే! బావావాళ్లూ వస్తున్నారు" అంటూ పరుగుపరుగున ఇంట్లోకి పరుగు పెట్టింది. రామకృష్ణులు శ్రీధాముని దగ్గరకు వచ్చారు. "ఏంరా! ఏమిరా! ఆ అమ్మాయి, దూసినబాణంలాగా పరుగు పెట్టింది" అన్నాడు కృష్ణుడు. నీలతోపాటు పరుగువరాగా రోహిణి, యశోద, రామకృష్ణులు ఇంట్లోకి వస్తున్నారని తెలుసుకొని గుమ్మంలోకి వచ్చారు. కృష్ణునిమాట వారి చెవులపడ్డది. వారు నవ్వుకున్నారు. "అదా! అది విద్యుల్లత్కా నాయనా! నీలా అమ్మవారు" అన్నది రోహిణి. "ఏమిటీ?" అన్నట్లు కృష్ణుడు రోహిణీదేవివంక చూచాడు. "తర్వాత చెబుతాములే! తండ్రీ!" అన్నది యశోద.

కుంభునికి ఏమీ అర్థం కావడంలేదు. భాండీరం ఏమిటి? అక్కడ ఏదో జరగడం ఏమిటి? ఈ ఇంట్లో అంతా విచిత్రంగా వుంది. ఏదో ఘోరం జరిగింది. కాని అంతా నిశ్చింతగా వుంటున్నారు. తనుకూడా అట్లావుంటే బాగుండును. అది లేదు. నందగోపుడు ఊళ్లోకి వెళ్లాడు. తన్నుకూడా రమ్మన్నాడు గాని కుంభుడు పోలేదు. ఆడవాళ్లు ఇంట్లో వంటపనులలో వున్నారు. రామకృష్ణులు పాలు పితకడానికి వెళ్లారు. శ్రీధాముడు వారిని వదిలి వుండటంలేదు. ఆ కుఱ్ఱవాళ్ళు ఇప్పుడు తన్ను చూచి కొంచెం సిగ్గుపడుతున్నారు. శ్రీకృష్ణుడు తన్ను చూచి అహోవినంగా నవ్వుతాడు. నీ హృదయంలో వున్న రహస్యం నాకు తెలిసిపోయిందిలే అన్నట్లు వుంటుంది ఆ నవ్వు. ఆ నవ్వు కనగా, తనకు ఏదో శాంతి లభించినట్లు వుంది. అంతలో ధర్మద వచ్చింది. "స్వామి! ఏమి జరిగిందో విన్నారా!" అన్నది. "అంతా విన్నదే నేను విన్నాను" అన్నాడు కుంభుడు. నీల చెప్పగా, ఏదో ఎక్కువ తెలుసుకున్నాననుకున్న ఆమెకు, ఇప్పుడు ఆలోచించుకోగా, అంతాలో అందరికీ తెలిసినదానికన్న ఎక్కువ విశేషం ఏమీ లేదని తెలిసివచ్చింది. ధర్మద సిగ్గుపడింది, ఇంటిలోకి వెళ్లింది. ఇంతలో నందుడు వచ్చాడు. కుంభుని ప్రక్కగా మంచం వాల్చుకు కూర్చున్నాడు. "ఏంబావా! ఇవ్వాళ కుఱ్ఱవాళ్లు ఒక రాక్షసుణ్ణి చంపారు. అడవిలో ఎక్కడో వాడి కళేబరం ముక్కలు ముక్కలయి పడి వుంది. కొంతమంది గోపకులు చూచారు. ఇప్పుడు కొండంతో అటు పోతున్నది. ఆ రాక్షసుని అవయవాలు మహాలంబంగా వున్నాయట. ఇక ఏ నక్కలో వాటిని పీక్కుతింటాయి" అన్నాడు.

అంతకన్నా అప్పటికి నందునికి కూడా ఏమీ తెలియలేదు.

భోజనాలవేళ రోహిణి రామకృష్ణులను రాక్షసవధవృత్తాంతాన్ని గురించి ప్రశ్నించింది. కృష్ణుడు సూక్ష్మంగా జరిగిన వృత్తాంతం చెప్పాడు: "అమ్మగారు! మేము ఆడుకుంటున్నాము. ఆ రాక్షసుడు కామరూపుడు. మన గోపకులలాగానే వేషం ధరించుకొని వచ్చాడు. ఎవరో మనవాడే అనుకున్నాము. ఆటలలో రాముడితో ఓడిపోయాడు. హరిణప్లుతం తెలుసుగా! రాముడు వాడి భుజాలమీద ఎక్కాడు. కాని గడిదగ్గర ఆగలేదు. ఇంకా పరుగు పెడుతున్నాడు. అప్పుడు రాముడికి వాడిమీద అనుమానం వేసింది. అంతలో వాడు అసలురూపం ధరించి, ఆకాశంలోకి ఎగిరాడు. వాడికి రామయ్యసంగతి ఏమి తెలుసు. తేలికగా వుంటాడనే అనుకున్నాడు. బలం వుండదను. మన రామయ్య వాణ్ణి గుద్దుతో చంపాడు. మన బృందావనానికి ఇంకో పీడ వదిలింది."

అది విని కుంభునికుటుంబం ఆశ్చర్యపోయింది. "తండ్రీ! వాడు మహాబలంగా వున్నాడంటున్నారుగదా" అన్నాడు నందుడు. "అవును! అవును! వాడు మహాబలుడే! ప్రలంబుడు" అన్నాడు కృష్ణుడు.

బలరాముడు ఆ రాక్షసుణ్ణి చంపడం ఏమిటని నీలకు కష్టం వేసింది. ఏ రాక్షసుణ్ణి చంపినా తనబావ చంపాలి. ఇంతకీ ఈ బలరామయ్య ఎవరు రాక్షసులను చంపడానికి! అయినా ఇక్కడ అంతా రాక్షసులను చంపుతూ వుంటారుగామాలన్న అనుకుంది. మరి


★ హరివంశం ★

లలో కృష్ణబాలకుల ఈ ఇద్దరిలో ఎవరు ఓంచుతారు! నీల మనస్సులో భయపడింది. తాను బాలను ప్రేమిస్తున్నది. ఇక్కడ బాలకన్నా బలవంతులయిన వాళ్ళు వున్నారు. అప్పుడే యౌవనం ఆవిర్భవిస్తున్న దాని మనస్సు వ్యాకులత అగ్గలమైంది. భోజనమై అంతా తాంబూలాలు సేవిస్తున్నారు. శ్రీధాముడు వారిదగ్గర కూర్చున్నాడు. వాడు వస్తే బాగుండును! సంగతులు ఇంకా తెలుసుకోవచ్చు. నీలకు ఏమి చెయ్యాలో తోచలేదు. తల్లిని చూచి నీల అన్నదిః రహస్యంగా చెవిలో అన్నది: 'అమ్మా! శ్రీధాముణ్ణి ఒకసారి ఇట్లా రమ్మనవే!". ధర్మదకు నవ్వు వచ్చింది. "నువ్వే పిలు! వస్తాడు" అంది ధర్మద. "ఏమిటే! తల్లీ కూతుళ్ళు గుసగుసలు పోతున్నారు" అంది రోహిణి "ఏమి తల్లీ! నీకు ఏమి కావాలి" అంది యశోద. "ఏమి కావాలా! దానికి ఇప్పుడు మొగుడు కావాలి. వాడు వాకిట్లో వున్నాడు. వాణ్ణి పిలు" అంది రోహిణి. నీల సిగ్గుపడింది. తల వంచుకుంది. రోహిణివంక దొంగచూపులు చూస్తూ, కిసుక్కున నవ్వింది. "అదీ! పిచ్చికానా" అంది రోహిణి. అంతా నవ్వుకున్నారు.

ఇంతలో ఊరిలోని గోపకులు వచ్చారు. శరత్తులో వెన్నెల విచ్చు పువ్వులాగా కాస్తోంది. రామకృష్ణులు వస్తే యమునమీదకు పోయి అక్కడ నృత్యాలు పాడుకోవచ్చు. లేదా గోవర్ధనగిరి వద్దకు పోయి ఉత్సవంలో వలె అభినయములు చేయవచ్చు. వచ్చిన వారిని నందుడు సమాదరించాడు. "కూర్చోండి, రాజపుత్రులు గారు" అన్నాడు. ప్రలంబాసురవధోదంతం పూర్తిగా ఆయనకు తెలియదు. ఆకాశంలో మేఘాలు వెన్నెలలు పోసుకొని, సముద్రంలోని నురుగులవలె తరంగాలను తలపిస్తూ, కనుకచూపులేని ప్రయాణం సాగిస్తున్నాయి. మేఘమయమైన ఆకాశాన్ని వదిలిపెట్టి, శరదుల విడివడిన ఆకాశంలో, అరకొరనులైన ఆకాశంలో, చరమ జిహాష్ఠుడు, రాగి, సాధుకులంలో ప్రకాశించినట్లు పూర్ణిమా చంద్రుడు అఖండమండలుడై ప్రకాశిస్తున్నాడు. గాలులు మెల్లగా, చల్లనికి ఆనందంగా, చల్లగా వీస్తున్నాయి. రామకృష్ణులను యమునకై తరలను మనస్సు ఒగ్గతోంది.

గోపకులు రాగానే వారిద్దరు లేచారు. రామునికి వెంటపెట్టుకు పోవలసిన పెద్ద సంబారాలేమీ లేవు కృష్ణుడు వేణువు వుంటేనే గాని కదలడు. తక్కిన గోపకులు కూడా గోపవేణువులు పుచ్చుకు వచ్చారు. కృష్ణుడు, ఇంట్లోకి వెళ్ళి వేణువు తెచ్చుకుంటున్నాడు అక్కడి నీల కన్పించగా చిక్కంగోరును అదటున ఊరి దానివంక ఝల్లుమనిపించాడు. "తండ్రీ! ఆ రోమి అల్లరి దానివంక కూడా ఇప్పుడు నువ్వు చూడాలని వేళ తెలిసిందా!" అంది రోహిణి. "రోహిణీ అమ్మగారూ! ఇది నా మేనమామ కూతురు. దానికి నేను మేనత్తకుమారుడను. మాగోల మీకెందుకు" అన్నాడు కృష్ణుడు. కాళ్ళగజ్జలు మ్రోగిస్తున్నట్లు నవ్వారు "ఇట్లాగుచే! పిచ్చి తండ్రీ! ఈసారి దానివంక చూడు చెబుతాను; అది నీ మేనమామకూతురో నీవు దాని మేనత్తకుమారుడవో తేలుస్తాను. చిన్నపిలను చేసి ఆడిద్దామనుకున్నావు గావును. పద పద! ఆ యమున నీకోసం ఎదురుచూస్తున్నది' అన్నది తిరిగి. అంతా ముసిముసి నవ్వుకున్నారు. వాకిట్లో వారికి ఈ నవ్వులు అర్థంకాలేదు. కృష్ణుడు నవ్వుకుంటూ వాకిట్లోకి వచ్చాడు. వెనుకనుంచి రోహిణీ కూడ వచ్చింది. "సుంభగాత్రి! మీ పిల్లను నువ్వు జాగ్రత్తగా చూచుకోవాలి, మావాడు నట్టిదొంగ. మీ పిల్లను మీకు దక్కనీయడు సుమా!" అంది. "తల్లీ! అంతకంటే మాకు కావలసినది ఏమిటి!" అన్నాడు సుంభుడు. "అందుకే నటయ్యా! ఆ పిల్లను దీర్ఘకుల్లను చేశావు" అన్నది ఆవిడ "తల్లీ! తల్లీ!" అన్నాడు నందుడు. తర్వాత ఎవరూ మాట్లాడలేదు.

కృష్ణుడు మురళిని చేతి చూసుకుంటూ నిలబడినాడు. ఆ ధ్వనులు విని ఆవులు అంభారవాలు చేశాయి. ఆకాశంలో నక్షత్రాలు, నిద్రపోదా మనుకుంటున్నవి, ఆ ధ్వనులను విని, కనులు తెరచినట్లు ప్రకాశించాయి. చంద్రుడు శ్రోత్రపానముగా నిలిచాడు. మేఘాలు శ్వేతవర్ణాభిరాములైన దేవకన్యలను పోలి సుందరనాట్యవిన్యాసాలను ప్రదర్శించాయి "శ్రీధామా! నువ్వు కూడా వస్తావుటరా?" అన్నాడు కృష్ణుడు, వాడు సంతోషంతో లేవబోయినాడు గాని, అక్కడనే వున్న రోహిణి 'కృష్ణయ్యా! వాడు అబ్బాకొరి. సగంలో వాణ్ణి ఇంటిలో పెట్టి పోనా సంచేశావు. ఈ రాత్రియైనా కొంచెం విశ్రాంతి తీసుకోని. కపటమంచి ఎటూగూ ఉన్నవాలేనాయెను!" అంది. "అమ్మా! అట్లాగే" అన్నాడు కృష్ణుడు. ఆ కృష్ణుడు బలరాము



ద్వితీయుడై బయలుదేరుతూ వుండగా, తక్కిన గోపకులుకూడా లేచారు. అందులో కొందర్ని చూసి, నంగుడు "మీరు గన్నా కొంచెం ఆగండ్రా! రేపటి ఉత్సవాలసంగతి మాట్లాడుకుందాము" అన్నాడు. వారు ఆగారు. రామకృష్ణులు తక్కిన గోపకులతో బయలుదేరి వెళ్ళిపోయారు.

అప్పుడు నంగుడు అడిగాడు: "ఏమ్రా! ఇవ్వాళ్ళ భాండీరం దగ్గర ఏమి జరిగింది? సరిగ్గా చెప్పండ్రా! ఇందాకా అట్లా అన్నానుగాని, మీరంతా పనులలో వున్నారని మాట్లాడకుండా వచ్చేశాను."

"మీకు తెలియనట్టు! కృష్ణయ్య చెప్పలా?"

"మా కృష్ణయ్య సరిగ్గా చెబుతాడు! ఏదో చెప్పాడు. అర్థ కునుగా."

"అయితే వినండి" అని ఆ గోపకులలో ఒకడు ఇట్లా చెప్పాడు: మేమంతా భాండీరందగ్గర ఆడుకుంటున్నాము. బలరామయ్య యేమో మాకు యుద్ధాలు అభ్యాసం నేర్పుతున్నాడు. కోడెలు గుర్రాలు అనుకొని, భాండీరం కోట అనుకొని కోటలు ఎక్కడం నేర్పుతున్నాడు. మేము కొంతసేపు ఆ కోడెలు పట్టుకొని ఉపాయాలు యోగాలుకూడాను రామయ్య కేకలు వేశాడు: "ఒరే! యుద్ధం అభ్యాసం నేర్పుతుంటే, ఉపాయాల లాగుతారేమ్రా" అన్నాడు. విసుక్కున్నాడు. కృష్ణయ్యకు కోపం వస్తే సహించవచ్చుగాని, రామయ్య సంగతి తెలుసుగా! నడుములు విరగ్గొట్టేస్తాడు. అందుచేత మేము పిచ్చి ఆటలు కాని యుద్ధాల్లో పడ్డాము. రాళ్ళు విసరడం ఎట్లాగో కొంతసేపు నేర్పాడు. కొంతసేపు శరీరం వ్యాయామం చేయించాడు. కొంతసేపు యుద్ధంలో బహుపద్ధతులు శిక్షించాడు. మేమంత సింహాల్లాగా విక్రమించి రెండు సైన్యాలుగా చీలి బహుకాలంగా యుద్ధాలు చేశాము. రామయ్యయేమో నాగలిపుచ్చుకొని మమ్మల్ని అందర్నీ తనమీదకు రమ్మన్నాడు. రామయ్య చేతిలో నాగలి నాగలా! అది విష్ణువు చేతిలో చక్రం! ఇంతలో కృష్ణయ్య, శ్రీదామయ్యను వెంటబెట్టుకు వచ్చాడు మేము యుద్ధాలు చేస్తూవుంటే చూస్తూ కూర్చున్నాడు. ఎంతసేపని ఆ యుద్ధాలు. మాకు విసుగు పుట్టుకొంది. కాని రామయ్య వదలడు. కృష్ణయ్యను చూచి "కృష్ణా! వీళ్ళ పశువులనుకూడ నీవు మళ్ళేస్తూవుండు. కుంభయ్యగారి అబ్బాయినికూడా తోడు తీసుకు వెళ్ళు." అన్నాడు. కృష్ణయ్య సరేనన్నాడు. కృష్ణయ్య తిరిగి వచ్చినా యుద్ధాలు సాగుతూనేవున్నాయి. "రామా! ఎంతసేపు ఈ యుద్ధాలు. కొంచెం విశ్రాంతి తీసుకోనీ. తర్వాత ఆడుకుందాం" అన్నాడు. రామయ్య అప్పుడు తగ్గాడు కొంచెంసేపు అంతా విశ్రాంతి తీసుకున్నాం. ఆ తర్వాత కృష్ణయ్య హారిణప్లుతం ఆడదామన్నాడు. రామయ్య అట్లాగేనన్నాడు. ఇంతలో ఒక గోపకుడు వచ్చాడండీ! వాడు అచ్చు మా అందరిలాగానే వున్నాడు. వాడు రాక్షసుడని ఎట్లా అనుకుంటాము? వాడికూడా మా అందరికిమల్లేనే వన్యపుష్పాలు ధరించివున్నాడు తళ్ళు, గిలుగులు, పలుపులు, గోపవేణువు, పర్ణవాద్యం—అన్నీ వున్నాయి వాడిదగ్గర. అసలు వాడు అంతకు ఎంతో ముందే వచ్చి దొంగచాటుగా, మా ఆటలన్నీ చూస్తూ దాగుకొని వుండివుంటాడు. కృష్ణయ్య తర్వాత ఆమాట అన్నాడు. ఆ సంగతి మాకు ఎట్లా తెలుస్తుంది. ఇంతకీ వాడికి ఆ గోపాల ఆయువు మూడింది. లేకపోతే కృష్ణయ్య, రామయ్య, అంటూ వున్నచోటికి ఎందుకు వస్తాడు. వాడు రాగానే, ఏ ప్రక్క మందలించో వచ్చాడను కున్నాము ఆటలలోకి ఆహ్వానం చేరమ్మన్నాము"

ఇంకో గోపకుడు: అదే తప్పిపోయింది నందయ్యగారూ! అసలు ఒక్క సంగతి. మేము మాచికూడా పట్టించుకోలేదు. వాడు వచ్చినదగ్గరనుంచి కృష్ణయ్యనూ, రామయ్యనూ ఓరకంట కోపంచూపులు చూడటం; కృష్ణయ్యను చూచి ఏదో వెతుకుతున్నట్లు నటించడం; రామయ్యవంక వూరికే కసిగా చూడటం; కృష్ణయ్య దగ్గరకువస్తే, ఒళ్ళు చెమటలు పట్టినంతపని కావడం;

ఇంట్లో అంతా వచ్చి వాకిట్లో కూర్చుని ప్రలంబ వధోదంతం వింటున్నారు. కథ వింటున్నకొద్దీ కుంభునికి ఆశ్చర్యం వేస్తున్నా; మనస్సుకు ఊరట కల్గుతున్నది. ధర్మద కళ్ళు అప్పగించి చెవులు అప్పగించి కథ వింటున్నది. నీలసంగతి చెప్పనే అక్కరలేదు. దానికి ఒళ్ళంతా చెవులే అయిపోయినాయి. వారిని చూసంగా గోహిణికి నవ్వు వచ్చింది. "నగోగ! మనవాళ్ళు చూచావా? ఎట్లా అయిపోతున్నారో! ఇది ఏదో మనుష్యులు కానివాళ్ళ యోగం వచ్చామనుకుంటున్నారు. కుంభయ్యా! మీరు తిరిగి మిథిలకు వెళ్లేలోగా ఇంకా ఎన్ని ఆశ్చర్యాలైన పనులు జరుగుతాయి" అంది. "అవును! తల్లీ! అవును!" అన్నాడు కుంభుడు. "నీకు ఎట్లా తెలుసు కుంభయ్యా! అమ్మగారు నవ్వటాలకు అంటే నీవు తలలూపేస్తున్నావు" అన్నాడు నంగుడు "అదే! బావా! అదే!" అన్నాడు కుంభుడు. "అదేం! ఏమిటండీ!" అన్నాడు ఒక గోపకుడు. అంతా నవ్వుకున్నారు. "కానీయండయ్యా! కథను" అన్నాడు నంగడు.

గోపయువకుడు మళ్ళీ మొదలు పెట్టాడు "వాడు ఛద్మవేషం కట్టుకు వచ్చాడు కదండీ! వాడి వ్యాధయం పరమ ధిదంగా వుండిపోయింది. ఆటల్లో అన్నీ తప్పాడు పనులే. ఒకటి రెండు సార్లు బలరామయ్య చేయికూడా చేసుకోవలసి వచ్చింది. ఒకటి రెండు సార్లు వాడు ఏదుగగూడా తిరిగాడు కృష్ణయ్య గదిమాయించేసరికి ఆగాడు...

శ్రీదాముడు: మామగారూ! అసలు వాడు మన రామయ్యను, బావను చంపడానికి వచ్చాటండి! బావానూ, రామయ్యనూ, తర్వాత నాతో చెప్పారు.

నీల: నాతో ఎందుకు చెప్పలేదురా ఇది!

గోహిణి: ఇదో! పిల్ల అప్పుడే ఆరిందా అయిపోయింది. పెళ్ళికాలేదు! అప్పుడే మొగుడిమీద కోపాలు కూడాను అది. బాగుంది వరస! పిల్లా! నందయ్యా! మోటాటా కోడలు అతి కారం. ఓసి! యశోదా! ఇక నువ్వు జాగ్రత్తగా వుండవలసిందే!

అంతా గొల్లున నవ్వారు. కాని ధర్మద విచారసూచిముఖారవింద అయింది. కుంభుడు ఉస్సూరనుకున్నాడు. "తల్లీ! అంతటి భాగ్యం, అంతటి అదృష్టం మాకు వున్నదంటావా? నిర్భాగ్యులను." అన్నాడు. "నువ్వు నిర్భాగ్యుడవేమిటయ్యా! అంతటి భాగ్యాన్ని ఇంటిలో పెట్టుకొని" అన్నది గోహిణి. అని నీలవంక చూసింది. ఆ నీల సిగ్గులో, సిగ్గుతోటి నవ్వులలో పులకిత బ్రహ్మానంద సహోదరమైన స్థితిలో శృంగారభావాన్ని భజించింది. "అమ్మ! పిల్లా!" అన్నది గోహిణి.

"నంగా! నీవు పూర్తిగా విచారపడకు. జరిగిందేదో జరిగింది. అమ్మగారు ఇందాక నీ మాట అన్నారు. ఇక సంతోషంగా వుండు. ఇది విచారానికి సమయం కాదు" అని నంగుడు కుంభుణ్ణి మందలించాడు. గోపకులను చూచి "ఊఁ! కథ కానియ్యండయ్యా" అన్నాడు.

గోప హారిణప్లుతంలో కృష్ణయ్య వాణ్ణి తన జట్టులో చేసుకుందామనుకున్నాడుగాని, ఏ సుమారాయించాడు. సరే! రామయ్యతో జట్టుకట్టు అన్నాడు కృష్ణయ్య అప్పుడు వాడు వచ్చిన సంతోషాన్ని చూచిఅయినా మేము గ్రహించవలసింది.

నీల: బావ వాణ్ణి చంపద్దామనుకుంటుంటే మీకు ఎట్లా తెలుస్తుంది; వాడికి ఎట్లా తెలుస్తుంది;

నంగుడు ఆమెవంక కన్నులు నవ్వులుగా చూచాడు. 'తల్లీ! నీకు ఎట్లా తెలిసిందని" అన్నాడు. అది సిగ్గుపడిపోయింది. గోహిణి నీలను దగ్గరకు తీసుకొని అక్కుకు హత్తుకుంది. "నీలా! నీకు మా

★ హరివంశం ★

వాళ్లు మా తండ్రిదగ్గర ఉంచినంత కాలం పెట్టాలి గాని నీవు వాడినవన్ను వంటపట్టావు” అంది. యశోదకళ్ళు ఆనందబాష్పాలు కురిశాయి. “తల్లీ! మీ మాట ఎప్పటికి అంటారా అనుకుంటున్నా! నిశ్చయం లేనివేగా” అంది. భర్తమాట ఆనందంచేత గద్గద అయిపోయింది. “అమ్మా! రోహిణీ తల్లీ! మీరు అందరికి పూజ్యులు. పెద్దలు. మీ దీవెన ఫలించిందంటే, దేవుళ్లకు ఆ ఆంబోతులను బలి వేయిస్తాను!” అంది. “అందుకే అవి మీ మందలో చేరాయి” అంది రోహిణి. ఆ సంభావణ విని కుంభుడు ఒళ్లు తెలియనివాడైపోయినాడు. తల్లీ! అందుకే ఇక్కడికి వచ్చా! మీ మాట తిరగకూడదు” అన్నాడు. “నాకు తెలుసు”

అంది రోహిణి. ఆమాట వినగా నీలముఖం వెన్నెలలాగా వికసించింది. ఈ సంభాషణ యేమీ విచిత్రంగా సాగుతున్నది. గోపకులకు ఏమీ అర్థంకావటంలేదు. నందయ్య వారిని అర్థం చేసుకోనీయలేదు. 'ఊఁ ఊఁ! తర్వాత కానీయండి' అన్నాడు.

గోప: కృష్ణయ్య ఈ శ్రీధామయ్యతో పోటీపడ్డాడు. రామయ్యతో ఆ రాక్షసుడు పోటీపడ్డాడు. ఆటల్లో వాణ్ణి రామయ్య ఓడించాడు. ఓడినవాడు గెలిచినవానిని భుజాలమీద ఎక్కించుకొని పరుగుపెట్టాలిగదా! రామయ్య ఆకొమరూపుడి భుజాలమీద ఎక్కాడు. పరుగుపెట్టి, పరుగుపెట్టి వాడు తిరుగుముఖంపట్టలేదు. వాడు ఏమయ్యాడో అని మా దుమ్ముగదా! వాడు వాడుగాలేడు. నల్లనిమేఘంలాగా ఒళ్లు పెంచాడు. రామయ్య వాడి భుజాలమీద చిన్న జాబిల్లిలాగా వున్నాడు. రామయ్య ఎంతబరువో, వాడు మోయలేక బాధపడుతున్నాడు. కాని వదిలిపెడితేనా! రామయ్యను దించక, దిగనియ్యక, ఇంకా ఒళ్ళుపెంచాడు. ఇంద్రనీలసమమైన అంబుదంలాగా వాడి ఒళ్ళు వెలుగుతోంది. భాండీరవృక్షంలాగా, దగ్ధాంజన పర్వతంలాగా వాడు ఒళ్లుపెంచి అసలురూపాన్ని ధరించాడు. మాకు భయంవేసింది. కృష్ణయ్య మమ్మల్ని చూచాడు. ఆ రాక్షసుణ్ణి, వాడి భుజాలమీద తెల్లని తామరపువ్వులాగావున్న బలరామయ్యను చూశాడు. ఆ రాక్షసుని మెడలో ప్రద్దామాల్లాగా, లంబాలయినఆభరణాలు వున్నాయి. మకుటంతో వాడి మస్తకం అటో వంగ వుంది. కళ్ళలోంచి నిప్పులు రాలుతున్నాయి ఆకళ్లు చక్రాలంతలుగా వున్నాయి. వాడు భూమిమీదనుంచి పైకిఎగరగా భూమి కంపించిపోయింది నందయ్యగారు! మీరు వెయ్యిచెప్పండి ఆ ప్రలంబుడు మహాశూరుడండి. లంబోదరంలాగా ఆకాశంలోకి ఎగిరాడు. వాడు ఎగిరితే భయంలేదు కానీయండి. మన బలరామయ్యను భుజాలమీద పెట్టుకుఎగిరాడు మాకు ప్రళయం వచ్చిందా అనిపించింది. సముద్రాలు ఘూర్ణిల్లుతున్నట్లు వాడు కహాహాధ్వానాలు చేసుకుంటూ ఎగసిపోతున్నాడు. వాడు కాలమేఘంలాగావుంటే మనరామయ్య ఆ మేఘంమీద షికారీచేస్తున్న చంద్రుడులాగా వున్నాడు. అప్పుడు బలరామయ్యకు వాణ్ణి ఏమి చేయాలో తోచలేదు. రామయ్య తికమకపడుతున్నాడు. క్రిందకు దూకుదామా అంటే, వాడు బలరామయ్యను పట్టుకొని కదలనీయడంలేదు. ఊరికే ఆకాశంలో మిడిసిపడతూ ఎగసిపోతున్నాడు. వాడు పోయినంతమేరా, మేము క్రింద పరుగుపెట్టాము "కృష్ణయ్యా! ఓ! కృష్ణయ్యా! రామయ్యను రక్షించవయ్యా!"అని ప్రార్థించాము. కృష్ణయ్యకూడా మాతోనే పరుగుపెట్టుకు వస్తున్నాడు. రామయ్యకూడా వాడి భుజాలమీదవుండి "కృష్ణా! ఏమిచేయమంటావు" అని కేకలు వేశాడు. "ఏమి చేయనవేమివుంది. చంపువాణ్ణి" అన్నాడు కృష్ణయ్య. అంతే రామయ్య వాణ్ణి గుద్దుకు మాతిమార్చాడు.

ప్రలంబవధోదంతం పూర్తి అయింది. అప్పటికే రాత్రి చాలా ప్రొద్దుపోయింది. నందుడు ఆ గోపకులను వీధిదాకా సాగనంపి వచ్చాడు. రామకృష్ణులు ఇంకారాలేదు. "కుంభయ్యా! మీరు పడుకోండి. పిల్లలు అట్లా గోవర్థన గిరిదాకా వెళ్ళినట్లు వున్నారు. ఎప్పుడో తెల్లవారుఝామునగాని రారు. నేనుకూడా అటుపర్వతం దగ్గరకుపోయి వారలు ఎంతవరకు వచ్చారో చూచివస్తాను." అని నందుడు తానుకూడా బయలుదేరి వెళ్లాడు. కుంభునికుటుంబం మనస్సులను, ప్రలంబవధోదంతం, అద్భుత ధీరస్ఫ భయానక రసాలతో ముంచివేసింది. ఆ రాక్షసుడు మాతిమారిపోయినందుకు ఆనందంతో వుండారు. ఆ విషయాన్నే ఆలోచించుకుంటూ అంతా పడుకున్నారు. "రోహిణీ దేవీ! రామయ్య అంతఅపద గడిచాడుగదా! మాకు ఇది ఇట్లా అయిందేమనికూడా తెలియదండీ" అన్నాడు కుంభుడు. "కుంభా! మా పిల్లలకు అపదలు రావటమేమిటి? అపద వచ్చినవాడే మా పిల్లలమీదకు వస్తాడు" అంది. ఆమె ఆ నిబ్బరం కుంభునికి ఆశ్చర్యాన్ని కల్గించింది. ఆమె ఈ ధైర్యం నాకుకూడా వుంటే బాగుండును అనుకుంది ధర్మద. తనకు ధైర్యం అన్నదిలేదు

వలపుదారపుపోగు

నెలవంక నిదురించు నెలత పెదవులపైని
అల్పలోకనగవు వెన్నెలలు పూసినవేళ
తలపుటంగీలలో వలపుదారపుపోగు
త్రుంచి నే నందింతునా—పులుగునై
మించి యానందింతునా—

కలికి నుదుటింటిలో కళికయై తిలకమ్ము
కులికి కరుకుల నొలుకు మొలకయై మురియగా
శివితాలయములో దేవి దర్శనమంది
జేగంట మ్రోగింతునా—హారతులు
క్రీగంట వెలయింతునా—

ఎదల నొదల నూని కదలాడ నూర్పులకు
ఉదధి సదృశ మహోదార వక్షమ్ముపై
శైలాన శిఖరాగ్ర శైలూషికానాట్య
దర్శినై తరియింతునా—సంద్రాన
తర్కాన వయనింతునా—

'రామం'


వీరి ధైర్యం అందయినా చాలు ననుకుంది ధర్మద. అంతలో అందరికీ నిద్రపట్టిందిగాని నీలకు నిద్రపట్టలేదు. అది లేచి శ్రీధాముని దగ్గరకు వెళ్ళింది. వాడికికూడా నిద్రపట్టలేదు. ఈ గోపకులు ప్రలంబవధోదంతాన్ని అంతా సరిగ్గానే చెప్పారు గాని కొన్నిచోట్ల తేల్చివేశారు. అది ఎందుచేతనో వాడికి అర్థంకాలేదు. అది వారు మరిచిపోయి వుంటారని అనుకున్నాడు. అయితే అంతతేలిగ్గా మరుపు అంటూ ఎట్లా వస్తుంది? అది అర్థంకాలేదు వాడికి. నీల వచ్చి తనమీద చేయివేయగా శ్రీధాముడు దానివంక చూచాడు. "ఏమే! ఇంకా నిద్రపోలేదు?" అన్నాడు. "ఊఁ! నిమ్మది. అత్తయ్యా, వాళ్ళు లేస్తారు. ఇట్లారా" అని నీల వాణ్ణి అవతలకు తీసుకుపోయింది. "ఒరే అన్నయ్యా! ఆ ప్రలంబుణ్ణి బలరామయ్యే చంపాడురా?" అని అడిగింది.

శ్రీధాముడు: అవును. ఆయనే చంపాడు.

నీల: మరి మనబావ ఊరికే నుంచున్నాట్టరా!

శ్రీధామునకు నీల ఈ ప్రశ్న విచిత్రమనిపించింది. ఇక్కడ ఎవ్వరికీ కలని అనుమానం దీనికి కల్గింది. "బావ వూరికే నుంచోలేదని నీకు ఎట్లా తెలుసే!" అన్నాడు. "అదేమి ప్రశ్న! నాకు తెలుసు. నువ్వు చెప్పు" అంది. శ్రీధాముడు చెప్పాడు "లేదే! బావ వూరికే నుంచోలా. బలరామయ్యను, ఆ రాక్షసుడు ఆకాశమార్గాన ఎగురుపోతున్నాడా! అప్పుడు ఆ బలరామయ్య బావనుపిలిచి—"కృష్ణ! కృష్ణ! ఈ క్రించురక్కసి నన్ను వంచించి, వదలకుండా పట్టుకొని భుజాలమీద పెట్టుకొని, ఎత్తుకుపోతున్నాడు. ఏ ఉపాయంచేత ఈ మాయపురుగును జయించి, విముక్తుణ్ణి అవుతాను! తొందరగా చెప్పు. నీవు ఏదో ఉపాయం చెప్పకపోతే, వీడు నన్ను ఇట్లాగే ఎత్తుకుపోతాడు. పర్వతంలాగా వున్నాడు—అన్నాడే. అప్పుడు బావేమో నే,—"రాము నిన్ను నువ్వు ఎరుగవు. మానవరూపం ధరించటంవల్ల, ప్రకృతి మానవుడవేనని నిన్నుగూర్చి నీవు అనుకుంటున్నావు. అందుచేతనే ఇట్లా మాట్లాడుతున్నావు రామా! నువ్వు సర్వాత్మకుడవు.

(46-వ పేజీ చూడుము)



యద్దనపూడి సులోచనారాణి

"వెరీ గుడ్. రాధ—ఇప్పుడు వెయ్యి నీ ముక్క—" తన వేళ్ళమధ్య అందంగా విసనకర్రలా అమర్చుకున్న పేక ముక్కల్ని సగర్వంగా చూస్తూ అంది అరవింద.

"ఆ! ఉండు." ముడుచుకున్న పెదాలతో ముక్క వేయబోతున్న రాధ హాల్లో శేఖర్ గొంతు వినిపించటంతో చటుక్కున ఆగిపోయి వదినగారి ముఖంలోకి అనుమానంగా చూసింది.

"ఏం అన్నయ్యలా వుంది. అప్పుడే వచ్చేశారేమిటి—ఆ! కానీ కానీ—వెయ్యి. ఆటమంచి పట్టులో వుంది ఆలస్యం చెయ్యకు—" అంది అరవింద.

"వాళ్ళ రానీ—అన్నయ్య—ఇంకేమయినా వుంటే—పేక చూడడం చూస్తే తంతాడు." తన చేతిలో ముక్కల్ని గబగబా బల్లమీద పాకెట్లో కలిపేసింది రాధ.

"ఆగాగు—ఏమిటది—అయినా నీకు ఏం నిశ్చయం చేస్తారు. వాళ్ళే ఓడిపోతానని భయమని చెప్పరాదూ!" రాధ కలిపేసిన ముక్కలవంక కోపంగా చూస్తూ అంది అరవింద.

"కానీ అలాగే అనుకో—కాని ఇల్లుండో అన్నయ్య పూసు పెడుతున్నాడు అంటేనిగా—అప్పుడు చూసుకుందాం బలాబలాలు. అదుగో అన్నయ్య ఇటే వస్తున్నట్టు వుంది. ఏదీ నీ చేతిలోవి కూడా ఇలా తే." రాధ అరవిందవైపు వంగి లాక్కోబోతుండగా శేఖర్ లోపలికి వచ్చాడు. "ఏమిటి—వదినా మరదళ్ళు ఎలాగాలా" వాళ్ళవైపు పరీక్షగా చూడకుండానే శేఖర్ కోటు విప్పుకుంటూ స్టాండ్ వైపు వెళ్ళిపోయాడు.

"చూడు వదిన—" శిక్ష పెట్టుకున్న నవ్వుతో అన్నగారితో అని ఓ సారి అరవింద చేతిలోవున్న పేకవంక భయంగా చూసి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది రాధ. ముంచీపెట్టు మధ్యలో ఆగిపోయినందుకు కోపగించుకుంటున్న అరవింద మాట్లాడకుండా లేటూ చూడకుండా చేతిలో పేకముక్కల్ని బల్లమీద కసిగా పేర్చసాగింది.

"కాకలి బట్టలు తెచ్చావా? రేపు సాయంత్రం గాదు. నెల్లూరు రఘురామునకే వెళ్ళిపోవాలి. బట్టలు లేకపోతే రెండుసార్లు ఖబురు పంపి తెప్పించు. అక్కడ పది రోజులు. ఏమిటలాగో—" కుర్చీలో కూర్చుని బూటు విప్పుకుంటూ అన్న శేఖర్ తన వైపు వీపుపెట్టి కూర్చున్న అరవింద ఏం కోపంతో చూసి లేదు.

"ఇదివరకు 10 రోజులుకోసం పని పెట్టుకొస్తున్నా కాదని పించేదిగాదు—ఇప్పుడు ఆఫీసులో పని నిమిషాలు ఆలస్యమైతే రొవ్వడు తెలుసుకు పారిపోవాలా అన్పిస్తోంది. ఏం చేస్తున్నా రండి అక్కడ—మాటగూడా మాట్లాడకుండా—పూజాలోకంలో



విహరిస్తున్నారా ?" విప్పిన బూటుని కాలిం పక్కనపెట్ట షాంప్ జేబులో చేయి పెట్టుకుని అరవిందకి దగ్గరగా వస్తూ అన్నాడు శేఖర్.

"నీకు తెలియదు బాబూ – అన్నయ్యమాస్టి సంప్రదాయం–" వాక్యం గింగురుమంటోంది అరవింద చెవుల్లో – యిందులో తప్పేటందుకేముంది–కాలక్షేపానికి ఆడుకునే ఆటకి – పెళ్ళిలోనూడ అంతే – పెళ్ళికొడుకు అందరితోపాటు సరదాకి కూడా సిగరెట్ కాల్చలేదు. పేకాడలేదు. "ఏమిటే అరవిందా–నీ ఆయన పుట్టింది ఈ కాలంలో అయినా జీవిస్తోంది పురాణయుగంలోలా వుంది." మైత్రేయి తన భుజం మీద గిల్లుతూ పేలినగా నవ్వుతూ అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి అరవిందకి

"ఏమిటి ఏం చేస్తున్నావు ?" తనకు కొద్ది దూరంలో నిలబడ్డ శేఖరం గొంతు విన్పించినా అరవింద వెనక్కి తిరగలేదు. తన భుజాల మీద చేతులాన్చి, లేక ఒక భుజం మీద చేయి వేసి ముందో చేత్తో తన గడ్డం పట్టుకుని తన వైపుగా యెత్తుతాడేమో అని ఆశిస్తున్న అరవింద మనసు శేఖర్ మాటాడుతూ, దూరంగా వెళ్ళిపోవటంతో చివుక్కుమంది తల తిప్పి భుజం మీదుగా ఓరగా వెనక్కి చూసింది. శేఖర్ యింతదూరమైనా వెళ్ళలేదు. కిటికీ దగ్గరగా నిలబడ్డాడు. 'నిన్నా దరిద్రపు పేక ముట్టుకోవద్దని యెన్నిసార్లు చెప్పాలి." కిటికీ చెక్క మీద చేయి వేసి అరవిందవైపు చూస్తూ అన్నాడు శేఖర్. అంతలో అంత సీరియస్ గా మారిపోవాల్సిన ప్రమాదం యేం వచ్చిందో అరవిందకు అర్థం కాలేదు. అయినా ఏమియినా, ఏది అయినా ఒకసారి తెలుసుకుని వుంటే మంచిదే–యెప్పుడో అనబోయిన అరవింద శేఖర్ మాట్లాడటంతో ఆగిపోయింది. "యెన్నోసార్లు స్నేహితురాళ్లతో కూర్చుని ఆడుతుంటే వద్దని చెప్పాను. వద్దన్న పనులు చేసితీరాలని నీ కేమయినా నియమం వున్నదా ?" అదిమిటి–హుకుంప్రకటం మాట్లాడిన మనిషేనా ! యేమిటా కంఠం – చిన్న పిల్లల్ని దండిస్తున్నట్టుగా – అరవిందకు కోపం వచ్చింది "ఇందులో తప్పేముంది – అయినా." మనసులో వున్నదంతా చెప్పాలని ప్రయత్నిస్తున్న అరవింద "కాస్త–వెళ్ళి కాఫీ తీసుకురా – మళ్ళీ నేను వెళ్ళాలి–" కసిరినట్టుగా అని శేఖర్ టై విప్పుకుంటూ డ్రెస్సింగ్ టేబిల్ దగ్గరకు వెళ్ళటంతో చేసేదిలేక చేతులో పేక బల్లమీద పడేసి వంటయింటివైపు వెళ్ళిపోయింది.

పెళ్ళయిన ఈ ఆర్నెల్ల నుంచి శేఖర్ని పరిశీలిస్తూనే వుంది. కొన్ని కొన్ని విషయాల్లో అతనెంత విశాలహృదయుడో కొన్ని కొన్నింటిలో అంత సంకుచితత్వంగల మనిషిలా వున్నాడు. మొన్నటికి మొన్న అంతే – తనింట్లో లేదుగదాని యేమీ తోచక అలా పక్కింటివాళ్లతో పాటు క్లబ్బుకెళ్తే అగౌరవంగా చిరాకుపడ్డాడు. చిరాకు పడటమేమిటి తీవ్రంగా చెప్పే – మాటలతో తను స్నేహం చేయటం యేమాత్రం యిష్టంలేదు–మరోలా కాలం గడిపేది–యెక్కడా కూడా చెప్పినట్లు – యిదేం ఖర్మ – శేఖర్ తో తన పెళ్ళి స్థిరపడ్డాడని తెలిసినరోజు తనెంత సంతోషపడింది. చదువుకున్నవాడేగాక సంస్కారం గలవాడు – హైదరాబాద్ లో మంచి ఉద్యోగంలో వున్నాడు. అదృష్టం యింతకన్నా తన్ని వరిస్తోందేమిటి అని తను

⭐ మనసులో మాట ⭐

ఆశ్చర్యపోలేదూ! పోనీ తన కిష్టంలేకపో తప్పు-యితర్లు ఆడుకుంటే రేమైంది! తప్పేమిటి ఆడటంలేదుగా. దుర్వ్యసనం అనుకోటానికి-అయినా అసలు అడిగి చూడాలి. కాఫీకప్పుతో తిరిగివస్తున్న అరవింద గదిలో తను అంతకు ముందు కూర్చున్న టేబిల్ దగ్గర నిలబడి శేఖరంచేస్తున్న పనిని చూచి కొయ్యబారిపోయింది. మరుక్షణంలో మొహం కందగడ్డలా తయారైంది. ఒక్క గెంతులో టేబిల్ దగ్గరకువచ్చి కాఫీకప్పు పెట్టేసి శేఖరం చేతిలో ముక్కలవుతున్న పేకను లాక్కోబోయింది.

"ఇంకోసారి యిలాగ నీచేతుల్లో కన్పించిందంటే బాగుండదు. నేను కోరేవ్వ పని యీ యింట్లో యింతవరకు జరగలేదు. యిహ జరగదుకూడా. తెలుసా-" తనని అడ్డుకోబోయిన భార్యని తోసేస్తూ చించేసిన ముక్కల్ని దోసిట్లోకి తీసుకుని కిటికీ దగ్గరకువెళ్ళి బైటకు పారబోస్తూ అన్నాడు. అతని కంఠంలో ఆప్యాయతగాని, ఆదరణగాని యేమాత్రం లేవు.

"అవేంచేశాయి? ముక్కల్ని-వాటిని చించారుగాని నా మనసులో వున్న కోరిక నెలా చించుతారు?" రోషంగా అంది అరవింద.

"నోర్ముయ్! నువ్వు చదువుకున్న దానివని తెలివిగలదానివని తెలుసులే. మాటిమాటికి గుర్తు చేయక్కర్లేదు. యిప్పుడే చెబుతున్నాను. ఇంకోసారి అది నా కంటబడితే కన్పిస్తే చాలదూరం పోతుంది. నా సంగతి నీకు తెలియదు. ఛ-పాడుగోడవ. యింటికి రాగానే ఓ మాటా లేదు మంచిలేదు-వుంటేదే పదినిమిషాలు - "కోపంతో విసుగ్గా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు శేఖరం.

యెందుకింత విసుగు యిప్పుడేం చేశానని. పైగా పేకచించేసి - యింకా నోరు ముయ్యాలట. నోర్ముయ్యటం. 22 ఏళ్లలో యెవరిచేత అన్పించుకోలేదామాట- అరవింద కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నిజంగా చూస్తే అసలు తనెందుకు ముయ్యాలి? పేకాట తనకిష్టం. ఖాళీగా వున్నప్పుడు అది ముందేసుకు కూర్చోవటం తన హాబీ. తన కిష్టంలేదని అన్నీ మానెయ్యాలని యెక్కడుంది. యెంత స్వార్థం. యిదేగాబోలు నీకీ చదువు సంస్కారం. యేమిటా విదిలించుకోవటం—తీసేస్తున్నా అతని జీతానికి పనిచేస్తున్న నౌకర్లా? రోషంతో మరోసారి మొహం యెఱ్ఱబడింది అరవిందకి.

పేకాటంటే తన కెందుకింత అసహ్యమో, చూపుమాత్రంతోనే తన మనస్సంతా యెలా చికాకుతో వ్యథతో గిలగిలలాడుతుందో భార్యకు ఆరాత్రి వివరంగా చెప్పాలనుకున్నాడు శేఖర్. వెంట తీసుకువెళ్ళవలసిన కాగితాలు చాలాగూ గబగబా చూసేసి - పడుకునేందుకు గదిలోకి వచ్చేసాడు. ఆరోజు రాత్రి భోజనాలదగ్గరకూడా అరవింద కన్పించలేదు. తల్లి ఒక్కత్తే తనతో కూర్చుంది. అరవింద రమ్మని తను అడగలేదు. కారణం తెలుసుగాబట్టి రాత్రే అంది పడిన స్థానం కోప్పాండని అలవాటు అవుతుందికొంటి మనం తిట్టామని - పరేవని తనూ కానిచ్చేసాడు. అరవిందకు కోపం వచ్చివుంటుంది. తనకు తెలుసు - రేపాలా తనకళ్లలోకి చూసి యిలాకే నవ్వగు. అసలు తను వచ్చినక్కైఠ్ చూడడు, గమనించనట్టు

యే కిటికీదగ్గరో నిలబడి నీవు తనవైపు కొంటె చూపులతో చూస్తున్నట్టు కనిపించింది. కొంచెం సేపు తమాషాగా చెప్పుకోవాలి. తనని తాను చేసుకున్న పాలన అంతెంత తొందరపడ్డాడో గ్రహించి నవ్వించి కరిగించాలి. మెల్లమెల్లు యొక్క తున్న శేఖరం నవ్వుకున్నాడు. కోపంవచ్చినప్పుడు పెదవులు బిగబట్టి యెటో చూస్తున్నట్టున్న అరవింద చాల బాగుం టుంది - మొదలు యెలా చెప్పాలో - అసలు తన వుద్దేశం యేమిటో అన్నీ మరోసారి గుర్తుకు తెచ్చుకుంటూ గదిలోపల అడుగు పెట్టిన శేఖరం క్షణంసేపు నిలబడిపోయాడు. గదిలో యే మాటా అక్కడుంది. కాని రాధలేదు. శేఖరం చేతికున్న వాచీ చూసు కున్నాడు. టైమ్ 10-30 దాటుతోంది. అరవింద యింకా యెందుకు రాలేదు. కోపం చాల బాగానే వచ్చినట్టుంది. రాధ దగ్గర యుండాక మాటలు వినిపించాయి అక్కడే కూర్చుని వుంటుంది. ఛఛ. యేంమనిషి - మళ్ళీ తను తెలవారు ఝామున లేచి వెళ్ళి పోవాలి కిటికీదగ్గరగావున్న వాలుకుర్చీలో పడుకుంటూ అనుకున్నాడు. అయినా తను యేమన్నాడని - అప్పుడే ఆఫీసునుంచిరావడం ఏమిటి చిరాకులో వున్నాడని కాస్త అ మాత్రంగూడా అర్థంచేసుకోలేదా - యీ మాత్రం దానికే నాసి గా రాకపోతే - తనపలు కరించేదెవరు. తెల్లవారుతుంది బాగా - రాక పోతే రాకపోయింది. రాధేమనుకుంటుంది. చాలు కళ్ళజోడుండి పెళ్ళయిన "వా ళ్ళకి కదనికి అంతగా పడదు అమ్మా" అని నవ్వుతో చెబుతుంది జోలు - చెప్పనీ - రాధ మా అలా వుంచి సాగరు యేమనుకుంటారు. ఇంటింటికీ సర్దాగా తిన్నా ఛ తెలిస్తే చెప్పా కున్నారు యీ రోజు ఇంత పాడు చేసింది. ఒకవేళ రాకపోతే తను అసలే పిలవకూడదు. పిలుస్తే మరీ అలుసు - నాకోసం పిల్చాడని అనుకుంటుంది. కళ్ళమీద చేయి అడ్డంపెట్టుకుంటూ అనుకున్నాడు శేఖర్. కిటికీ లోంచి వచ్చే సన్నటి చల్లగాలి అలసిన అతని శరీరాన్ని మృదువుగా హాయిగా తాక సాగింది. కళ్ళుమూసుకుని అలాగే నిద్ర పోయాడు శేఖరం.


"అబ్బ! యింకా నిద్రపోతోంది బాబూ!" 11 గంటలు చూపిస్తున్న గడియారంవంక చూస్తూ ఆవలిస్తూ అంది రాధ. అరవింద యింకా తనదగ్గరే కూర్చుని పుస్తకాలు తిరగ వెయ్యటం రాధ వాతావరణాన్ని అర్థం చేసుకోవటానికి తోడ్పడింది. తను నిద్ర పోతేగాని బహుశా వెళ్ళదేమో అనుకున్న రాధ మంచంమీద తిన్నగా పక్కసర్దుకుంటూ "అక్కయ్యా మళ్ళీ యెప్పుడు వస్తావో - మళ్ళీ నేను వెళ్ళిపోవాలి బాబూ! అమ్మదగ్గిర నుంచి వుత్తరం రావాలి. నల్లి కాలేజి తెరుస్తారు. యేం చదువులో పాడు. నా తిరిగి నిద్ర ముంచుకొస్తోంది అంది. ఊ, అని అర వింద తదేకంగా పుస్తకంలోకి చూస్తోంది. వారపత్రిక-నే కవరుకి వేసిన బొమ్మ. చాల బాగుంది అందంగా ఫ్లవర్ ఆ అమ్మాయి నిలువుటద్దంముందు నిలబడి నెత్తో బొట్టు తీసుకుని పెట్టుకోబోతూ ఆగిపోయినట్లుగా వుండి కుడిభుజం మీద నుంచి చక్కటి చిరునవ్వుతో దూరంగా పడకకుర్చీలో కూర్చున్న యువకుడివంక చూస్తోంది. బహుశా అతను భర్త అయివుంటాడు లేక పోతే అమ్మాయి కళ్ళలో ఆ భావాలు, ఆ ఆనందం వుండవు. పోనీ ఆ కుర్చీలో కూర్చున్న అబ్బాయి మటుకు అలా ముఖా నికి పేపరడ్డం పెట్టుకుని అలాగే కూర్చుండి పోయాడు. తప్పించి పేపరు తియ్యటంలేదు. మొట్టమొదట చూసినప్పుడు, చూసిన రెండు నిముషాల వరకూ ఆ బొమ్మ చాల బాగుంది. కాని అరగంటనుంచి అదే బొమ్మని చూస్తున్న అరవిందకి మటుకు విసు గొస్తోంది పుస్తకంలోకల్లా అందమైన బొమ్మ. కొంతసేపు అతను పేపరు మడిచేసి ఆ అమ్మాయివంక చూసి నవ్వినట్లుగా వూహిం చుకుంది అరవింద. మరోసారి అతనెందుకు పేపరడ్డు తీయకపోతే ఆ అమ్మాయి చిరు నవ్వు మానేసి పెదవులు బిగించి కనుబొమలు ముడిచి కోపంగా చూసినట్లు, గిరుక్కున తిరిగి దగ్గరగా వచ్చి ఆ పేపరు లాగేసినట్లు వూహించుకుంది. విసుగొస్తోంది. పత్రికని పక్కన పడేస్తూ అనుకుంది అరవింద రాధ నిజంగా నిద్రపోయినట్టే వుంది. గోడవైపు తిరిగి పడుకుంది. ఇంకా రెండు సంవత్స రాలు పోతే రాధ యిప్పుడున్నదానికి రెట్టింపు లావు అవచ్చు. రాధ కిలాంటి భర్త వస్తాడో - శేఖరం యింకా కాగితాలు చూసుకుంటున్నాడా లేక వచ్చి పడుకు న్నాడా? 11-30 కూడా అవుతోంది పిలవ కూడదూ! పోనీ పిలవకపోతే_ యేం ఫర్వాలేదు. అహంకారం అతి శయం తనకేనా యేమిటి వుంది. పోనీ నిజంగా తనకా పెకొంట యిష్టంలేదనుకో_ అది పెద్దదిగా చెప్పకూడదూ- చించి పోలేదు- పైగా సౌర్యాలట - అరవింద బుగ్గలు మరోసారి భగ్గుమన్నాయి. అసలు తను వెళ్ళనే వెళ్ళదు. పిలవకుండా వెళ్తే యింకా యెంత పోజిషను కోల్పోవాలి ఛి- ఛి అంతకంటే అవమానంలేదు నిజంగా తనంటే యిష్టం వుంటే - పిలుస్తాడు. తను వెళ్ళదు- వెళ్ళదు - పట్టుదల తన కేలాటిదో యెరుగుట వాళ్ళకి కూడా అలాటిదని తను ఋజువు చెయ్యాలి. ఒట్టు తీసేసి రాధ పక్కన పడుకుంటూ అనుకుంది అరవింద.

మూడుగంటలకి అలారం గణగణ మోగ టంతో వాలుకుర్చీలో పడుకున్న శేఖరం వులిక్కిపడి లేచాడు. క్షణంసేపు అతనెలా యెందుకున్నాడో అర్థంగాలేదు. కిటికీ లోంచి యింకా చల్లటిగాలి వస్తూనేవుంది.

★ మనసులో మాట

కేంద్రం పక్కకు తిరిగి మూశాను. పక్క ఖాళీగానే వుంది. అరవిందవచ్చి వెళిపోయిన చిహ్నాలుకూడా ఆ పక్కమీద ఏం కన్పించలేదు. రానేలేగు- యిప్పుడు వెళ్లిపోవాలి తను. రాధ పక్కన పడుకుని హాయిగా నిద్రపోతూ వుండచ్చు - రేపాటికి. అనుకోవాలి శేఖర్ లేచి చేతికున్న గడియారాన్ని, ఆవి టేబిల్ మీద పెట్టా అనుకున్నాడు

తను వెళ్లానని తెలిసిన కింధు అప్పాజే అంతకుముందె లేచి అప్పాజే స్నానానికి నీళ్లు కాచాడు. రాజయ్యా సామానంతా



PSTP. 1-X52 TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారతదేశంలో తయారు చేయబడినది.

"శార్వరి" సంవత్సర ఫలం!

కు॥ గ్రహస్థితిని బట్టి చూస్తే, జ్యోతిష్కుల ఉపన్యాసములలో "వాయుపదార్థం" నూటికి 90 వంతులు ప్రవేశపెట్టబడటం వలన, ఈ సంవత్సరం, కలంలో గాలి తుపానులు తిరుగు వచ్చే భయం కనపిస్తోంది.

పట్టణములలో, మనుష్యుల సంఖ్య కంటె దోమలసంఖ్య రెట్లు పెరుగుటవలన, దోమలు, శాసనసభలలో ప్రాతినిధ్యమునకై తీవ్రమైన ఆందోళన,— హెల్తు డిపార్టుమెంటు వారి మద్దతుతో —చేసేటందుకు చాలా అవకాశాలు కనుపిస్తున్నాయి

ఈ సంవత్సరం పల్లెటూళ్ళలో, తగినంత మంచినీటి సరఫరా ఉండక పోవటంవల్ల, డాక్టర్లు, రోగులకు యింజక్షన్లు యివ్వటంలో. నీళ్ళబదులు, మందులు వాడవలసిన యిబ్బందిలోకి వచ్చే సూచనలు కనుపిస్తున్నాయి.

ప్రాకలివాళ్ళు(?), అనుకున్న టైముకి, ఒకటి రెండు బస్సులు అటూ ఇటూ గా బయలు యిచ్చినా, మొత్తం మీద, జనం వేసిన బలులను తిన్నగా వారికే యిచ్చే అవకాశాలు, స్పష్టంగా కనుపిస్తున్నాయి

ఈ సంవత్సరం విద్యార్థులు, విజ్ఞానం సంపాదించటంలో ప్రయత్నం తగ్గిస్తూ, మార్కులను సంపాదించే విధానాలను అన్వేషించటంలో మాత్రం ఎక్కువ తీవ్రంగా కృషి సలుపుతారు.

విద్యార్థులు, చైత్ర వైశాఖముల యందు, ఉపాధ్యాయులయెడ భక్తి గౌరవములు ప్రదర్శిస్తారు.

ఈ సంవత్సరం కార్తీకమాసంలో, ఉద్యోగస్థులకు ప్రజలు లంచములు యిచ్చే సూచనలు ఏమీ లేవు.

ఈ సంవత్సరం కాఫీహోటళ్ళనూ, సినిమాలనూ క్షౌరశాలలనూ బస్సు వ్యాపారం జాతీయం చేసినట్లు ప్రభుత్వం జాతీయం చేసేందుకు ఏమీ అవకాశాలు లేవు

గ్రహముల పరస్పర వీక్షణముబట్టి చూస్తే, తరాయివారి(?) కోరుకున్న గోత్ర వారిసంఖ్య చప్పగా క్షీణించిపోయి, ప్రక్కవాని అపజయం కోరుకుంచే వారి సంఖ్య, చాలారెట్లు పెరిగినట్లు కనుపిస్తుంది.

ఈ సంవత్సరంతో, ఆర్థికజయానికి, "అబద్ధానికి" ఉన్న సదవకాశం "సత్యానిక" ఏంతమాత్రమూ కనుపించదు.

నందివాడ చిదంబరం.

జీపులో సర్దుతున్నాడు. అరవింద లేచిన అలికిడి లేదు. రాత్రిగదిలో దీపం లేదు. నౌకర్ల నగాం అనుకున్న శేఖర్ కంభు నిపల్చి వాళ్ళవానికి నీళ్ళు సిద్ధం చేయమని టూత్ పేస్ట్ తీసుకుని బాత్ రూమ్ వైపు వెళ్ళిపోయాడు.

రాత్రంతా నిద్రపట్టని అరవింద కంభు రాజయ్య యేదో సరిగ్గా మడత పెట్టటం లేదని వేస్తున్న కేకలకి లేచింది. నిద్ర సరిగ్గా పట్టకపోవటంవల్ల కళ్ళు మండుతున్నాయి. తనే అనవసరంగా బాధపడ్తోంది — అతను పోయిగా నిద్రపోయి లేచి మామూలుగా నిశ్చింతగా క్యాంప్‌కు వెళ్ళిపోతున్నాడు. అవును మరి — మొదట్నుంచి అలా నౌకర్లతో అలవాటయిపోయింది. తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రిపోయి కూడా నాలుగైదు సంవత్సరాలయింది. అతని జీవితం అలా నౌకర్లకి బాగా అలవాటయిపోయింది. తనమీద ఆప్యాయత చూపించలేదని తను అభిమానపడటంకూడ అనవసరం. తనిప్పుడు లేచి చేసేదికూడా యేం లేదు. అదుగో కంభు కేక వినిపిస్తోంది — కాఫీ కావాలా పాలు తీసుకురానా అని — తను అదృష్టవంతురాలు అని మురిసిపోవటం యెంత హాస్యాస్పదం. తీరిపోయింది పేక ముక్కలు గాదు నాను(?) అనుకుంది అరవింద.

"అబ్బ! యెంత నిశ్చింత — జీవితం యీ కొందరికి — శిబ్బానికి(?) నా లేకపోయినా — అంత మొద్దునిద్ర పోతాడంటే నిజంగా ఆశ్చర్యంగా వుంది. పోనీ జీవితం కన్పించటానికి(?) యేముంది. అయినా తనేం చెయ్యాలి — సమయం — యికా అందరిలా అయితే బాగా వుండేది. అసలు తను యేమన్నాడని — ఆమాత్రం వినుకునే అధికారం కూడా లేదన్నమాట — ఈ కాలం ఆడపిల్లల మనస్తత్వాలే అంతేమో! అంటూ కొందరు అంటున్నా, పిన్ని బాబాయి బొంబాయిలో మరో మంచిసంబంధం చూస్తామని వుత్తరాల మీద వుత్తరాలు రాస్తున్నా విన్పించుకోకుండా తను కావాలని అరవిందని చేసుకున్నాడు. పిన్ని దృష్టిలో గొప్పతనం అంటే నాలుగు కాలేజి డిగ్రీలుండటం, సంగమం(?) అంటే అనేకరకాలుగ అలంకరించుకోవటం తెలిసివుండటం — తనకెంత అవమానమో! సాదాసీదాగా వున్న అరవింద తన్ని ఆకర్షించటం, అది పెళ్ళిదాక వెళ్ళటం అంతా చిత్రంగా అన్పిస్తుంది. జీవితం ఆ స్వతంత్రత యిచ్చినా లేదు అగాధం(?)దకి—యేమిటో అనుకున్నాడు. తనువే నైతే అసహ్యించుకుంటాడో అవి అరవిందలో కూడా వున్నాయి వుంది. దాని అలాగే నిద్రపోనీ — యీ పదిరోజులు యింకా నిద్రపోవచ్చు. బట్టలేసుకుని ప్రయాణానికి సిద్ధం అయి కాఫీ తాగుతూ అనుకున్నాడు శేఖర్.

"నన్ను కాబోతే జీవితం అర్థమైనా పిలవకూడదూ—యెంత అహంకారం—తనంత పొరబాటు అర్థం చేసుకుంది అతనికి తనవసరం లేదు. అతని యీ అక్కలనుంచి(?) కొంగొంగంతం(?) తెలుస్తున్నా కావని తన్ని తను కావాలని మోసం చేసుకుంది బాగా అయింది కావాల్సిందే' చీ' లో(?) కిటికీ దగ్గర నిలబడి ఆకాశంవైపు చూస్తూ అనుకుంది అరవింద.

"ఇంధ(?), చాలా తెలివిగలది—నిగుప్పుకున్నా(?)ని అనుకున్నాను మరి యింత యిది అనుకో లేదు." శేఖర్ మిగిలినవాచీని(?) చేతికి పెట్టుకుంటూ అనుకున్నాడు శేఖర్.

"కంభూ! నేను వస్తున్నాను యిల్లు జాగ్రత్త" జీపులో కూర్చుంటూ అన్నాడు శేఖర్ అలవాటుచొప్పున 'ఇదేం ఖర్మ. లక్షణంగా భార్యని పెట్టుకుని" అతని మనసులో యెవరో మూలిగారు.

"అవును కంభునన్న నిలబడికూడా నీకు లేదు యీ యింట్లో నిను జీపు నలి(?) పోతోంది" అరవింద గుండెల్లో యెవరో బలంగా పోటుపొడిచి మరిచెప్పారు. యేనాడూ(?) లేని బాధతో కిటికీదగ్గర నిలబడలేని అరవింద యివతలకొచ్చి కుర్చీలో కూలబడింది. అదేసమయంలో అంగానిబాగాలో(?) పనక్కజారిగి బడ్డాడు శేఖర్ జీప్ డ్రైవ్ చెయ్యటానికి బాగా అలవాటుపడ్డ రాజయ్య చేతులు యాంత్రికంగా నడిపిస్తున్నాయి. తూర్పున యెఱ్ఱగా మొహం చేసుకున్న సూర్యుడు ప్రపంచానికి మొహం చూపించనా వద్దా అన్నట్టు అప్పుడప్పుడే పైకి వస్తున్నాడు.

"యేమండీ తాతగారు! రాత్రిత్రాకం(?) యెన్నింటికి లుచాను(?) కావాల్సివచ్చిందీ" కంటకి నిద్రలేచిన గాథ అరవింద యెప్పుడు లేచిందో తెలియదు యే రాత్రివేళలో తనపక్కనుంచి వెళ్ళిపోయినుకుంటూ అడిగింది. ఇద్దరిమధ్య రాజీ కుదరకపోతే శేఖరం క్యాంప్‌కు యెలా వెళ్తాడు.

ఆగంతుకికే స్నానం అది కావించుకుని యీమధ్య డీలా బుద్ధమంత్రాలా పుస్తకం చదువుకుంటూ యెంతో కూర్చుంటుంది.

"యేమండీ మాట్లాడరా?"

"యేం కావాలో చెప్పాలి?"

"రాత్రి కాలం యెన్నిగంటల వరకూ కాలా కేసింది(?)"

"రాత్రంత" చదువుతున్న పుస్తకం పేజీలు తిప్పి యేదో ముఖ్య విషయం చూస్తున్నట్టుగా అంది అరవింద.

మనసులో మాట

"ఏవానీ యెవరూ ముంగురుల వచ్చారు ం టికి- అనాకోం వద్దులే-పూర్ణిమ యెవరు చెప్ప కున్నారు-" సమ వయస్కురాలయిన రాధకి శెలవల్లో అని వచ్చినా యీ పదిరోజుల్లో బాగా చనువు యేర్పడిపోయింది. అరవింద గూడ మగో సమ ంగా అయితే అనం దించేది-కానిరాధ తను మప్పపోవాలని దృఢ నిశ్చయం చేసుకుని కూర్చున్న భావన కనుపు తోంది.

"యెవరికీ యెవరూ చెప్పకోలేదు. అసలు మాట్లాడుకోనే లేదు సరేనా?" చూస్తున్న పుస్తకాన్ని కుర్చీలో గిరాటుకొట్టి లేచి పోయింది అరవింద

"నువ్వేలే-అబ్బో! అన్నయ్యకి అమాత్రం సరసం గూడా నా?"

నవ్వుకుంటూ బ్రష్ తీసుకుని బాత్ రూం వైపు వెళ్ళిపోయింది రాధ. కుమ్మరింపటి పోతున్న అరవింద ఆగికోపంగా వెనక్కి తిరిగి చూడటం రాధ గూడలేదు.

* * *

మూడురోజులు గడచి పోయినాయి. మనసులో మంటలు మండుతున్నా, రెండు రోజులుండిపోయే రాధముందు బెటపడటం యిష్టంలేని అరవింద పైకి నవ్వుతూనే వుండి పోయింది. నాలుగో రోజు సాయంత్రం రాధ తల్లి దగ్గరనుంచి వుత్తరం వచ్చింది. ఆరోగ్యం బాగుండటం లేదని డాక్టర్లు ఆపరేషన్ అవుతుందేమో అంటున్నారని రాధని వెంటనే బయలుదేరి రావలసిందిగా కోరుతూ యేమీ అనుకోవద్దని అరవిందను చెప్పమని వీలయితే శెలవు పెట్టి ఓ పదిరోజులు శేఖర్ని అరవిందని వెంటబెట్టుకుని తీసుకురమ్మని కోరుతూ వ్రాసింది తల్లి. యెప్పుడూ ఆరోగ్యం సరిగ్గా లేక పోతే తండ్రిపడే ఖంగారు తెలుసుకున్న రాధ ఆరాత్రే ప్రయాణం అయింది

రాధ వెళ్ళిపోయింది. స్టేషన్నుంచి అరవింద ఒంటరిగా ఒక్కర్తే తిరిగివచ్చింది. ట్రెయిన్ కదిలిపోతుండగా రాధ అరవింద చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నయ్యా రాగానే తప్పకుండా యిద్దరూ ఓ పదిరోజులు శెలవుపెట్టి రావాలని బొంబాయిలో చూపెట్టవలసింది చాలా వున్నాయని తప్పకుండా వచ్చి తీరాలని వేడుకుంది. ఈ నిశ్చితో అంటే సరదాలు కూడా నా-తీరెను అనుకుంది అరవింద. శేఖర్ ఆఫీసు వాళ్ళకి 20 రోజులు క్యాంప్ లోనే వుంటారు. ఇప్పుడు తను గూడా అతనితో యెక్కడికి వస్తే అక్కడికి వెళ్ళవచ్చు అనుకుని మురిసిపోయింది అరవింద. దేశాలు చూడాలంటే తనకెంత యిష్టం. చేతుల్లో వుండగూడ అనుభవించలేక పోతోంది తనకి రెక్కలుంటే ఉదకమండలమో నాగార్జునసాగర్ లాంటి డామ్ ప్రాంతాల్లోనో ఓ కారుచేసి మధ్యాహ్నానికి అరకులోయల్లో వున్న కరకురాళ్ళ మధ్య విశ్రాంతి తీసుకుని సాయంత్రానికి అజంతా యెల్లోరా చూసుకుని రాత్రికి వెన్నెల్లో నవ్వుతున్న తాజమహల్ సౌందర్యాన్ని అనుభవించి మనోహరంగా హిమాలయాలకి ఎగిరిపోదూ! అప్పుడప్పుడు ... లేదా. శేఖర్ యే క్యాంపులో బెంగుళూరో గూడా వెళ్తాడులా వుంది. అసలు బెండలు యెక్కడికో వెళ్ళేది. తనకు తెలిసీ తెలియక, యెవరినా వింటే నవ్వుతే నవ్వుతారు. అతిశయోక్తి అనుకుంటారు గూడా. యిప్పుడింటి కెళ్ళి రోజు చేయాల్సి. యేమీ లేదు. వండి పెట్టిన అన్నం తిని కళ్ళు మూసుకుని పడుకోవటం. అప్పుడెంత నిద్ర



కం గా అనిపిస్తోంది జీవితం. తను కోరుకున్న జీవితం యేమిటి. యిప్పుడను భరిస్తోంది యేమిటి. ఇంత పెద్ద ఆఫీసరు భార్యనవుతానని కల్లో కూడా అనుకోలేదు. అప్రూవను. ఆఫీసరు భార్యగా అన్ని సౌకర్యాలు చంపుకుని పంజరంలో పక్షిలా వుండాలని కూడా అనుకోలేదు. శేఖరం బహుశా ఇలాటివాడని తనేమా ప్రేమ వ్యూహించినా తనీ పెళ్ళికి వచ్చినా ఒప్పుకునేది గాదు. హోదా, డబ్బు, గౌరవం యివి తప్ప అతనికి తెలిసింది యింకోటి లేదేమో. శేఖరం యేం చేస్తుంటాడిప్పుడు. ఫారెన్ రెస్ట్ హౌస్ లో కూర్చుని కాగితాలు చూసుకుంటూనో లేక యే టిక్ ప్లాం చేస్తున్నారో, అది గాకుండా యిలా యెక్కడో వుండవలసింది ఈవినంగా గాదు, ఆమూల సిగరలా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వుండకూడదని అధికారయుతంగా వాలిపోతూ వుంటాడు. ఫీల్ లో తానుగాటి అతని నిగ్రహం గబగబా అంగలు వేస్తుకుంటూ చకచకా నడుస్తుంటే పక్కవాళ్ళు నడవలేక నడుస్తే వేగ పడే అవస్థ భావయుక్త వర్ణించి చెప్పుంటే వినాలి ఇహ అమనిషి అ. లే. కాగితాలు, ఇవస్పెక్షన్లు. టూర్లు, ఆఫీసు వాటికి మించి మరోపనికి అతని జీవితంలో భాగంలేదు. ఇక్కడికే అవి చాలీచాలని అడకోంపలో వున్నట్లు యిరుక్కు యిర క్కుని వున్నట్లు వుంటాయి. యే వ్యక్తి చూసినా యీ అర్జెంట్లలో యే పుస్తకం చదువుతోనో. లేక కాగితాలు చూసుకుంటూనో తప్ప శేఖర్ తనకి పతిగా యెప్పుడూ కన్పించలేదు. పెళ్ళయిన అర్జెంట్లకి ఆఫీస్ పెళ్ళాకటంలోగల బుద్ధి తక్కువతనం గుర్తించిన అరవింద తెంపలు వేసుకుంది. దీనికోసమేనా అనవాళ్ళందరూ కానాలని గోలచేశారు. ఆనిక్కడ యిలా క్షణం తోచకుండా పరమకష్టంగా గడుస్తుంది, అక్కడ శేఖరం, అతనికేం నిశ్చింతగా. గడిచిన చెప్పుకుంటూ వచ్చేవాడప్పుడు భాగంగా వుండివుండను. ఈసంత నిర్లక్ష్యం. అరవిందకి ఒళ్ళు మండా మొట్టికప్పుతున్నట్లనిపించింది. ఇంకా వారం రోజుల యేలా గడిపడం యిలాగే రోజు తను యీ వారం రోజులు బెంగుళూరు వెళ్లి అక్కయ్యింటి యేమయినా వుండాల్సి ఒకసారి అడ్డప్పడి మాటకుంటే మండి పడ్డాడు. అయితే తనకేమిటి భయం? తన ప్రాణదివ్యాలు వివాహాల చెప్పలేని ప్రపంచం అతనేం చేస్తాడో చూస్తాను. ఒకటి రెండు యిలాగే యీ విధంగా గడిచిన అంతా చెప్పి తానేం చేయలేనని గర్వంగా చెప్పిన అనుకుంటూ యిలా ఆలోచిస్తూ వాళ్ళ వచ్చేంతలో అనిపించింది. మీ ఆ రెండు క్యాంప్ వెళ్ళిపోయాకని గెంటుకున్నాడు వెళ్ళిపోయింది, ఆ తర్వాత చూడవచ్చు.

(ఇంకా వుంది)



రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ 5—41.73 మీటర్లు
పైన రాత్రి 6-30 నుంచి 6-45 గంటలవరకు వినండి.

వనితాలోకం



మనలో-మనం:

కుటుంబ నియంత్రణం

అన్నంరాజు రమణమ్మ

కుటుంబ నియంత్రణ. కుటుంబ పరిమితి, అనుపదాలు, "ఫామిలీ ప్లానింగ్" అను యింగ్లీషు మాటకు పర్యాయపదము లుగా యీనాడు వాడబడుచున్నవి. అపరిమితంగా పెరుగుతున్న జనాభా సంఖ్యను నేటి. కాల పరిస్థితులనుబట్టి, పరిమితం చేయటం, యీనాడు ప్రపంచంలో, ముఖ్యంగా మన ఆసియా దేశాలలోగల ఆర్థిక, సాంఘిక సమస్యల్లో ఒక్కటి ప్రధానమైనదిగా పరిణమించినది.

సుప్రసిద్ధ ప్రపంచచరిత్రకారుడగు ప్రొఫెసర్ "టాయిన్ బీ" ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్" సంస్థ తరఫున జరుగబడిన తమ ప్రసంగాల్లో నొక దానియందు ప్రపంచ మందలి జనాభా పెరుగుదల పై వ్యాఖ్యానిస్తూ, యీ నాటి మానవ సమాజానికి, నాగరికతకు, సంస్కృతికి, మానవ జాతి మనుగడకు కుటుంబ నియంత్రణ పనులు జరిపి, జనాభా పెరుగుదలను పరిమితం చేయుట అతిప్రధానమగు విషయమని ఉద్ఘాటించారు.

ఈ నాటి మనభారతదేశం యీ విషయం గుర్తించి కుటుంబ నియంత్రణను ప్రచారం లోనికి తెచ్చుచున్నది. శాస్త్ర విజ్ఞానం, నాగరికత, అభివృద్ధి గాంచిన కొలది, మానవుడు ప్రకృతిశక్తు లను తన అధీనం గావించుకొని ఉపయోగించుచున్నాడు. ఈ నాటి ప్రపంచంలోని వివిధ దేశాలూ, ఆర్థికాభివృద్ధికొరకు తీవ్రముగకృషిని సల్పుతున్నవి. మన భారతదేశం అనేక రంగాల్లో, ముఖ్యంగా ఆర్థికంగా ప్రపంచంలో అనేక దేశాలకంటె వెనుకబడిన దేశం. ఈ నాటి మన ప్రభుత్వం సామాన్య ప్రజల ఆర్థికాభివృద్ధికీ. జీవన ప్రమాణాల (Standard of living) పెరుగుదలను సాధించుటకూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నానికి ఈ సామాన్య కుటుంబ నియంత్రణ, ఆవశ్యకత, అవసరం, గుర్తించి, అమలులోనికి తెచ్చుటయెంతైనా అవసరం.

ఈ నాటి మన దేశంలో, మనసంఘంలో ముఖ్యంగా వున్న మధ్య తరగతి కుటుంబాల దైనందిన జీవితంలో చాలీ చాలని ఆదాయం, పెట్టి, పోషించవలసి వచ్చిన పిల్లల సంఖ్య అనారోగ్యాలూ, అసమర్థత, మొదలగువానితో నిస్సహాయులై పరిస్థితులకు బానిసల జీవితాలను గడుపువారిని యెంతమందినో చూస్తున్నాము. మనకుటుంబాల్లో, ఈ రోజుల్లో వివాహాలు. పదహారు మిది సంవత్సరాల స్త్రీలకూ, ఇరవై అయిదు సంవత్సరాలలోపు పురుషులకూ పెండ్లిండ్లు జరపుట ఆచారంగా వున్నది ఈ ప్రాయంనుండి రెండు సంవత్సరములకు వకరు చొప్పున కుటుంబపు జనసంఖ్య ఎనిమిది, లేక పదిమంది పిల్లల వరకూ వృద్ధిచెందటం సామాన్యం.

మధ్యతరగతి సంసారానికి చెందిన యువకుడు ఎ. బి. యే. వో వ్యాసయి స్కూల్ టీచర్ గనో క్లర్కుగనో, జీవితంలో ప్రవేశిస్తాడు. యుక్తవయస్సునందే అతనిని గృహస్థును చేయుటకు తల్లిదండ్రులు వివాహం చేస్తారు. నూరు, లేక నూటయాభై జీతం తెచ్చుకునే అతను జీవితం ఒకరకమైన సమాధానంతో ప్రారంభిస్తాడు. తల్లిదండ్రుల సంసారభారం, మొదలగు యితర బాధ్యతలున్న వారికి ఆరంభం నుండే సమస్యలు యెదురవుతాయి. ఒక మాదిరి పట్నంలో వుంటే యిటువంటి సంసారి పదిహేను యిరవై రూపాయి యింటద్దె, బియ్యం, పప్పు, వుప్పు, మొదలగు భోజనసామగ్రి యాత్రై, వంటచెరకు, చాకలిఖర్చు, అప్పుడప్పుడు కొనుక్కునే బట్టలు మొదలగు ఇతర ఖర్చులకు మిగిలిన డబ్బు. తోటాతోటిగా సరిపోతుంది ఇక పిల్లలు పుట్టడంతో వారికి సంసారంలో అదనపు ఖర్చులు ప్రారంభమవుతాయి. పిల్లలకు పాలు వారికి బట్టలు, ఓటికి మాటికి వచ్చే సుస్తీలకు వైద్య సహాయం పొందవలసిన అవసరమవుతాయి. సంసారంలో పిల్లలసంఖ్య పెరిగి, పిల్లలు పెరిగిన కొలదీ ఖర్చులు పెరుగుతాయి. పిల్లలకు స్కూలు జీతాలు, పుస్తకాలు, అవసరమవుతాయి. భోజనపు ఖర్చు పెరుగుతుంది రెండు మూడు గదులలో యిమిడిన సంసారానికి యిల్లు యిరుకవుతుంది. వ్యయంతో బాటు పెరుగని ఆదాయానికీ పొంతన కుదర్చడానికి భగీరథ ప్రయత్నం చేసినా, సంసారి విఫలుడవుతాడు. "మంది యెక్కువైతే మజ్జిగ పల్చనవుతుంది." భార్యా బిడ్డలకు జీవితావసరాలను తగినట్లు సమకూర్చలేక సంసారి నిరాశ, నిస్పృహాలకులోనవుతాడు. ఇటి పరిస్థితిలో ఆపిల్లల పెండ్లిండ్లూ పిల్లలపై చదువులూ, సంసారానికి క్లిష్ట సమస్యలుగ పరిణమించుతవి. ఇటి సంసారాల్లో పిల్లలకుగూడ ఆర్థికంగా వున్నత స్థాయికి పోగల అవకాశాలు లభించక వారు కూడ తమ తల్లిదండ్రులకు వలెనే యిరుకు యిబ్బందులతో గూడిన జీవితం గడపవలసిన వారవుతారు. ఇట్టి పరిస్థితులను కుటుంబ నియంత్రణ తొలగించగలదు.

ఒక నియమిత పథకం ప్రకారం సంతానం కలిగిన యెడల, (నాలుగు సంవత్సరములు, లేక ఐదు సంవత్సరముల తారతమ్యంతో) రెండవ బిడ్డ కలుగునప్పటికి. మొదటి బిడ్డ అవసరాలు కొంతవరకు తీరుతాయి. ఎవరి కా బిడ్డను ప్రత్యేక శ్రద్ధతో సదుపాయాలతో పెంచగల అవకాశం వుంటుంది. ఒకే సారి యిద్ద

నగలా, మగువలా
రోజురోజుకీ మారుతున్న మోజులా

ఎం. ప్రభావతి

మనలో కొందరికి ఓ దౌర్బల్యం వుంది: ఆభరణాలు, చీరలు కొందరైనవాటికి ఎంత డబ్బయినా సరే రాబోయేముందు ఆలోచించకుండా ఖర్చుపెట్టేయటం, తర్వాత బాధ పడటమూను. ఈ నగ కొందని అనక, ఆనగ కొందని ఈనగా ఇట్లా పోతూవుంటే మారుతూనే వుంటారు. డబ్బువుండి ఏవిధంగానూ ఖర్చుకాని ధనవంతులైతే ఎన్నివిధాల మార్చినా బాధ అనిపించదు కాని 'పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లు' వాళ్ళని చూసి మధ్యతరగతి స్త్రీలుకూడ ప్రక్కింటి పార్వతమ్మ కొత్తరకం దుద్దులు చేయించుకుందని, ఎదురింటి మీనాక్షి పాలిగూళ్ళ నెక్లెస్ చేయించుకుందని తనుకూడ అటువంటివి చేయించుకోవాలని తహతహలాడితే కుదురుతుందా? పైగా చేయించుకున్న వస్తువుయొక్క క్రొత్తదనం మాయకముందే మార్కెట్లో కొద్దిగా క్రొత్తరకం వస్తువు వచ్చిందంటే ఆ క్రొత్తవస్తువుమీదే మోజు చూపుతుంటారు చాలమంది వనితలు. అది ఒక ఆభరణమే కానివ్వండి లేదా చీరే కానివ్వండి క్రొత్తలో ఎప్పుడూ దానిని విడువరు. కొత్త పాతబడేటప్పటికి 'క్రొత్త వింత పాతరోత' అన్న సామెతను స్థిరం చేసేస్తారు.

ఈమధ్య ఎవరిమెడలో చూసినా మామిడి పిందెలు, సన్నజాజులు నెక్లెస్‌లు కనిపించేవి. ఒక్కొక్కదానికి పాతికరూపాయలు మజూరీ ఇచ్చి మరీ చేయించుకునేవారు. ఇప్పుడవి ఎవరూ పెట్టడంలేదు. వాటి స్థానాలను పాలిగూళ్ళ నెక్లెస్‌లూ ఇంకా క్రొత్త క్రొత్త రకాలూ వచ్చి ఆక్రమిస్తున్నాయి. కొన్నాళ్ళుపోతే అవికూడా పాతబడి మరొక కొత్తరకం వస్తాయేమో!

నగలమీద మోజు వుండటం సహజమే కాని మరీ అంత విపరీతంగా వుంటేనే చిక్కులు వస్తాయి. నగలు నగలు అన్నంత లోనే పూరికే రావుకదా! కొందరు ఆ వారికి నగలు చేయించుకునే తాహతు లేకపోయినా వస్తువు ఎరువుపట్టుకెళ్ళే గురలవాటు వుంటుంది దానంత చెడ్డలవాటు మరేదీలేదని నా అభిప్రాయం. ఇట్లా ఎరువు తీసుకెళ్ళటంలో ఎన్నో చిక్కులున్నాయి. ఎవరినన్నా ఒక ఆభరణం ఎరువుతీసుకెళ్ళి మనుకోండి, ఎవరన్నా ఓ అమ్మలక్క "మీ మెడలోని వస్తువు ఎన్ని కాసులు, ఎక్కడ చేయించారు దానికి మజూరీ ఏమిచ్చారు?" అని అడుగుతే మనము ఏమని చెప్పగలము. ఒకవేళ చెప్తామన్నా ఆవస్తువు యొక్క వివరాలు తెలిస్తేగా చెప్పటానికి. అందుకనే నోరు విప్పకూడదనే వస్తుంది. లేదామనకుతోచినఅబద్ధమన్నా చెప్పేస్తాము ఖర్మంజాలక ఆ వస్తువుకాస్తా ఎక్కడైనా జారిపోతే ఇక వాళ్ళకసలు చెప్పలేము. అందులో పెళ్ళిళ్ళకువెళ్ళేవారు, తీర్థాలకువెళ్ళేవారూ ఎరువు వస్తువులు దిట్టంగా ధరించి మరీ వెళ్తుంటారు. సాధారణంగా ఇటువంటిచోటే వస్తువులు మాయమయ్యేది. వస్తువు గురించి వాకబు చేదామంటే క్రొత్తచోటు, క్రొత్త ముఖాలు. ఎవరిని అనగలము? ఒకవేళ నోరుజారి అడిగినా "మీ ఇండ్లకు వచ్చి నంగనాచిదొంగతనం చేశారా" అని ఎగురు మనల్నే రాగిచేసి అల్లరిపెట్టారు. దొంగ లెవరో దొరలెవరో మనకెట్లా తెలుస్తుంది? వస్తువు పోయిందికాక ఈబాధ ఒకటి చుట్టు


పిల్లలను పోతపాలతో పెంచడం, ఒకేవారి యిద్దరు పిల్లలను పెండింగు చేయడం మొదలగు పరిస్థితులు కలుగవు.

పిల్లల సంఖ్యను కొంతవరకు, కొంత వయస్సు వచ్చేవరకు, పరిమితంచేసి నియమించుకొనుటవలన పెద్దవయసులో పిల్లల పెంపకం బాధ్యత. సంసారపు ఆర్థిక చిక్కులు తొలగుతాయి. వయసుమీరిన తరుణంవరకూ పిల్లలు కలిగిన తలిదండ్రుల వృద్ధాప్యంలో తము, తమతో పాటు చిన్న పిల్లలు యితరులపై ఆధారపడు వగత్యం కలుగుతుంది. పరిమితమైన కుటుంబాల్లో అట్లుకాక గృహయజమానికి సంపాదించు శక్తివున్న సమయంలోనే పిలలను పైకి తెచ్చి సంపాయించు తరుణంలోనే వృద్ధాప్యంకొరకు కొంతడబ్బు వెనుక వేసకొనుటకు వీలవుతుంది. కుటుంబపు ఆదాయాన్ని పిల్లల అభివృద్ధికి వినియోగించుటకు వీలవుతుంది. పెద్దవయసులో అధికమయిన యిబ్బందులు లేక జీవితం సుఖంగా గడుస్తుంది. తాము అనేక కష్టనిష్ఠూరములకోర్చియైనా వున్న ఒకరిద్దరు పిల్లలను పైకితీసుకుని వచ్చే తలిదండ్రులను చూస్తూవుంటాము. పదిమంది పిల్లలుగల వారికి సామాన్యంగా తగినశక్తి, ఉత్సాహము, లోపిస్తూ వుంటాయి.

ఆర్థికంగా వున్నతస్థాయికి చెందిన కుటుంబాలకూడా, కుటుంబపరిమితి, కుటుంబ నియంత్రణ, మేలుచేయగలవు. పెద్దపెద్ద సంసారాలను నిర్వహించడంలో తలమిమించిన భారాలు పైనబడి సంపన్నకుటుంబాలుకూడా చివరికి చితికిపోవడం యెన్నోచోట్ల జరుగుతూ వుంటుంది.

ఐతే. యీ కుటుంబనియంత్రణసమస్యపై జనాభిప్రాయం బహువిధంగా వుంటున్నది. కుటుంబ నియంత్రణ, అసహజమని, ప్రకృతి విరుద్ధమని అనేకులు వ్యతిరేకిస్తారు. ఈకాలం సంపత్సమృద్ధిపై పాడిపంటలతో తులతూగు తరుణంలో అనేక సంతానం, జనాభా అభివృద్ధి దేశానికీ, సంఘానికీ బాధాదాయకములే. ప్రాచీనకాలంలో మనదేశంలోనూ, రష్యా జర్మనీ, మొదలగు యూరోపియన్ దేశాలోనూ, అధిక సంతానోత్పత్తి ప్రోత్సహించబడినది కాని యీనాడటిపరిస్థితి మారింది. ప్రపంచంలోని ఆహారపుకొరత యేర్పడుతుందనే భయం వ్యాపిస్తూ వున్నది. పరిశ్రమల అభివృద్ధి, పాశ్చాత్యనాగరికత వ్యాప్తి, మన జీవనవిధానంలో మార్పు కలిగించినవి. మన నిత్యజీవితావసరాలు అమితంగా పెరిగినవి. మనదేశంలో సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు అత్యవసరంగా పెరుగవలసిన పరిస్థితి యేర్పడినది. మనదేశం ఆర్థికంగా ఇతరదేశాలతో సమంగా తులతూగగలిగినన్నా. సామాన్యప్రజలు సుఖవంతముగు జీవనం గడుపవలెనన్నా దేశవ్యాప్తంగా కుటుంబనియంత్రణ అమలులోనికి వచ్చుట అత్యవసరం. మన ప్రభుత్వం. వైద్యశాస్త్రం యీవిషయంపై విజ్ఞానాన్ని సామాన్యప్రజలకు అందజేస్తున్నాయి వ్యక్తిగతమైన యీ సమస్యను పరిష్కరించబడిందా, మనం సంఘక్షేమానికీ, దేశక్షేమానికీ, సహాయపడ వారమవుతాము. ★





విజయనగరంలో ఇటీవల మహిళామండలి వార్షికోత్సవం జరిగింది. వినోద వేషధారణంతో బహుమతి పొందిన కుమారి కుంజాల.

ఇదే వార్షికోత్సవంలో వినోద వేషధారణకు బహుమతి పొందిన శ్రీమతి పద్మిని (చాకలిదాని వేషం)

ఉంటుంది అదే స్వంతఆభరణమైతే శాశ్వ [illegible] తమ [illegible] జోడించుకుని ఉంచుకుంటారు. ఎరువు తెచ్చుకొన్న వస్తువే అయితే [illegible] అంచనాలో [illegible] ఇవ్వాలి, జాగ్రత్త చేయించుకున్న కొంత తప్పదు. ముఖ్యంగా [illegible] ధరించాల్సివస్తుంది.

అమ్మాయిలకు ఒక కథ ఉదహరిస్తాను. ఇద్దరు స్నేహితురాళ్ళు. ఒకమ్మాయి ధనవంతురాలు, ఒకమ్మాయి మధ్యతరగతి కుటుంబీకురాలు. ఆ రెండో అమ్మాయికి నగలంటే మహా ఆపేక్ష, చేయించుకుందామంటే [illegible] ఇంక నగలేమి చేయించుకుంటుంది. ఒకసారి ఆ అమ్మాయి పెండ్లికి వెళ్ళవలసివస్తుంది. స్నేహితురాలి దగ్గర ముత్యాలహారం ఎరువు పెట్టమని పెండ్లికి వెళ్తుంది. దురదృష్టవశాత్తు ఎరువు పెట్టుకొన్న వస్తువు కాస్త పోతుంది. ఆ కష్టంతో నానా అవస్థలుపడి ఎట్లాగో ఆ ముత్యాలహారంలాంటిదే చేయించి ఇచ్చేస్తుంది. ఆ అమ్మాయి కొంతకాలం తరువాత, ఒకసారి ఏదో మాటల సందర్భంలో "నీ ముత్యాలహారానికి ఎంత ఖర్చు అయింది?" అని స్నేహితురాలు అడుగుతుంది. "ఏమీ ఎంతో కాలేదు, అది ఇమిటేషన్ ముత్యాలు. [illegible] అని తేలిగ్గా చెప్తుంది ఆ అమ్మాయి. ఈ మాటతో స్నేహితురాలు తల తిరిగిపోతుంది. ఇట్లాగే ఉంటుంది ఎరువు వస్తువులతో వచ్చే బాధలు. ఇది కనిపెట్టే పెద్దలు ఒకచోట:

"ఎరువునగ బరువుచేటు
తీయాల్సి పెట్టా తీపులచేటు
అది పోతే అప్పులచేటు"

అని అన్నారు. కొందరు కొందరికి పెండ్లి అంటే ఎరువు పట్టుకెళ్ళి వస్తువు మళ్ళీ అడిగేటంతకూడా ఇవ్వలేరు. కొందరికి [illegible] అయినా విశేషం లేకుండానే ఎరువులకు వస్తుంటారు. వాళ్ళకు వస్తువు ఎరువు ఇచ్చుకోవడమంటే మంచినీళ్ళప్రాయంగా ఎంచుకుంటారు.

నగలు కొనేవాళ్ళు చేయించుకొనేవాళ్ళు, చేయించుకోలేక [illegible] వస్తువుల [illegible] చేస్తూ [illegible] వాళ్ళు [illegible] పడుతూ ఇతరులకు బాధ పెడుతూ ఉంటారు.

ఇక బాగా నగలున్నవాళ్ళు వాటిని పెట్టుకోలేక తీసి దాయలేక దాచినా వాటిని ఏ దొంగలు ఎత్తుకుపోతారో అని ప్రాణాలన్నీ వాటిమీదే పెట్టి నానా అవస్థలూ పడుతుంటారు. అటూ ఇటూ కాకుండా [illegible] వాళ్లు వస్తువు చేయించుకోలేక, వస్తువుల మీద ఆపేక్ష చంపుకోలేక, ఎరువు వస్తువులు తెచ్చుకొని నగలమీద ప్రేమ తీర్చుకుంటుంటారు. నగలు లేకపోతే పెళ్ళిళ్ళలో ఏ పాటిగా [illegible] లేదని, వాళ్ళల్లా చిన్న చూపు చూస్తారని నగలులేని ఇల్లాలు మహా బాధపడుతుంది. అట్లా లేని గొప్పలకోసం ఎరువు వస్తువులు ధరించేకంటె ఉన్నదానితో సంతృప్తి పడితే ఏ బాధలూ ఉండవు. [illegible] కంటినిండా [illegible] ఉంటే, అదే ఎన్నో నగలు పెట్టు. అంతే కాని నగలు అలంకరించుకున్నంతలో ఏ లేని అందము వస్తుందనీ, నగలు లేకపోతే ఉన్న అందము పోతుందనీ భావించటం [illegible] తగదు అంటూ [illegible]

పాకశాల:

కేరెట్ తో రకరకాలు

కేరెటు వంటికి చాలా మంచిది. దీనితో చాలా రకాలు చేసుకోవచ్చు. ఈ దుంపలు చాలా మంది పచ్చివి తింటారు. దీనిలో చిలకడ దుంపల మాదిరి తీపి వుంటుంది. ఏ రకం చేసినా ముందర ఈ దుంపలు కడిగి ఎండుకొబ్బరి కోరంతో కోరి పెట్టుకోవాలి. కొన్ని రకాలు, చేసే పద్ధతి కింద ఇస్తున్నాను చేసి చూడండి.

కేరెటుతో లౌజు (లస్కోరా.)

½ శేరు కేరెటు దుంపలు.
½ శేరు చిక్కని పాలు.
½ శేరు పంచదార.
1/8 శేరు నెయ్యి.
½ తులం ఏలక్కాయల పొడి.
1 తులం జీడి పప్పు.

ముందర కుంపటిలో గిన్నె పెట్టి జీడిపప్పు వేయించి తీసుకోవాలి తరవాత కేరెటు కోరూ, పాలు కలిపి పెట్టాలి. పాలు ఇగిరే దాకా వుడకనివ్వాలి. తరవాత అందులో పంచదార, జీడిపప్పు ఏలకుపొడి వేసి సన్నని సెగమీద వుంచాలి. పంచదార కొంచెం పాకం రాగానే (అంటే చేతిలో ముట్టుకుంటే అంటుకోకూడదు) దించెయ్యాలి. ఇది చాలా బాగుంటుంది. 2, 3 రోజులు నిలవకూడా వుంటుంది.

కేరెట్టుతో పెరుగు పచ్చడి

½ శేరు కేరెటు దుంపలు.
½ శేరు పెరుగు
6 పచ్చిమిరపకాయలు
3 వుల్లిపాయలు (నీరుల్లి).

ముందర పెరుగులో ఉప్పు, పసుపూ వెయ్యాలి. తరవాత గిన్నెలో కొంచెం డాల్డాకాని, నెయ్యికాని వేసి కేరెటు కోరూ, ఉల్లిపాయ ముక్కలు, మిరపకాయ ముక్కలూ వేసి వేయించాలి. వేగిన తరువాత పెరుగులో కలిపి కొంచెం ఆవాలు, రెండు ఎండుమిరపకాయలు, కొంచెం మెంతులూ పోపు వేయించి కలపాలి. (పెరుగు కమ్మగా వుంటే బావుంటుంది)

కేరెటు సాంబారు

¼ శేరు కేరెటు దుంపలు.
½ చిప్ప పచ్చి కొబ్బరి
1/8 శేరు కందిపప్పు.
4 ఉల్లిపాయలు.
కొంచెం ధనియాలు, మిరియాలు, 2 పచ్చిమిరపకాయలు కూడా కావాలి.

ముందర పప్పు బాగా వుడకనివ్వాలి. దానిలో చింతపండు పులుసు పోసి కేరెటు కోరూ, ఉల్లిపాయ ముక్కలూ, పచ్చిమిరపకాయ ముక్కలూ వెయ్యాలి. ధనియాలూ, మిరియాలూ వేయించి కొబ్బరికూడా వేసి నూరి ఆ ముద్ద అందులో వెయ్యాలి. కొంచెం పసుపూ, తగినంత ఉప్పూ వేసి బాగా వుడకనియ్యాలి. ఇది అన్నంలోకే కాక ఇడ్లీ, దోసెల్లోకికూడా బాగుంటుంది.

కేరెటుతో పప్పుకూర

½ శేరు కేరెటు దుంపలు.
1/8 శేరు పెసరపప్పు.
4 ఎండుమిరపకాయలు.

పప్పు ముందర వుడకించుకోవాలి. కొంచెం పలుకుగా వుండగానే కేరెటు కోరు వెయ్యాలి బాగా వుడికాక, కొంచెం మినప్పప్పు, ఆవాలు, మిరపకాయ ముక్కలూ వేయించి అందులో కలపాలి. దానిలో, తగినంత వుప్పు వేసుకోవాలి. ఇష్టమైనవారు ఇంగువకూడా వేసుకోవచ్చు.

కేరెట్టుతో మజ్జిగపులుసు

½ శేరు కేరెట్టు
½ శేరు పెరుగు
4 పచ్చిమిరపకాయలు.

కేరెటుకోరు నీరు పోసి బాగా మెత్తగా వుడకనివ్వాలి. తరువాత పెరుగు మజ్జిగగా చిలికి దానిలో పొయ్యాలి. పచ్చిమిరపకాయలూ, కొంచెం ధనియాలు శెనగపప్పు పచ్చివి నూరి దానిలో కలపాలి. కొంచెం ఆవాలు, జీలకర్ర, 2 ఎండుమిరపకాయలు, వేయించి కలపాలి దింపేసాక తగినంత వుప్పు వేయాలి ముందర వేస్తే మజ్జిగ విరిగిపోతుంది.

కేరెట్టు కూర, వొరుగు

½ శేరు కేరెట్టు.
½ తులం చింతపండు.
2 పచ్చిమిరపకాయలు.

కేరెటు సన్నగా ముక్కలు (కింద తరగాలి. ఈ ముక్కల్ని చింతపండు పులుసుతో వుడకనివ్వాలి తరవాత మినపప్పూ, శెనగపప్పూ, ఆవాలూ, రెండు ఎండుమిరపకాయలూ, పచ్చిమిరపకాయ ముక్కలు వేయించి ఆ వుడికిన ముక్కల్ని ఇందులో వేయాలి. కొంచెం పసుపూ, ఉప్పూ వేసి పోపు మాడకుండా కుంపటిమీద వుంచాలి.

1, 2 శేరు కేరెటు దుంపలు ఎండుకొబ్బరి కోరంతో కోరి 1 గంట వుప్పు నీళ్ళల్లో నాననివ్వాలి. తరవాత చాటలో పోసి బాగా ఎండనివ్వాలి. ఎంత ఎండితే అంత బాగుంటుంది. ఈ వొరుగు డాల్డాలో కాని, నెయ్యిలో కాని వేయిస్తే చాలా బాగుంటుంది. చాల రోజులు నిలవకూడా వుంటుంది. యర్రమిల్లి సీతామహాలక్ష్మి.★

ఎప్పుడూ ఇంతే—29 శంకర్



హరివంశము

(31-వ పేజీ తరువాయి)

సర్వ ఉత్పత్తులకు ప్రధానకారణానివి. ఆకేవ జగద్బీజకారణుడివి. కాలాగ్రజుడివి. జగత్తును పాలియించవచ్చినా, నీవువశించవు నిల్చి వుంటావు. అట్టి నీవు నిన్ను తెలుసుకోలేక ఇట్లా మాట్లాడుతున్నావు రామా! ఆకాశం నీశిరస్సు, మేఘాలు కేశపాశాలు, భూమి పాదం, అనంతమైనవహ్ని నీవక్త్రం. చంద్రుడు నీమనస్సు, శ్వసితం సమీరణం, బాహువులు దిక్కులు. బలరామా! నిన్ను నీవు గుర్తుకు తెచ్చుకో. నీకు నాకు భేదంలేదు. నీవు, నేను, భూలోకాను గ్రహార్థం యీమనుష్యభావాన్ని చెంది ఇక్కడవున్నాం. దానిమీద మతి కూడదు. రామా! నీవు సహస్రవక్త్రుడివి, సహస్రబాహుడివి, సహస్రచరణుడివి. నువ్వు పట్టివాడవు కాదు. సహస్రశస్త్రసాధుడివి. అట్టి నీకు ఈ రక్కసుని ఎంతకే వాడి సంరంభం నువ్వు సరకు చేయకు. నీ భుజబలం చూపించు "—అన్నాడే. అప్పుడు బలరామయ్య రోషంతో, ఆ రాక్షసుణ్ణి ఒకపెద్ద గుద్దులు గుద్దాడు. ఆ గుద్దులు భరించలేక ఆ రాక్షసుడు నెత్తురు క్రక్కుకుంటూ క్రిందపడ్డాడు. పడ్డవాడు ఊరుకోవచ్చునా! మళ్లీ రామయ్యమీద కలియబడ్డాడు.

నీ: బావ వస్తేనే గాని వాడు చావలేదు!

శ్రీధాముడు: బావరావడం, చెయ్యి చేసుకోవడం దాకా మిగిలా వుంటాడు! లేదు. వాడు రామయ్యమీద కలియబడగానే, బావ పెద్దపెట్టున సింహనాదం చేశాడు. రామయ్య, వాడూ ద్వంద్వయుద్ధం చేస్తున్నారుగా! మేమంతా దూరంగా నుంచున్నాము. బావ వాళ్ళ దగ్గరకు వెళ్లాడు సింహనాదం చేసుకుంటూ వెళ్లాడేమో ఆ రాక్షసుడు స్తంభించి పోయినాడు. నేను వీడు వెనకట్టే వచ్చిన దగ్గరనుంచి చూస్తూనే వున్నానుగా! బావ అంటే హడలిచచ్చాడు. ఇప్పుడు అసలురూపంతో గూడా బావ అంటే హడలి చచ్చాడు. ఆ దెబ్బకు వాణ్ణి బలరామయ్య ఇంకో నాల్గుతుసులు ఇదికి వదిలి పెట్టేశాడు. బావేమో, పర్వతమంతటి వాడి కళేబరాన్ని, అట్లా అవలీలగా, కందుకాన్ని విసిరినట్లు కాలితో తన్నాడు. అట్లా తన్నేసరికి వాడి కళేబరం కొండపై అక్కడా, అక్కడా, రాలుతుంటూ, అడవిలో చాలాదూరం వెళ్ళిపడింది.

ఈ వృత్తాంతం వినగా నీలకు తాను ఏలోకంలో వున్నాను అనిపించింది. "శ్రీధామా! మనబావ ఎప్పుడొస్తాడురా" అని ప్రశ్నించింది. శ్రీధాముడు ఏమీ చెప్పలేకపోయినాడు. "నీలీ! ఆ ఇద్దరు దేముళ్ళే." అన్నాడు. ఈమాట అనగా వానికి మనస్సులో భారం తొలగిపోయినట్లయింది. వాడికి ఇక నిద్రవస్తున్నది. అప్పటికే ఎంతో పొద్దుపోయింది నీల అన్నది. "శ్రీధామా! నీకు నిద్ర వస్తున్నట్లువుంది, పోయి పడుకో!"

శ్రీధాముడు "నువ్వు బావవచ్చేదాకా కూర్చుంటావా?" అన్నాడు. ఎందుకు అన్నాడో వాడికే తెలియదు. "నాన్నతో చెబుతాను వుండు" అన్నది నీల. "ఇదుగో! నీలీ! ఇప్పుడు మనం చెప్పుకున్న మాటల్లో, ఒక్కమాట నాన్నతో చెప్పినా. నీకు నాకు ఇక సావాసంలేదు. ఇది రహస్యం" అన్నాడు కొంటెగా! భయంగా. నీలకు ఆమాట విన్పించిందో విన్పించలేదు. దాని ఆలోచనలో అది పడిపోయింది. శ్రీధాముడు దానినిచూచి, ఏమీ అనుకొని పోయిపడుకున్నాడు. దూరంగా ఎక్కడో వేణువులు మ్రోగుతున్నట్టు, గాలిలో తేలి ఆకులమీదుగా సంగీతాలు పాడుతున్నాయి. నీలకు ఎప్పుడో నిద్రపట్టింది. ఆ నిద్రలో దానికి ఒకకల వచ్చింది. అన్నీ సముద్రాలు. తాను ఆ సముద్రాలను అన్నింటిని దాటి పోతున్నది. పోగా పోగా పాలసముద్రం వచ్చింది. ఆ సముద్రంలో తనబావే నాల్గుచేతులతో, నాల్గుచేతులలో ఆయుధాలతో, ఒక పెద్దపాము ప్రక్కగా పడుకొని వున్నాడు. నిద్రపోతున్నాడేమో అనుకుంది తాను. నిద్రపోతుంటే ఆయుధాలు ఎట్లా పట్టుకున్నాడనుకుందిమళ్ళీ. దగ్గరకు పోయి చూస్తే నిద్రలో వున్నట్లే వున్నాడు. ఒత్తిగిల్లి పడుకున్నాడు. బావా! అని తాను పిలిచింది. బావ ఇంకా కళ్లు తెరవలేదు. కాని ఆయన వక్షంమీద ఎవరో వుండి కళ్లు తెరిచారు. ఆ ఎవరో ఇంకా లేరు. ఇప్పుడు ఎక్కడనుంచి వచ్చారా! అనుకుంది నీల. ఆకళ్లు తెరిచింది ఎవరో అని చూచింది. ముందు ఎవ్వరూ కనపడలేదు. నీలకు ఆశ్చర్యం వేసింది. ఎవరూ కన్పించరేమి! అనుకుంది. అప్పుడు బావ ఇటు తిరిగాడు. బావ హృదయంమీద ఒక స్త్రీ కన్పించింది. ఈమె నాకన్నా చక్కనిదా! హృదయంమీద ఈమెనునిల్పుకున్నాడు! "ఎవరునువ్వు" అంది నీల "మీ బావను అడుగు" అంది స్త్రీ. బావ నిద్రపోతున్నట్లు నటిస్తున్నాడు. నీలకు కోపం వచ్చింది ముఖం ఎఱ్ఱబడింది. పాలసముద్రంమీద సూర్యోదయంలాగా వుంది అప్పుడు ఆముఖం. ఆ స్త్రీ నవ్వింది. "మీ బావ నన్ను వదిలి వుండలేడు. నీకు ఇట్లా కోపాలువస్తే ఎట్లా?" అంది. నీల "అయితే నేను వెళ్ళి పోతాను" అంది. "మీ బావతో చెప్పి వెళ్ళు" అంది ఆ స్త్రీ. అంతలో బావ లేచాడు. "నీలే! నీలే! ఇక్కడికి ఎందుకు వచ్చావు?" అన్నాడు. "నీ కోసమే వచ్చాను" అంది నీల. బావహృదయం మీద వున్న స్త్రీ నవ్వింది. బావ ఆమెను లెక్కచేయలేదు తాను గూడా నవ్వాడు. "నీలే! నా హృదయాన్ని ఇది నేను పుట్టక ముందు నుంచి ఆక్రమించుకు వుంది." అన్నాడు. నీలకు ఏడుపు వచ్చింది. "నీలా! నీలాలు కురియకు" అంది ఆ స్త్రీ. బావ అన్నాడు: నీలే! నీవు పేరుకు నీలవు. నిజానికి నా మనస్సువు. రా! పరమశివుడు గంగను తలలో ధరించినట్లు నిన్ను నా మనస్సులో ధరిస్తాను." నీల సిగ్గుపడింది. హృదయంమీద వున్న స్త్రీ వంక చూచింది. ఆ స్త్రీ యేమీ కోపం చెందలేదు. "రావే! చెల్లెలా! నేను ఈయన హృదయంలోను, నీవు ఆయన మనస్సులోను కాపురం చేద్దాము" అంది. అని కిలకిలా నవ్వింది. పాలసముద్రాన్ని గిలకొడుతున్నట్లు వుంది ఆ నవ్వు, ఆ నవ్వుకు పాపరేడు లేచి బుసకొట్టాడు. సముద్రంలో కెరటాలు తెల్లని ఆంబోతుల్లాగా లేచాయి వాటిని చూడగా నీలకు భయంవేసింది. మిథిలలో ఆంబోతులు ఇట్లాగే తెల్లగా వున్నాయి నీలకు ఒక్కసారి ఏడ్వాలనిపించింది. బావ అది గ్రహించాడు. భిన్నోష్ఠసంపుటంగా మందస్మితం చేశాడు. అది యేమి మాయో! సముద్రం కెరటాలు తగ్గింది. బావ నవ్వులు మీగడలు తెట్టుకట్టినట్టు, ఆ సముద్రంమీద తెట్లు కట్టాయి తాను వాటిని అట్లా అందిపుచ్చుకొని నోట్లో వేసుకుంది. బావ తన్ను అందిపుచ్చుకొని వామహస్తంతో చుబుకాన్ని ఎత్తి పట్టుకొని, దక్షిణహస్తంతో గల్లంమీద ఒక చపేటం ప్రహరించాడు. తనకు అది కొత్త. బాధ అనిపించింది. ఆ బాధలో మెలకువ వచ్చింది. మెలకువ వచ్చి చూస్తే ఏమీ లేదు. తెలవారుతూ వుంది. కలలోంచి మేల్కొన్న బుద్ధిపోవడం లేదు. ఎవరో తన ప్రక్కన నిలబడి "ఏమే! పిల్లా! ఇక్కడే చెట్టె క్రింద పడుకున్నావు" అంటున్నారు. ఆ వెనుక కొంచెం దూరములో ఎవరో "అదా! అది కుంభకయ్యగారని ఒకరు వున్నారుగదే! వారి అమ్మాయి. ఈ వూళ్ళో కృష్ణయ్య అని వున్నాడు ఒక అబ్బాయి ఆ అబ్బాయిని ప్రేమించి మిథి నుండి పరుగెత్తుకు వచ్చింది!" అంటున్నారు. అప్పటికి నీలకు బాగా మెలకువ వచ్చింది. కన్ను తెరవగా

★ జీవనగంగ ★

23-వ పేజీ తరువాయి

"ఆ రోజులు పోయాయి. చెట్టుకింద తిరాగి మనుష్యులు లేకుండా వున్నాడను కోకండి. ఎవరి బాధలు వారివి."

"ఏముంటాయి? వేళకింత అడుక్కుంటూ. దొరికింది తినుకుంటాడు. అక్కడే చచ్చిపోతాడు. బాదరబందీ ఏముంటుంది?"

"అడుక్కోటం సులువంటారా? చెట్టు కింద ఉండటం సుఖం అంటారా? శ్రమ లేందే ఏదీ లభించదు. ఆఖరికి దొంగతనంలో కూడా శ్రమ ఉంది. బ్రతికటమన్నది అంత సులువైంది కాదు. అంత కష్టమయింది కాబట్టే సుఖాంక్ష భ్రమించి పోయి కష్టాలకి బెదిరిపోతే ఇక అంతే. ఆ ఆత్మహత్య మరొకటి లేదు."

"అన్నీ ఉన్నాయి. తినటానికి తిండి వుంది. పడుకోటానికి ఇల్లు వుంది. ఏదో ఇంత సంపాదిస్తున్నా. అయినా సుఖం లేకుండా పోతే?"

"అన్నీ కావాలని చూస్తే వుంటాయి అయినా సుఖించలేం. సంపాదించుకునే ఆర్థిక సమస్యలు కొన్ని. మనంతట మనమే కల్పించుకునే సమస్యలు కొన్ని. పెద్ద కుటుంబాలలోలాగ ఆర్థిక స్థోమతు వుండదు. చిన్న తరగతి వాళ్ళలా అన్నిటికీ అతీతంగా వుండనూలేము. కాని జీవితపథం మాటుకు ఉన్నతిరంభాపదుకే పోతూంటుంది. కాని ఎక్కడో ఏదో లోటు ఎగాను చేస్తూంటుంది. సమస్యలు కొన్ని అబ్బులా బంధిస్తూంటాయి. కాలంతో ఒదిలించుకోగలం. కాని ఒదిలించుకోలేం. ఎవరైనా వినుకుంటారా? అనిపిస్తుంది ఆ 'ఎవరూ' ఎవరూ కాదు. అనుశీల్యం ఎవరిలా ఉండాలనుకుంటామో వాళ్ళే. కలిమిగల ఇళ్ళకు పోతుంటాం. బంధువులు... వాళ్ళూ వీళ్ళూ. ఎక్కువ కట్నం ఇవ్వలేని పిల్లకి పెళ్ళిచేసే పిల్ల తల్లి బాటగా ప్రసర్గం చేసే గర్వం ఎక్కువ కట్నం పుచ్చుకుంటే. పిల్లవాడి తరఫువాళ్ళు ప్రశంసించే గర్వం ఖరీదైన బట్టలు తొడుక్కుని పోయేటప్పుడు గర్వం. వీటన్నిటిలో ఆ భావమే కనిపిస్తుంది ఇక మధ్య తరగతి జీవితం."

"అవును అదే మధ్యతరగతి జీవితం. మనం మనంగానే ఉంటాం."

సుభద్రమ్మ దీపం పెద్దదిచేస్తూ "పక్క వేశాను పడుకోండి" అంది తను పిల్లల పక్కన పడుకుంటూ.

మధుసూదనం మంచం మీద పడుకుంటాడు

మర్నాడు ఉదయం ఆ వీధిలో పోయే జనం ఆ యింటి గోడమీద 'ఈ ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అని రాసివున్న బోర్డుని చూసి వెళ్ళేవాళ్ళు.

11

వాకిట్లో జట్కాబండి ఆగింది. లక్ష్మణరావు తోడతోటి దిగావున్న ప్రయాణీకుల్ని తప్పించుకుంటూ రామచంద్రం చూసి కంగారుపడుతూ ముందుకు పోతూ.

"ఏం బాయనా! అంతా కులాసాగా వున్నారా? రాముడు రాలేదా? అమ్మాయి ఎలా వుంది? పిల్లలు కులాసా?"

"మనం ముందు లోపలికి పోవాలి పదండి" సామాన్లు కూలీల నెత్తిమీద కెక్కించి తను ముందు నడిచాడు.

గేటు దగ్గర "ఒచ్చారా అమ్మా" అంటూ ఎదురొచ్చాడు రామచంద్రం

లక్ష్మమ్మగారి ముఖం దిగాలుగాయింది. "నేను కిటికీలోంచి వచ్చేటప్పటికే ఆలస్యం అయింది."

రామచంద్రం ఒక్కసారి అప్యాయంగా తనూ, "ఎంత చిక్కిపోయావురా నాయనా." అన్నారు బాధగా. అందరూ ముందుకు నడిచారు.

లక్ష్మణరావు తొందర చేస్తున్నారు. కూలి వాళ్ళు ముందుకు పోతున్నారు. జనం తోసుకుంటున్నారు.

అంతా బయటికి వచ్చారు రెండు బళ్ళు మాట్లాడారు. సామాన్లతో లక్ష్మణరావు, చిన్నవాడు ఒక బండిలోనూ, లక్ష్మమ్మ గారూ, రామచంద్రం, రాధ ఒక బండి లోనూ కూర్చున్నారు.

రెండు బళ్ళూ ఊళ్ళోకి సాగిపోయాయి. రైలు కూత పెట్టింది.

బళ్ళు ఎదురు వస్తాయా అని అదిలించి ఒక మాదిరి ముందుకు సాగాయి బండిలోంచి అన్నీ దిగకుండానే గుమ్మంలో నిల్చోని వున్న జానకమ్మ బండి దగ్గరకి వచ్చి 'వచ్చావా అమ్మా' అంటూ పలకరించింది.

అదిగో బండి దిగుతూ "బాగా కోలుకుంది రావాలి, రావాలి అనుకుంటూంటే ఈ నాటికి వీలయిందమ్మా" సుకన్య బాధపడుతూ కయినా పరామర్శిస్తున్నాను గడపదాటి వీధి గుమ్మంలో కూర్చొని చూస్తుంటే దాన్ని. రాలేదుగా. 'నేనే వచ్చాను" అంది.

ఆ వెనకనే రామమ్మగారి జానకమ్మ ఆమె బుగ్గమీద చిటికవేసి "ఏమే పెళ్ళి కూతురా. నడుస్తున్నావు కదా. ఎలా ఉన్నారు రాష్ట్రంలో అని ఎన్ని ఉత్తరాలు రాసినా పట్టించుకోవు రాయకపోతివి" అంటూ పరాచకమాడింది. లక్ష్మణరావు బండిలో సామాను దింపించి వాటిని ఇంట్లోకి చేరవేయిస్తున్నాడు. బళ్ళవాళ్ళ దగ్గర చిల్లర లేదంటే రామచంద్రం కోటు తొడుక్కో టానికి దగ్గరవున్న కాఫీహోటలుకి వెళ్లాడు.

"పిల్లలేరీ" అన్నారు లక్ష్మమ్మగారు.

"ఇదికి పోయారు పాయంత్రం వస్తారు." అంది జానకమ్మ.

బళ్ళవాళ్ళు తొందర చేస్తుంటే లక్ష్మణరావు చిల్లర చెప్పి మరలా లేచి గుమ్మంలో నిల్చుంటూ" అది లోపలికి పిల్లలు బట్టలు మార్చుకోనివ్వండి ఈ లోపలికి రండి" అంటూ హెచ్చరించాడు.

రామచంద్రం బళ్ళవాళ్ళకి డబ్బులిచ్చి పంపించేసి లోపలికి వస్తూంటే "నాయనా ఇలా దగ్గరకు వచ్చి కూర్చో ఎన్నాళ్ళయిం దిరా నిన్ను చూసి. ముఖం వాడిపోయింది నాకు బెంగ అంటూ లక్ష్మమ్మగారు కొడుకుని దగ్గరగా తీసుకున్నారు.

రాధ మడుగుని రేగి అంటుకుపోయిన బట్ట సుఖల్ని పోగేస్తూ" లేచి వచ్చింది. ముందే కోటి బసలికి వస్తుంటుంది. ఆ భోజనాల వాడి పోయాయి" అని పక్కనే అమ్మని కూర్చు

ముందు కృష్ణుడు కిష్కించాడు. తర్వాత బలరాముడు కన్పించాడు. నీల నిలుపడలేకపోయింది. అప్పుడు గాని తన్ను చేతులలోనికి తీసు కుంటున్న రోహిణీ నీలని చూడలేదు. దానిని చేతులలోనికి తీసు కుంటూ "బాగా పెరిగావు వున్నదే! తల్లీ!" అన్నది రోహిణి.

కృష్ణుడు ఫక్కున నవ్వాడు. "రోహిణీ అమ్మగారూ! ఏమిటి చూస్తున్నదే ఆ పిల్ల! ఆ పిల్లకు వచ్చిన కలా!" అన్నాడు నీల ముందుగా ఆశ్చర్యపడింది. తర్వాత సిగ్గుపడింది. రోహిణీదేవిఒడిలో తలదూర్చి, కపోత కన్యవలె సుకుమలు పోయింది.

మూ తవములే మాదాః త్రిపురమర్దనః
అర్థము కోనమై, ధురాధీతరకింపుటో
అథవః లేకుడ వి త్రిము కూడ్చుకోనమై
శ్రీ వరుగున్ హృదంతరము శ్రీగళః
కాళియపన్నగాకృతిన్
శ్రీ తరుణీ మహోను పదచింతన మింత
ఘటించరా శివా.

ఇది బృందావన విహారపర్వము

న్న తమ్ముడిని "ఏరా బాబూ. బాగా చదువుకుంటున్నావా?" అంది.

గోపి అక్క భుజం మీద చేతులు వేసి అక్కా "అసల్లబల్ల జేనికే" అన్నాడు. రాధ దృష్టికూడా దాని మీదే ఉంది.

"మల్లి బాబని ఓ అబ్బాయి ఆ గదిలో వుంటున్నాడు. అతడు ఈ వరండాలో పిల్లలకి ఉదయం చదువు చెబుతూంటాడు. ఆబల్ల అతనిది" అంది జానకమ్మ.

అతనెవరో, ఏమిటో ఎవరూ ఆ ప్రశ్న కదిలించలేదు. లక్ష్మణరావు గదిలోంచి ఇవతలికి వస్తూ "వాళ్ళు అలిసిపోయి వున్నారు. కాస్త నీళ్ళుపోసుకుని స్నానం చేసి అన్నాలు పెడితే ప్రాణాలు కుదుటపడతాయి. ఆ తర్వాత అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చు. దయచేసి ఆ ఏర్పాటు కాస్త చూడు" అన్నాడు.

రాధ కొద్ది పెద్దగానే నవ్వితే ఆయన ధోరణి ఇంతేలే అన్నట్టుగా పెదవి విరిచింది జానకమ్మ...... అంతా లేచి పెరట్లోకి నడిచారు లక్ష్మణరావు ఆ కాస్త కాలాన్ని వృధా చెయ్యటం ఇష్టంలేక మొక్కల్లోకి వెళ్ళి తోటపని ప్రారంభించాడు.

భోజనాలదగ్గర వంకిలో ముందు లక్ష్మణరావు కూర్చున్నాడు. లక్ష్మమ్మగారు ఆఖర్ని కూచున్నారు. రాధ, రామచంద్రం, గోపీ మధ్యలో కూర్చున్నారు. జానకమ్మ వడ్డిస్తోంది.

"భోజనాలకు రాలేదని సుగుణమ్మకు చాలా కోపం వచ్చివుంటుంది." అంది జానకమ్మ నెయ్యి వడ్డిస్తూను.

"అయ్యో బాధపడడంటే తల్లీ! ఒకటే హడావుడి. నేను వచ్చేసరికి కాలిన పిల్లిలా లోపల్నుంచి బయట బయట్నుంచి లోపలికీ తిరుగుతూనే వున్నాడు. నువ్వు చేసిన పనికి ప్రతీకారంగా సుగుణమ్మ నీయింట్లో ఏదన్నా శుభకార్యం జరిగితే తను రావాలని చూస్తుందట." అన్నారు లక్ష్మమ్మగారు నవ్వుతూను.

"ఒక్కమాటే అనుకున్నాం అమ్మా. తీరా అన్ని ఏర్పాట్లు చేసుకుంటే ఆయనకి సెలవు దొరకలేదు" అంది జానకమ్మ.

లక్ష్మణరావు ముఖం ఎత్తి "అనవసరంగా మీ అమ్మాయి వచ్చిఅబద్ధం ఆడకండి. రాకపోవటానికి కారణం మరేంలేదు. ఎలా లేదన్నా ఇంతమందికి ఓ వందరూపాయలు ఖర్చవుతాయి. ఎవరు తిన్నట్టు? మీ అమ్మాయి వద్దాం అంది. నేనే వద్దన్నాను. కావాలంటే ఆమెని వెళ్ళమన్నాను. ఆవిడ రాలేదంటే అది ఆవిడ తప్పు. నాదేమీ బాధ్యతలేదు" అన్నాడు భార్య ముఖంలోకి ఓరగా చూస్తూను.

"అదేమిటీ నాయనా అలాగంటావు. కొత్తల్లో నలుగురం కలుస్తాం. ఈ తిర్నాళ్ళకు కలుస్తాము? అయినవాళ్ళంతా ఒకర్నొకరు చూసుకోవటానికి అదో అవకాశం. మీరు రాకపోవటం బొత్తిగా బాగులేదు." అన్నారు లక్ష్మమ్మగారు.

"సెలవు నాకు దొరకనిమాట నిజం." అన్నాడు రామచంద్రం తను తప్పించుకుంటూను.

జానకమ్మ ముఖం చిన్నబుచ్చుకుని ఉండటం గమనించి లక్ష్మణరావు, "సాధ్యమైనంతవరకు అబద్ధాలు ఆడకూడదు. నిజం చెబితే నన్ను గురించి మీరింకోలా అనుకుంటారేమోనని పాపం మీ అమ్మాయి చక్కగా ఆడేస్తోంది అబద్ధాలు" అన్నాడు.

"మా యింటి ఆచారం ఎలా గుట్టుగుట్టూ వున్నాను. మర్యాద నియమం గ్రహించాలి" అంది రాధ.

దీనికేం సమాధానం చెబుతావు అన్నట్టుగా లక్ష్మమ్మగారు అల్లుడి ముఖంలోకి చూశారు. జానకమ్మ కూడా అదే భావంతో భర్తముఖంలోకి చూసింది.

"అప్పుడప్పుడు ఇప్పుడు తెలియలా. కొం ఎప్పుడూ ఇంత సులువుగా అబద్ధం ఆడం."

"అబద్ధం ఆడం అంటే ఎవరూ నమ్మరు బాబా. అంతా ఆడతారు. కొందరు చీటికీ మాటికీ ఆడతారు. కొంతమంది అవసరం వస్తే ఆడతారు. మా అక్క అవసరానికి అబద్ధం ఆడింది" అంది రాధ.

"ఏమిటో ఆ అవసరం!"

"నీ కోసం"

"అంటే నిజం చెబితే మీరంతా రక్కుతారా పీకుతారా!"

"నిన్ను పీకి పారేసేవాళ్ళం"

"మంచిది. అదే నాక్కావాల్సింది"

లక్ష్మమ్మగారు నవ్వుతూ "అది చదువుకొన్నపిల్ల. దాన్తో నువ్వు నెగ్గలేవు నాయనా" అంది.

"అలాగేవుంది చూస్తుంటే" అన్నాడు లక్ష్మణరావు ముక్కు నలుపుకుంటూను.

"అయినా నేను అబద్ధం ఆడానంటూను కదా మీకు సెలవు దొరకలేదా అని నాతో చెప్పలేదా చెప్పండి" అంది జానకమ్మ అవకాశం జారనివ్వకుండాను.

"దొరకలేదా అన్నాను కాని దొరకదు అని అసందిగ్ధంగా చెప్పలేదుగా"

ఇది మనసుకు మరో దెబ్బకాగా జానకమ్మ చేసిన పొరపాటుకి మనసులోనే లెంపలు వేసుకుని 'ఇంకెప్పుడూ అబద్ధం చెప్పను' అని గట్టిగా అనుకుంది.

లక్ష్మణరావు మరదలివైపు తిరిగినవ్వుతూ "తప్పు ఉంది కాబట్టి ఊరుకుందిగాని మీ అక్కయ్యకు ఇంకొకరి సహాయం అవసరం లేదు" అన్నాడు.

(ఇంకావుంది)

రాబిన్ హుడ్



(గతవారం తరువాయి)

12

రోజులు చాలా గడచిపోయాయి.

అతి ముఖ్యమైన రాచకార్యములలో విదేశీ వ్యవహారాలలో మునిగి తేలి హెన్రీ రాజు ఈ దొంగల ముఠా సంగతి పట్టించుకో లేదు. నాటింగ్‌హాం కొత్త షెరీఫ్ కొంచెం మెత్తనివాడు, తెలివైనవాడూను. అతను రాబిన్‌హుడ్‌ను పట్టుకోడానికి ఎనిమిది ప్రయత్నాలు చేసి పదహారుగు వాళ్లు ఓడిపోలేదు. వీలుచిక్కగానే దాటంమూసి ఒక్కటే దెబ్బతియ్యాలని కనిపెట్టి ఉన్నాడు. ఆ సంగతి కనిపెట్టిన రాబిన్ ముఠాకూడా చాలా జాగ్రత్తగా ఉంటున్నారు.

ఇప్పుడు షెర్‌వుడ్ 'దొంగల అడవి' అని ఎవరూ అనటం లేదు. దొంగలు అనలే అనటం లేదు. వీరులు మాత్రం అంటున్నారు. అది వింటున్నవాళ్లు మాత్రం 'ఈ పరగణాయే అసలు దొంగల అడవి'-అని అనుకునేవాళ్లు. దొంగలు దొంగలు కానేకారని-ఏమిటోగమ్మత్తుగా అనుకునేవాళ్లు వీళ్లు!

నిజంగానే ఇప్పుడు షెర్‌వుడ్‌లో దొంగలు లేరు. దొంగలు అని పేరు పడ్డవాళ్లు, దొంగల దోపిడీకు తట్టుకోలేక పరుగెత్తుకువచ్చి తలదాచుకున్నవాళ్లు ఉన్నారు. పరగణాలో రాజభటుల గుండాగాలు భరించలేక రాబిన్‌హుడ్ నీడను చేరినవాళ్లు చాలామంది షెర్‌వుడ్‌లోకి వచ్చారు. అవిటివాళ్లు, అనాథులు, బీదలు ఎందరో షెర్‌వుడ్ చెట్లనీడలో కాలం గడుపుతున్నారు. దీంతో షెర్‌వుడ్ మధ్యలో ఒక చిన్నపల్లె వెలసింది. అక్కడ ఒక రాజ్యం ఏర్పడింది. ఆ రాజ్యానికి రాబిన్‌హుడ్ రాజయినాడు.

ఇలా ఉండగా ఒకనాడు లండన్



లో ఒక పెద్ద బాణాల పోటీ ఏర్పాటు చేశాడు ప్రభువు. లండన్‌లో గల ఫిన్స్‌బరీ మైదానంలో ఈపోటీ జరుగుతుందని దేశమంతా మోగిపోయింది. ఊరూ, నాడూ ఒకటే మోతగా ఉండి, ఆనోటా ఈనోటా ఈ మాట షెర్‌వుడ్ పులి చెవినికూడా పడింది.

ఈ పోటీలో సైన్యాలలో పేరు గాంచిన మేటివీరు లెందరో పాల్గొంటారని—ఓ రెండు వందల మందికి మించి భారీైన పోటీ జరుగుతుందనీ రాజుగారు రాణీగారికికూడా చెప్పారు.

హెన్రీ భార్య కాథరిన్ రాణి. ఆమె చిన్నప్పటినుంచి రాజుగారి శౌర్యగాథలు వింటూనే ఉన్నది. ఎన్నాళ్లుగానో కోటలో పడి తింటూ ఈ సైనికులు బొజ్జలు పెంచేశారు వాళ్ళ బాణాలు తుప్పు పట్టి ఉంటాయి. పోటీ ఉందనగానే ఓ వారం రోజులు ముందునుంచీ వీళ్ళు బాణాలకు పట్టిన బూజు దులుపుతారు. ఈ సోమరిపోతులంటే రాణికి భలే అసహ్యం. కోపం. ఎప్పటికయినా వీళ్ళకు తగ్గపాఠం చెప్పాలని—'మన్నుకొట్టే మడిసి లేచే'నుకునే గడుసు తనం చంపాలని ఆమె కోరిక.

పట్టిన బాణంతో పరగణాసంతా హడలగొట్టిన రాబిన్‌హుడ్ ఒక్కడే అందుకు తగినవాడని రాణిగారు చాలా కాలంగా అనుకుంటూ అనుకుంటూ—ఓరోజున ఆ మాట కాస్తా పుటుక్కున బైటికనేసి ఊరుకున్నారు. రాజుగారు సరే నన్నారు. "నావాళ్లని ఓడిస్తే బహుమానంచేసి పంపిస్తాం. తానే ఓడితే అవమానం చేసి బంధిస్తాం. ఎన్నాళ్ళుగానో పట్టి చిక్కక పరువుతీస్తున్న దొంగవెధవల్ని నలిపేస్తాం" అన్నారు రాజుగారు మీసం మెలిపెట్టి.

"సరే...అతను ఓడిపోతే ఆ ప

శుభశ్రీ



రాబిన్‌హుడ్ అంటే గురి ఐరీ తప్పని బాణం. లండన్‌పోటీలో దేశదేశాలకి రాబిన్ పేరు మోగిపోయింది.

చేయండి కానీ అతనే గెలుస్తే అసలు విడిచిపెట్టేయండి. అన్న మాటప్రకారం అతనిమీద ఈగ వాలకుండా చూడండి" అన్నారు రాణీగారు

'అలాగే'నని అలాగ్గా అన్నారు రాజుగారూను. రాణీగారి ఆనందానికి మేర లేకపోయింది.

రాబిన్ హుడ్‌కి తన గుర్తుగా ఓ ఉంగరంయిచ్చి, తన కబురుచెప్పి మరో నలుగురు గురితప్పని వాళ్లను తోడుగా తెచ్చుకోమని వర్తమానం పంపించింది ఇంగ్లండు దేశపురాణీ! ఈ వార్త మోసుకుని పీటర్ పార్టింగ్టన్ అనే రాజభటుడు రెండు పరగణాలూ గబగబా దాటుకుంటూ షెర్‌వుడ్‌లోకి వచ్చిపడ్డాడు రాబిన్ హుడ్ దండుమధ్యలో ఊడిపడ్డాడీ రాజభటుడు అయిదారుగురు నిక్షేప రాయుళ్లు-ఇతన్ని చూసి "షెరీఫ్‌గారి దూత — షెరీఫ్‌గారిదూత" అంటూ మోతచేస్తూ రాబిన్ దగ్గరకు ఈడ్చుకువచ్చారు

"దొరా వీడెవడో కిలాడీ! వీణ్ణి ముప్పతిప్పలుపెట్టి ముక్కచెక్కచేసి గొంతునొక్కేసి—అలాంపట్టేసి కోల్ తినేసి అదేపక్కేసి పడుకోపెట్టి..." అంటూ ఏదో చెప్పబోయాడొకడు.

"ఛా ఊర్కో. నోర్ మూస్కో" మని గదమాయించాడు ఫ్రయర్.

'ఎవర్ నువ్వు?' అన్నాడు రాబిన్ హుడ్.

"నేను రాజభటుణ్ణి—రాణీగారు పంపించారు. ఇదుగో ఉంగరం" అన్నాడు రాజభటుడు.

దాంతో దండులో వాళ్ళందరికీ గుండెల్లో రంపోళ్లు మోగినాయ్. "అమ్మబాబోయ్" అన్నారు నిక్షేప రాయుళ్లు.

"షెరీఫ్ ఫీడా వదిలిందనుకుంటే అసల్ నాగే తెచ్చిపెట్టి బుసగొడుతున్నాడిట్టా!" అనుకున్నాయ్ వాళ్ల మొహాలు. 'మీ మొహం' అన్నట్టు చూశాడు ఫ్రయర్ విల్లీ మొహం

'మన మొహం ఏమిటంత గాభరా' అనుకున్నాయ్ మళ్లీ వీళ్ళ మొహాలు.

రాజభటుడు ఉంగరం రాబిన్

చేతికిచ్చి యివ్వడంతోనే ఓపట్టాన ఇలా అనేశాడు.

"ఇదుగో రాబిన్—లండన్‌లో ఏటా ఈరోజుల్లో జరిగే బాణాల పోటీలు వారంరోజుల్లో మొదలవుతున్నాయ్. ఇందులో మన సైన్యంలో కొమ్ములుతిరిగిన వీరులంతా తొడగొట్టి పోటీపడతారు. ఆ మాట కొస్తే సైన్యంతప్ప మరొకళ్లు పోటీకి రాకూడదు. కానీ నీబాణం గురితప్పదనీ—నువ్వు ఆడితప్పవనీ - పోటీలో కూడా తప్పవనీ రాణీగారు నిన్ను అభిమానించి పిలిపిస్తున్నారు. నీ ప్రాణానికి ఏమీభయంలేదు. అందుకీ ఉంగరమే సాక్షి. ఇంతవరకూ ఈ అడివిలోనే - ఈ పరగణాలోనే ఉన్న నీపేరు ఈ దెబ్బతో దేశమంతా, దేశదేశాలకీ పాకిపోతుంది.

వారు మహారాజులు. నిన్ను నమ్మించి వంచనచెయ్యరు—సందేహించకు రా!డబ్బున్ రా—బయల్దేరు ఇది దేశంమీద పోటీ—దేశాలతోనే భేటీ—ఇదే సమయం చూపించు నీ ధాటీ—అన్నాడు పేజ్ పార్టింగ్‌టన్.

క్షణంసేపు ఎవ్వరూ కిమ్మనలేదు.

అతనుమళ్లీ రమ్మనలేదు. వీళ్లెవరూ పొమ్మనలేదు. రాబిన్ బాగా ఆలోచించుకున్నాడు.

తాపీగా పేజ్ పార్టింగ్‌టన్ మొహం చూసి "తప్పకుండా వస్తాను" అన్నాడు. ఎగిరి గంతేశాడు ఆ రాజభటుడు. గుండె గతుక్కుమంది దండులో వీరులకి.

"మరేం భయంలేదోయ్. గాభరాపడకండి. బాణం—ప్రాణం—ఈ రెంటిలోనాకు మొదటిదేఎక్కువ. ప్రాణం చాలా తీపి అని అంతా అంటారు. నాకు అది అంతతీపి కాదు. నాబాణమే నా ప్రాణం. ఇదంతా ఎందుకూ? ఒక్కమాట గుర్తుంచుకోండి. చేతులో బాణం చెదిరిపోతే ఆ రోజే నా ప్రాణమూపోతుంది. ఇంతకన్న నే నింకేం చెప్పను? సరే - ఇప్పటికైతే నాతో జాన్, ఫ్రయర్, స్కార్లెట్, డేవిడ్ నలుగురూ రండి. విల్‌స్టట్లీ ఇక్కడే వుండి కనిపెట్టివుంటాడు."

ఇలా అనీ - అనగానే చకచక బయలుదేరారు రాబిన్ హుడ్డూ అతని నలుగురు ప్రాణస్నేహితులూనూ. వాళ్ళు చిలకముక్కురంగు బట్టలు బనాయించారు. బాణాలూ, విల్లూ, కత్తీ, కటార్లూ తీసుకున్నారు. ముందుగా పేజ్ పార్టింగ్‌టన్ చేతికి వస్తున్నట్లు గుర్తుగా ఆకుపచ్చనేతబట్టలిచ్చి పంపారు.

పరగణాలో రాబిన్‌హుడ్ కాలు బెట్టగానే జనం తండోపతండాలుగా జయ్ జయ ధ్వానాలు చేశారు. షెరీఫ్ భటులు రాబిన్‌హుడ్ తీవి, నిడివిచూసి అడిగిమనుషుల్లా అయిపోయారు. రాజుగారి ఆజ్ఞవల్ల వీళ్లిప్పుడు అతన్ని ఏమీ చేయలేకపోయారు. పైగా జనం దారికి అడ్డం రాకుండా అవస్థపడ్డారు!

అలా నడిచి షెర్‌వుడ్ రాజు ఇంగ్లండు రాజు దర్బార్‌లోకి సూటిగా వచ్చేశాడు.

సింహాసనంమీద కూర్చున్న రాజుకీ రాణికీ రాబిన్‌హుడ్ మునిగాళ్లమీద నిలబడి వందనం చేశాడు. అతని రాచ మర్యాదకీ, ప్రభుభక్తికీ జనం అంతా ఆశ్చర్యపడ్డారు. రాణీగారికి భలే ఆనందంకలిగింది.

పోటీ పడాల్సిన సైనికులు మొగాలు జేవురించి మందంగా చూశారు. రాబిన్‌ను తూపులవసేగాని చూపుల పసలేదు.

ఆ సాయంకాలం ఫిన్స్‌బరీ మైదానంలో కనివిని యెరగని జనం వచ్చారు. ఇసకవేసేవాళ్లు లేకపోయారుగాని, వేసినా కింద రాలకుండా ఉంది ఆ ఒత్తిడి. దేశదేశాల రాకుమారులు కూడా వచ్చారు. బంగారు, వెండి బహుమతులు ధగధగ మెరిసి పోతున్నాయి. ముందు సైనికులంతా వదిలిన బాణాలు ప్రాణాల్లేకుండా మెల్లిగా పోయితగిలాయి. చాలా బాణాలు గురి తప్పిపోయాయి. 'వాటికిది మామూలే' అనుకున్నారు సోమరిపోతు సైనికులు. 'వీళ్లకిదో మామూలైపోయింది' అనుకున్నాడు ప్రభువు. "వ్యర్థులు—వీళ్లను మేపడం వ్యర్థం" అని వాళ్లనుయింటికిపొమ్మన్నాడు. మహాజనం గేలిగా గోల చేసి చప్పట్లుకొట్టారు. 'ఇహ జయం రాబిన్‌దే!' అని రాణిగారు పొంగిపోయారు. అలాగే అనుకుని సైనికులు క్రుంగిపోయారు.

డేవిడ్ మొదటిబాణం కొట్టాడు. గురికి సరిగా కొట్టకుంది. ఆ బాణం తర్వాత విల్‌స్కార్లెట్ ఫట్‌మనిపించాడు. డేవిడ్ బాణం పడిపోయి ఇది ధాటీగా నాటుకుంది. తర్వాత, లిటిల్ జాన్ ఫటాల్‌మనిపించాడు. ఆ తర్వాత ఫ్రయర్ బయ్‌మని బాణం వదిలాడు. వంపులుసొంపులు పోతూ గమత్‌గా వెళ్లి ఫళిచ్‌మని ఖోట్‌కుంది ఈ సారి! జనం పెద్ద పెట్టిన చప్పట్లు తిప్పెట్లలాకొట్టారు.


ఈ సారి రాబిన్‌హుడ్ వంతు

రావచ్చింది అతను సరాసరి వెళ్ళి రాజుకీ, రాణీకీ సలాం చేసి ముక్కాలు బరాబర్ గా వెళ్ళి వెల్లకితలా నేల మీద పడుకుని, కళ్ళు రెండూ మూసుకొని అందరికళ్లూ జిగేల్ మనేలా 'ఛన్' మని బాణం వదిలాడు. అది "బాం బాం బాయ్"మని క్షణంలో—ఛటేల్ మని ఫ్లయర్ బాణం నిలువునా చీల్చుకుని గురికి మధ్యలో గుచ్చుకుపోయింది రాబిన్ లానే సూటిగా చురుగ్గా ఘాటుగా ఘనంగా!!

మహాసముద్రంలా ఉన్న జనం ఒక్కసారి బ్రహ్మాండమైన కోలాహలం గందరగోళం చేసేశారు. రాజుకీ, రాణీకీ భలే ఆశ్చర్యం, ఆనందం కలిగి తబ్బిబ్బై పోయారు. రాణీగారి మొహం రాజుగారూ, రాజుగారి మొహం రాణీగారు చూసుకుని "ఏం చేయాలో ఏమిటో" తో చక తికమకపడి పోయారు.

రాజుగారు హుందాగా లేచి ముందుకు రాణీగారితో సహా సింహాసనం దిగి వచ్చారు. అంతా ఆదుర్దాగా చూస్తుండగా ఆయన తన చేతిలో ఉన్న ఒక దండం తీసి నేలమీద పెట్టి 'దెబ్బకది రెండయ్యేట్లు కొట్టు చూదాం' అన్నారు. రాబిన్ హుడ్ వెనక్కి తిరిగి ఆపని కాస్తా ఎడం చేత్తో ఇట్టే చేసేశాడు. ఈసారి మళ్ళీ చప్పట్ల మోత సంబరేగిపోయింది. దండం రెండు చేసిన రాబిన్ దెబ్బకి రాజుగారు నిజంగానే రెండు దండాలు పెట్టి బహుమతులిచ్చారు!

అంతమంది జనంలోనూ ఆయన రాబిన్ భుజం తట్టి "మెచ్చాం వీరుడా. నువ్వు దొంగవనే కాదు. వీరుడవు కూడా. మా దర్బార్‌లో ఓ నాలుగైదు రోజులుండి—విలుకాడికి బాణం పట్టడం కొట్టడం నేర్పి హాయిగా



చి॥ జి. వైశ్వానథ్.

ఇటీవల, పశ్చిమ బెంగాల్, 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'వారి ఆధ్వర్యాన జరిగిన చిత్రకళా ప్రదర్శనలో 12 10 ఏళ్ళ బాలుర గ్రూపులో, తన చిత్రం 'మా క్లాస్ రూమ్' ప్రదర్శించి ప్రథమబహుమతి పొందిన ఆంధ్రబాలుడు: పశ్చిమ బెంగాల్ చిత్రకళా ప్రదర్శనలో ప్రథమబహుమతిపొందిన మొదటి తెలుగు బాలుడూ ఇతడే

మళ్లీ వెళ్ళిపో—మాట ప్రకారం నిన్ను విడిచిపెడుతున్నాం. నీ ధైర్యానికి మెచ్చాం." ఇన్నాళ్ళూ దొంగ అనిపించుకున్నవ్. ఇకనైనా బుద్ధిగా ఉండు" అన్నారు.

రాబిన్ హుడ్ కీ, మహారాజుకీ, రాణీకీ జయజయధ్వానాలు చేశారు జనం...మహాజనం!

రాబిన్ హుడ్ రాజుగారి పాదాల మీద వాలి "మన్నించండి—ప్రభూ! ఈ రాబిన్ మీరనుకున్నంత దుర్మార్గుడు కాదు. నేను నిజంగా దొంగనవునో కాదో నాకు తెలుసు. కాని ప్రభువులు కూడా ఆ సంగతి తెలిసేదాకా నేను ఏదైనా ఒకటే—మీరు దొంగనుకుంటే నేను దొంగనే—మీరు నమ్మినప్పుడే నేను తలెత్తుకుంటాను. తల్లివంటి రాణీకీ, తండ్రి వంటి మీకు చేతులు జోడిస్తున్నా ను మన్నించండి" అన్నాడు.

అటు తర్వాత దొంగల్లో దొర దొరల్లో దొరగా, గర్వంగా నాలుగైదు రోజులు లండన్‌లోనే ఉండి తిరువాత షెర్‌వుడ్ చేరుకున్నాడు.

షెర్‌వుడ్‌లో ఉన్న సాంకీ మార్చ్యాం అంతా రాబిన్ విజయం విని ఎప్పుడొస్తాడా అని వేగపెట్టుకున్నారు. విళ్ళంతా ఇప్పుడు పెద్ద సంబరం చేశారు నిత్యకళ్యాణం పచ్చతోరణంగా ఉన్న పచ్చని చెట్ల షెర్‌వుడ్‌లో గాలి కాలుతూ రాబిన్ రాకకు బింబిలా వీచాయి. పిట్టలు కిలకిలా పాడాయి. సెలయేళ్లు గలగలా జాలువారాయి. అతను రాగానే మేరియాన్ గుండె చల్లబడింది!

రాబిన్ హుడ్ కి ఎదురు వెళ్ళి నిక్షేపరాయుళ్ళు హుషారుగా హుమ్మస్ గా హుందాగా వస్తూ ఇలా పాడుకున్నారు.

చెయ్యాలోక ఘనకార్యం పుట్టినందుకు
నిక్షేపంలాంటి పేరు పెట్టినందుకు
చోరకులం పేరు మనం నిలబెట్టాలి
ధీరులమని మనమీసం మెలిబెట్టాలి—
కిలవాళ్ళను కొటడం కడుబీదకు పెట్టడం
దొంగతనం అయితే మేం అసలుదొంగలం
దుండగీడు దండుగాళ్ళగుండెల్లోరండోళ్లం
కండబలం గుండెబలం తిండిబలం గల
వాళ్లం—

ప్రాణానికి ప్రాణం ఇదిగిదే వెదురుబాణం
బరితప్పని గురితప్పని బాణం మా ప్రాణం
ఒకమాట ఒకబాణం మాకు పౌరము
చెడుగంటే పిడుగులమైచేస్తాం పోరాటము
చటానికి చటాలై చేసే మోసం
దొరలపేర దొంగతనం దైవవిలాసం,
దిక్కులేని బిక్కమొహాలే మాసావాసం
దొంగతనం చేసేది నలుగురికోసం—
మం మనం నేస్తాలం
బల్ బల్ చాదస్తాలం
రాబిన్‌పులి వీరకథల
తో బిగిసిన దస్తాలం.

(ఇంకా వుంది)

విదూషకుని చాతుర్యం

పూర్వము ఒక రాజాస్థానములో ఒక విదూషకుడు ఉండేవాడు. విదూషకుడంటే హాస్యగాడన్న మాట. చాల నేర్పుగా చాతుర్యంగా మాట్లాడేవాడు. అతడు తన తెలివితేటలవల్ల రాజుగారి మన్నన పొందేడు. ఆ రాజు ముక్కోపి. విదూషకుడు తన అసాధారణ చాతుర్యం వల్ల తననే గాకుండా, ఇతరులని కూడా రాజుగారి కోపానికి గురి కాకుండా చేసిన సందర్భాలు చాల ఉన్నాయి.

ఒకనాడు విదూషకుని బంధువు ఒకడు ఏదో నేరంచేసి రాజాగ్రహానికి గురయ్యాడు. రాజు అతనికి మరణశిక్ష విధించాడు. మరునాడే అతన్ని ఉరితీస్తారు.

నాగభైరవ

విదూషకుని బంధువులంతా విదూషకుని యింటికి చేరారు. ఎలాగైనా ఆ గండంనుంచి తప్పించమని బ్రతిమిలాడారు. అతడు తప్ప తమకు వేరే దిక్కులేదని చెప్పారు. ఉరిశిక్ష పడినవానికి తిరిగి ప్రాణభిక్ష పెట్టడం విదూషకుని చేతుల్లోనే ఉందన్నీ, ఏదైనా ఉపాయంచేసి వాణ్ణి రక్షించమని విన్నవించారు.

"ప్రయత్నిస్తాను" అన్నాడు విదూషకుడు.

మరునాడు ఉదయాన్నే రాజుగారి దర్శనంకోసరం బయలుదేరాడు విదూషకుడు. విదూషకుణ్ణి చూడడంతోనే రాజుగారికి అతడు వచ్చిన పనేమిటో అర్థమయింది. బంధువు ప్రాణాన్ని రక్షించుకోవడానికి వచ్చి వుంటాడని గ్రహించాడు రాజు.

"నీవు ఏదైతే కోరబోతున్నావో దాన్ని మాత్రం చేయను" గంభీరంగా చెప్పారు రాజుగారు.

విదూషకుడు మందహాసం చేశాడు. "చిత్తం! ప్రభూ! తమరు ఆడి తప్పరని నాకు తెలుసు. నిన్న ఉరిశిక్ష విధించబడిన నా బంధువును వెంటనే ఉరితీయించండి. ఇదే నా కోరిక" అని వినయంగా విన్నవించాడు విదూషకుడు.

రాజుగారు యిప్పుడు ఉచ్చులో యిరుక్కున్నారు. తనమాట ప్రకారం విదూషకుని కోర్కె నెరవేర్చ కూడదు గదా! రాజుగారు తెల్లబోయారు. రాజుగారు సంతసించారు కూడా!

ఫలితంగా, విదూషకుని బంధువుకు మరణశిక్ష తప్పింది. విదూషకునికో బహుమతి లభించిందని వేరే చెప్పాలా! ★

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

27-4-1960 బుధవారం మొదలు
3-5-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీ వృత్తి ఉద్యోగాలలో ఉత్సాహంగా ఉంటుంది. సంఘంలో పేరు ప్రతిష్ఠలు లభిస్తవి. శరీర శ్రమమాత్రం విశేషంగానే ఉంటుంది. మీరు ఎదురుచూచిన వారివల్ల ప్రయోజనం ఉండకపోయినా క్రొత్త స్నేహితులవల్ల సహాయం లభిస్తుంది. చిన్న చిన్న ప్రయాణాలు చేస్తారు. కుటుంబములోనివారి అనారోగ్య కారణాలవల్ల మీ కార్యక్రమాలు కొంచెం నిదానంగా జరుగుతవి. పరోపకారం చేయబోతారు. కాని, అవతలివారి ఆదరణ మాత్రం లభించదు. ముఖ్యమైన పనులనిమిత్తం నీచులతో స్నేహం చేయవలసివస్తుంది, జాగ్రత్తగా ఉండటం అవసరం. 28, 29 తేదీలలో ధన లాభం. శుభకార్యాలలో పాల్గొనటం, కోర్టు కచేరీలలో అనుకూలత.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో ఏ పని ప్రారంభించినా దైవసహాయం అధికంగా ఉంటుంది. వ్యవహార రంగంలో సంపాదించిన ఫలితం ఉండదు. వృత్తి వ్యాపారాలకు సంబంధించిన వార్తలు అనుకూలమార్గంలో ఉంటవి. బంధువులు మీ సహాయం కోరవచ్చు. మీ మీద మీ స్నేహితులకు గల సందేహాలు తొలగిపోయి ఒకరికొకరు సహాయం చేసుకోగల అవకాశాలు ఏర్పడుతవి. కుటుంబంలో సుఖ సౌఖ్యాలు లభిస్తవి. ఆదాయం బాగా పెరుగుతుంది. ధర్మకార్యాలు తలపెట్టిన సమయాలలో ఆటంకాలు రావటంవల్ల నిరాశ కలుగుతుంది. సంఘంలో గౌరవం పెరుగుతుంది. కాని బాధ్యతలు పెరిగి విశ్రాంతి లోపిస్తుంది. 2, 3 లలో శుభకార్యాలు, శ్రమవల్ల కార్యసిద్ధి, వస్త్రభూషణ ప్రాప్తి.

* * *

మిథునం:

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

అన్నివిధాలా అనుకూలమైన సమయం. మీ మాటకు ఆదరణ, మీ ప్రయత్నాలకు సహాయం లభిస్తవి. కుటుంబంలో సుఖ సౌఖ్యాలు పొందగలుగుతారు. దూరమందున్న మిత్రులవద్దనుంచి సంతోష వార్తలు తెలుస్తవి. క్రొత్తమార్గాలలో ధనాదాయం అభివృద్ధి అవుతుంది. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొంటారు. వారం మధ్యలో అకస్మాత్తుగా మీ ఆరోగ్యం భంగం అయ్యే సూచనలున్నవి. సులభమైన పనులలోకూడా మీ తొందరపాటువల్ల వృథా ధనవ్యయం చేయవలసివస్తుంది. ఎంత భారమైన పనిని

> **గ్రహస్థితి**
>
> మేషంలో సూర్యుడు, సింహంలో రాహువు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు, కుంభ మీనాలలో కుజుడు. మీన మేషాలలో బుధశుక్రులు, మేష వృషభ మిథున కర్కాటకాలలో చంద్రుడు.

కూడా సులభంగా చేయగలుగుతారు. కాని మనోనిబ్బరం అవసరం. వ్యవహారాలలో అనుకూలమైన సమయం. 27, 28 కలహ సూచనలు, ప్రయాణాలు. ఖర్చులు అధికం.

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 వ పా. పుష్యమి, ఆశ్లేష)

మీ కార్యక్రమాలకు ఇతరుల ప్రోత్సాహం ఉండదు. కాని అన్ని బాధ్యతలు మీరే పైన వేసుకుని పట్టుదలతో సాధించగలుగుతారు. మీరు ఇతరులకు చెప్పినమాటను సకాలంలో నెరవేర్చుకుంటారు. ధనరాబడి పెరుగుతుంది. మీరు తలపెట్టుకున్న పనులు చాలాభాగం అనుకూలిస్తవి. వారంమధ్యలో మీ ఆరోగ్యం మాత్రం లోపిస్తుంది. వృత్తిలో భాగస్తులవల్ల అనుకూలత ఉంటుంది. కుటుంబంలో ప్రశాంతమైన సమయం. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు నెరవేరక పోవచ్చు. వారాంతంలో మీ మాటలు మిత్రుల దృష్టిలో తప్పుగా తోచటంవల్ల కలహ ప్రసంగాలు కలుగుతవి. ప్రయాణాలకు ఆటంకాలు కలుగవచ్చు. 2, 3 తేదీలలో ఇష్టవస్తుప్రాప్తి, ధన లాభం, పుణ్యకార్యాలు.

* * *

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ సమయంలో మీ మనస్సును మీరే నమ్మలేకపోతారు. ప్రత్యక్షంలో గౌరవిస్తూ పరోక్షంలో అపకారం చేయటానికి ప్రయత్నించే శత్రువులు అధికంగా ఉంటారు. కుటుంబ బంధువర్గంలో కలతలు ప్రారంభం కావటంవల్ల శాంతి ఉండదు. క్రొత్తపనులు సులభంగా నెరవేరేటట్లు కనుపించి మధ్యలో ఆగిపోయే అవకాశాలున్నవి. పిల్లల ఆరోగ్యం బాగుండదు. ధనాదాయం మీరు ఊహించినంతగా పెరగదు. కాని బాహ్య ఆడంబరం మాత్రం బాగుంటుంది. ధర్మకార్యాలు మొదలయినవి బాధ్యత పైన వేసుకుని చేయవలసివస్తుంది. కాని అపవాదులు రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఓర్పు, పట్టుదల అవసరం, 30, 1, 2 తేదీలలో ఆదాయము, విశేషంగా ఖర్చులు, విందులు.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా. హస్త, చిత్త 1 2 పా)

మీ క్రింద పనిచేసే వారివల్ల మోసపోయి వారిని సంప్రదించటం వల్ల సాధారణంగా అన్ని విషయాలలో శ్రమ మాత్రం మిగులుతుంది. ఫలితం పోటీదారులు పొందుతూ ఉంటారు. ప్రయాణాలు చేయవలసివస్తుంది. మాట దక్కించుకోవాలనుకున్న పట్టుదలతో అవసరమైన ఖర్చులను పైన వేసుకుంటారు. కుటుంబంలో సుఖము, శాంతి లభిస్తవి. ఇప్పుడే ఉపయోగించకపోయినా అనుకూల వార్తలు వింటారు. వారాంతంలో జ్ఞాపకశక్తి లోపించటంవల్ల చేతికి అందిన ఫలితాన్ని విడిచిపెట్టటం జరుగుతుంది. క్రొత్త మనుష్యులతో చేరి ఏ పని ప్రారంభించటానికి తగిన సమయం కాదు. 28 29 తేదీలలో అకస్మాత్ ధనప్రాప్తి, సంఘంలో గౌరవం. మిత్రలాభం

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1. 2 3 పాదాలు)

ప్రస్తుతం చేతినిండా కావలసినంత పని. ఇతరుల దృష్టిలో మీరు గొప్పవారుగా కనుపిస్తారు. కాని తగినంత ఫలితం మాత్రం పొందలేకపోతారు. పిల్లల ఆరోగ్యం, మీ ఆరోగ్యం

రుచి తెలిసినవారికి అంకితం

విన్నారా! ఇది, మంచి ఆహారం భుజింప గోరుతూ రాత్రింబవళ్లూ వాటినే కలవరిస్తూ వుండే వ్యక్తియొక్క దిన దర్శిని సారం. అరిసెలన్నా, సున్నుండలన్నా, ఉప్పుపిండన్నా, పెసరట్లన్నా నా నోరు [illegible] తెలుసుకొంటుంది.

నన్ను అపార్థం చేసుకోకండి. నేను మాట్లాడుతున్నది తిండిపోతులను గురించి కాదు సుమా, ఆస్పత్రిలో మంచంమీద నుంచి బహుకాలం నుంచి బలహీనపు పొట్టతో మీ, మీరందరూ తినేదన్ని తినగలరా?

మంచి రుచులని, తెలిసినన్ని ఏది తినజాలని ఈ గుసితి చూడండి!

ఇక మా అన్నయ్య అంటారా! వీనికి రుచి విషయం లెండి, వాడికి ఏం కావాలో తెలియదు. పోనీ ఏమి అక్కరలేనో సాత్వికంగా తినడు. వాడు భోజనానికి కూర్చున్నాడంటే ఇంట్లోవాళ్లకి ఒక గండం. వాడికి వంకాయ అంటే మహా అయిష్టం. బెండకాయ జోలికే పోడు. పులుసంటే అసలు గిట్టదు. మా అమ్మ వాణ్ణి ఇన్ని సంవత్సరాలూ ఎలా పెంచుకొచ్చిందో నాకు చెప్పలేకపోతున్నా అర్థం కాదు అయినా వాడి జీర్ణశక్తి ఎంత బాగా పనిచేస్తుందని! వాడికి ఆకలిలేని రోగమంటూ వుండదు.

పోతే నా మంచితనానికి సర్వసంపూర్ణం [illegible] గంగుపూలూ గుచీ పచీ లేని జాబు, [illegible] రసం. గోరుకు రెండుపార్లు నా నోట్లో థర్మామీటరు

12-12-59

రాత్రి ఎంత చక్కని కల వచ్చింది. వారులో పాలు అగపించారు. నైట్ నర్సు [illegible] అన్ని [illegible] చూసి, చల్లగా జారుకొంది కిటికీలోనుంచి బయటకు చూస్తున్నా. బయట వేపచెట్టుమీద నుంచి చల్లటి గాలి వేస్తోంది — గాలికి వేప కొమ్మలు కదిలినప్పుడు యోగ్యపవ సంగుల మధ్యనుంచి నైలాన్ అక్షరాలలో "డీప్ ఫ్లాస్". దానిని చూస్తూ వుండగానే మగత కమ్మింది. అంతా మారిపోయింది. పంచ రంగుల కెనివల్ లాగు ఎంతో వింత ఆకర్షణ. దూరంగా మంగళవాయిద్యాలు. ఎవరిదో పెళ్లి అనుకొన్నాను. ఇంతలోకి నాకు రెక్కలువచ్చాయి. కిటికీలోంచి ఎగురుతూ వేపచెట్టు మీదుగా డీప్ ఫ్లాస్ చేరుకొన్నాను. సుమ్ములో ఇసుక వేస్తే రాలనంతగా జనం. నన్ను చూడగా కేరింతలు కొట్టారు. 'అదిగో పెళ్లికొడుకు" అన్నారు అందరూ. వాళ్ళు చెప్పేవరకూ ఆ పెళ్లి నాదేనని నాకు తెలియదు. లోపలికి వెళ్లి చూస్తునుగదా, గదులనిండా, గోడలనిండా, కిటికీలనిండా మిఠాయిలే. నాకు మిఠాయి కావాలని గట్టిగా అరిచాను. దాంతో మంగళవాయిద్యాలు ఆగిపోయాయి. మనుషులు మాట్లాడడం మానేశారు. అందరూ నావైపు కోపంగా చూశారు. ఎవరో వచ్చి నా చేతిలో ఒక పళ్లెం పెట్టారు. మరెవరో వచ్చి దానిలో ఒక అరిసె వేశారు. పళ్లెంలో పడగానే అరిసె రప్పగా మారింది. కెవ్వున కేక వేసి పళ్లాన్ని క్రింద పడేశా.

ఆ తరువాత నేను చిన్నదల్లా నా పక్క బెడ్డువాడు తమాయించుకోండి. తమాయించుకోండి అనడం.

13 12 59

ఆ తొమ్మిదో నంబరు బెడ్ మీద వాణ్ణి చూస్తే కొత్తగా అత్తవారి యింటికొచ్చిన అల్లుడు గుర్తొస్తున్నాడు వాడికి ఏం జబ్బో ఏమిటో తెలియదుగాని, గోరంతా ఆ నర్సు ఏదో ఒకటి పట్టుకొచ్చి యివ్వడం వాడు నములకుండా దాని మింగివేయడం తప్ప వాడికి మరో పనిలేదు. ఆ నర్సు కూడా [illegible] చేసేటట్లు చూస్తుంటుంది. అందులో వాడి బాధ కూడా లేదు. చూసేందుకు మె దవళ్లులా వుంటుంది.

14 12-59

సాయంత్రం, అమ్మా చెల్లెమ్మా మామూలుగా నన్ను చూసేటందుకు వచ్చారు. ఈ పూటకు కూడా మామూలుగానే ఏమీ తీసుకు రాలేదు. పోతే యీ రోగం మీద [illegible] బాటుల, మా వదిన గారి వంట సామర్థ్యాల పొగడ్డం మొదలు పెట్టారు. ఆమె కాపరానికి వచ్చి రెండు రోజులే అయినా, అప్పుడే వారి హృదయాన్ని చూరగొంది అంటే గొప్ప వంటగత్తే అయివుండాలి. అయినా ఏంలాభం. మా అన్నయ్య ప్రవర్తనలో మార్పులేదంట. అసలు ఉద్దేశ్యానికి విరుద్ధంగానే ఈ పెళ్ళి జరిగింది లెండి. జీవితంలో ఎప్పుడూ యింతే. ఎవరికి ఏం కావాలో అది దొరకదు. దొరకలేదని ఏడ్చేవాడు ఒకడు. దొరికినదానిని పోల్చుకోలేక ఏడ్చేవాడు మరొకడు. లేకపోతే కొబ్బరి పచ్చడితో [illegible] నేను ఈ ఆస్పత్రి మంచం మీద దీవులాడ్డం ఏమిటి?

16 12-59

ఇవాళ గొప్ప రోజు. ఇవాళ్టి ఆహారం మీద సత్యం విజయం సాధించింది. ఇవాళ్టి సాయంత్రం అమ్మా, చెల్లెమ్మా మా వదిన మా అన్నయ్య హృదయాన్ని ఎలా చూరగొందో గొప్పగా వర్ణించి చెప్పారు. అదంతా ఒక హఠాత్ సంఘటన లెండి.

మా అన్నయ్య పొద్దుటే ఆఫీసుకు వెళ్ళిపోతాడు. అందుకని మా వదిన పొద్దుటే లేచి వంటచేయడం దినచర్యగా మొదలు పెట్టింది. స్టౌమీద కాఫీ తయారౌతోంది. అది కాగుతుండగా వంకాయ పులుసులోకని కూరగాయలు తరగడం మొదలుపెట్టింది. ఆమె పరధ్యాన్నంగా వుందేమో. దొండకాయ ముక్కలతో పాటు ఒక బెండకాయ కూడా పులుసులో పడిపోయింది. అతనివాళ వంటలో సాయం చేసేందుకు వంటింట్లోకి వెళ్ళిన చెల్లమ్మ, వదిన డాల్డాను ఉపయోగించడం చూసింది. డాల్డాను ఖండించకూడా మా యింట్లో [illegible] కృత్రిమ నేతిని ఉపయోగిస్తున్నాం. దాంతో చెల్లెమ్మ పులుసులోకి డాల్డా బాగోదేమో నన్న అభిప్రాయం వెలిబుచ్చింది. గాని చూసేందుకు పులుసుమీద నూనెతేట మా అమ్మ అలాగే నిర్ఘాంతపోయి నిలబడిపోయింది. "ఎంతపని చేసినావే తల్లీ. మా అబ్బాయికి బెండకాయలు సహించవని తెలిసీ, నోరుకట్టుకొని కూర్చోలేదు. ఇవ్వాళ ఆ భగవంతుడే రక్షించాలి' అంది. ఇక ఆ బెండకాయ ముక్కల్ని తీసివేయడానికి ముందే అన్నగారు భోజనానికి కూర్చొన్నారు. ఎవరి మొఖాన కళ లేదు. వేస్తే నెత్తురు చుక్క లేదు. అన్నీ దొండకాయల మధ్య ఒక్క బెండకాయ. వాడు కనిపెట్ట గలడా? నాలుగు ముద్దలు మింగాక ఘటుక్కన ఆగిపోయాడు 'బెండకాయ' అని అరిచాడు. అది యుద్ధప్రకటన అనుకొన్నారు. సర్వసన్నాహాలకు అందరూ సిద్ధమయ్యారు. అయితే అతని కళ్లలో తాను వెదుకుతున్న సత్యాన్ని కనుగొన్న యోగిచిదానందం వ్యక్తమయింది. "బెండకాయ యింత రుచిగా వుంటుందని నాకు తెలియదుసుమా. అమ్మా నువ్వెన్నడూ చెప్పలేదే. రేపు నాకు కేవలం బెండకాయల కూర చేసి పెడతావు కదూ?" అన్నాడు.

పిచ్చిఅన్నయ్య ఇప్పటికైనా నిత్యవస్తువుల అసలు విలువ తెలిసినందుకు సంతోషం.

ఇంతలోకి చెల్లమ్మ అందుకొని, వదిన దీనిని డాల్డాలో చేసిందని" చెప్పింది. మిగతా విషయాన్ని అమ్మ వివరించింది. "ప్రతి వస్తువులో నూ వున్న సహజమైన రుచిని పైకి తీసుకురావడంలో డాల్డా సాయపడుతుందని కోడలు చెబుతోంది అంచేత నీవు అన్ని దొండకాయల మధ్య ఒక బెండకాయను పోల్చుకోగలిగావు. దాని సహజమైన రుచికి అంత మురిసిపోయావు. ఇకనుంచి ఇంట్లో ప్రతి వంటకూ డాల్డానే ఉపయోగించాలనుకొంటున్నాం. ఇడ్లీలకూ, పులుసులకూ, వేపుళ్లకీ, తాలింపులకూ, కాయగూరలకూ ఇది బాగుంటుంది"

ఈ వేర్లన్నీ వింటే సరికి నాకు, నిజం చెప్పొద్దూ, నోరూరింది. అమ్మా, చెల్లెమ్మా వెళ్లేటప్పుడు లేస్తుంటే వారి లావుపాటి సంచిలో ఏముందని అడిగాను. దానిలోంచి వారు, దారిలో కొన్న పెద్దసైజు డాల్డా టిన్ను తీశారు. నేను చూసింది, కేవలం ఖర్జూర చెట్టు గుర్తున్న డాల్డా డబ్బానా-కాదు-అంతే కాదు నా దృష్టికి అతీతమయినవి ఎన్నో దానిలో వున్నాయి. సవరంగాలూ నిండిన వంటకాల ప్రపంచముంది. ఆ ప్రపంచంలో అడుగు పెట్టేటందుకు ఉవ్విళ్లూరుతున్నా... రుచి తెలిసినవారికి స్వర్గధామం ...అదృష్టవంతులయిన మీరందరూ వుండే ప్రపంచం

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి

D 22 TI

కూడా సాధారణంగా వేడుంటుంది. ఖర్చులు మీ అంచనాను మించినా, తలపెట్టిన పనులు సకాలంలో సక్రమంగా నెరవేరుతవి. బంధువులవద్దనుంచి ఒకప్రక్క శుభవార్తలు, మరొకప్రక్క నుంచి నిష్ఠురాలు రెండూ వస్తవి. విలువగల వస్తువులు దొంగతనంపోయే సూచనలున్నవి. వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు కనిపిస్తవి. ముఖ్యంగా ఇతరులతో ఇంతకుముందు ఉన్నటువంటి పోటీ, చిక్కులు తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. 28, 29 30 లలో కారణంలేని ఆందోళన, గౌరవప్రాప్తి, ధనలాభం.

* * *

వృశ్చికం:

(విశాఖ4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

కుటుంబ ధనవిషయాలలో సంతృప్తికరమైనకాలం. ఇతరులమీద ఆధారపడి వుండవలసిన అవసరం తగ్గించుకోగలుగుతారు. వృత్తి ఉద్యోగాలలో మీ సర్మాన్ని చక్కగా నిర్వర్తించుకుని పైవారియొక్క ఆదరాభిమానాలను పొందగలుగుతారు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం క్రమంగా వస్తుంది. ముందు రాబోవు సమస్యలనుగురించి ఈ సమయంలో యోచనలు ప్రారంభం అవుతవి. నిర్ణయించలేకపోయినా శుభసూచనలు మాత్రం కనుపిస్తవి. పాటవారివల్ల ఆదరాభిమానాలు లభిస్తవి. ఈవారం ఆరంభంలో మామూలు ప్రసంగాలే కలహాలకు దారితీయగల సూచనలున్నవి. జాగ్రత్తగా ఉండండి. 2, 3 తేదులలో గౌరవం, శుభవార్తలు, వృత్తిలో అనుకూలమైన మార్పులు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా.1)

ఈవారం మీరు తలపెట్టిన ప్రతిపనీ నెరవేరుతుంది. కాని, జరుగవలసిన వరుసక్రమంలో జరుగవు. అంతమాత్రంచేత ఫలితం లోపిస్తుందని అనుకోవద్దు. కుటుంబ కలతలు ప్రారంభంఅయి వెంటనే అణగిపోతవి. వృత్తిలో మీమాట చలామణీ అవుతుంది. ఇతరులవద్దనుంచి ఎదురుచూస్తున్న ధనం సుఖంగా వస్తుంది. ఒర్పుమాత్రం అవసరం. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా వుండదు. ఇతరుల ప్రసంగాలలో జోక్యం కలిగించుకోనటంవల్ల కలహాలువస్తవి. ఈ సమయంలో విశేషంగా డబ్బు ఖర్చుచేసి క్రొత్తవ్యాపారాలు మొదలయినవి ప్రారంభించగల సూచనలున్నవి. బంధువులవల్ల అనుకూలత ఉంటుంది. 27, 28 లలో శుభమూలకమైన ఖర్చులు, ప్రయాణ సూచనలు, దేహాక్లేశం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

అన్ని హంగులూఉన్నా, ఉపయోగించుకొనటానికి అవకాశాలు దొరకక ఇబ్బంది పడతారు. సహాయం చేయవలసిన మనుష్యులు చల్లగా జారుకుంటారు. వృత్తిలో చిక్కులు ఉండవు. కాని, మీరు అనుకున్నంత అభివృద్ధిని సాధించలేకపోతారు. ఆదాయం మామూలుగానే ఉంటుంది. బంధువులవద్దనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. అజాగ్రత్తవల్ల నష్టం కలుగుతుంది. ప్రయాణ కార్యక్రమాలు సుఖంగానే జరుగుతవి. కాని ఫలితం సంతృప్తికరంగాఉండదు. వారాంతంలో కష్టవార్తలు తెలుస్తవి. కుటుంబంలో కలతలువచ్చి మనశ్శాంతి తగ్గుతుంది 2, 3 లలో వృత్తిలో అనుకూలత, ధర్మకార్యాలకై ఖర్చులు.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

ఇంతకుముందు ఉన్నటువంటి బాధ్యతలు క్రమంగా తగ్గించుకోగలుగుతారు. ఈ సమయంలో తలపెట్టిన పనులు చివరవరకు సుఖంగా జరిగి సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. పెద్దవారితో స్నేహం లభిస్తుంది. ఆదాయం పెద్దగా పెరగదు. కాని వృత్తిలో గౌరవం, పదిమందిలో మాట చలామణీ బాగుంటుంది. విలువగల వస్తువులు కొంటారు. అకస్మాత్తుగా నీచులతో కలహ ప్రసంగాలు తాత్కాలికంగా అశాంతి కలుగుతుంది. ఈ సమయంలో డబ్బు సంబంధమైన లావాదేవీలు పెంచుకొనటం మంచిదికాదు. అధికారులతో వివాదాలు రాగల సూచన లున్నవి. 29, 30 తేదులలో అనారోగ్య సూచనలు, యత్నకార్యభంగం, నిష్ఠుర వార్తలు.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ప్రస్తుతం మీరు ప్రశాంతంగా ఉందామని అనుకుంటారు. కాని, మిత్రుల ప్రోత్సాహంతో కార్యకలాపం పెరుగుతుంది. అందువల కీర్తిప్రతిష్ఠలు లభిస్తవి. మీ వృత్తి ఉద్యోగాలలో పాటివారి ఆదరాభిమానాలు పొందగలుగుతారు. మీ సలహాలవల్ల అనేకమంది ఉపయోగం పొందగలుగుతారు. ఇంతకుముందు అపకారం కలుగవచ్చునని అనుకుంటున్న వ్యవహారాలలో మీకు అనుకూలం ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు ఒక నిర్ణయానికి వస్తవి. మన్యమనుష్యుల మాటలను నమ్మి మిత్రులతో విరోధం తెచ్చుకోవద్దు. వారాంతంలో మీ ఆరోగ్యాన్నిగురించి జాగ్రత్తగా ఉండటం మంచిది. 1, 2 తేదులలో క్రొత్తవారితో స్నేహం, కార్యసిద్ధి, సంఘంలో గౌరవం.

★

☆ భారతదేశంలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ☆


ప్రతి సంవత్సరం అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు దాదాపు 25 జరుగుతున్నాయి. వీటిలో కొన్ని ప్రత్యేకమైన వర్గాలకు చెందిన చిత్రాలకోసం—బాలల చిత్రాలకి, పారిశ్రామిక 'వస్తువుల'పై తీసినచిత్రాలకై—నిర్వహించేవి. కేవలం పిల్లల చిత్రాల పేరిట ఒక ఉత్సవం జరుగుతుంటే, పర్యాటకోద్యమంపై ఒకటి వ్యవసాయంపై తీసినచిత్రాల కోసమున్నది ఇంకా ఇంత ఎక్కువ వెళ్ళలేదు. విద్యావిషయక చిత్రాలే ఇంకా ప్రారంభదశలో ఉన్నాయి. ప్రధానంగా మనది కథాచిత్రాల కోసం.

కథాచిత్రాల ఉత్సవాలు ఈ సాలున కాన్స్, మెల్బోర్న్, మెక్సికో, వాన్కూవర్, బర్లిన్, కార్లోవివారీ, వెనిస్, ఎడింబర్గ్ ప్రభృతి కేంద్రాలలో జరుగుతాయి. కార్లోవివారీ ఉత్సవం ఏప్రిల్ 15న ఆరంభమైంది. కాన్స్ ఉత్సవం మే నెల జరుగుతుంది.


ఈ ఉత్సవాల ఉత్సాహపు కెరటం మళ్ళీ మనదేశాన్ని కూడా తాకేటట్టుంది. వచ్చే సంవత్సరం మన దేశంలో కూడా ఒక అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్రమంత్రి డా॥ కేస్కర్ మొన్న వెల్లడించారు. మనదేశంలో తొలిసారి ప్రపంచ చలనచిత్రోత్సవం 1952లో జరిగింది. అందులో పాల్గొన్నవారు అనేకం దేశ దేశాల చిత్రాలు చూడడానికి వీలైనందుకు చాలా సంతోషించి, తిరిగి అటువంటిది ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆశిస్తున్నారు. అమెరికన్, బ్రిటిష్ చిత్రాలే చూసే అవకాశం గల భారతీయులు ఈ రూపేణా యూరోపియన్ దేశాల చిత్రాలు బహుళంగా చూడగల మహదవకాశం లభిస్తే చాలా సంతోషిస్తారు.



జెమినీవారి 'పైగామ్'లో వైజయంతిమాల, దిలీప్ కుమార్



నేపథ్య సంగీతం



గృహిణి తిరిగిరా నీ కడుపున పుట్టిన బిడ్డని చూడనీ...అని స్వరాన్ని పరుగెత్తిస్తున్నాడు హార్మోనియం మీద. తెరమీద స్వరం పలుకుతు ఈ సంగీతం లయ వస్తోందో, నిజానికి పిలుగా అది జరిగిపోతోందో తెలియటం లేదు. కాని వీటికి అనుగుణంగా ప్రేక్షకుల హృదయాలు పరుగెత్తుతున్నాయి.

నా...నిన్ను విడిచి పో...లేను పోలేను... నా...ది...నా అంటూ 'అరణ్యం'లో మీద 'జాగ్ పో...గి' అని వేరే వాళ్ళ గా దీని మీ సన్న స్వరంతో డా తప్పటడుగులు వేసి తీసి ఆగింది. ప్రేక్షకులు ఆ దృశ్యం అపూర్వం అనుకుంటూ నవ్వుతునే ఉన్నారు...

* * *

మూకీ సినిమాల్ని ప్రచారం చేస్తోంది భూపాల రాగం...చికాకుగా ఉంచి, పందెడి లాంఛనప్రాయంగా ఆరంభం కాబోతున్న సినిమాయా జగతిలోకి ప్రేక్షకులను తీసుకెళ్తోంది. వాళ్ళ మనసులను నిమిత్త పరచి కొంగల కథను ఆహ్వానం చేస్తోంది.

* * *

మాయలపకీరు మీదిమీదికి వస్తున్నాడు. బాలనాగమ్మ నాగులు ఆర్తనాదాలు చేస్తున్నాయి. కొంపెట్ ఎ టేని సంగీతంలోకి అనుసరించి ప్రేక్షక హృదయాలను స్పందింపజేసింది.

నాయకుడు నాయికను పిలుస్తున్నాడు. ప్రతినాయకుడు నడుమ చేసిన పట్టుకుంటున్నాడు. ఇక సరిక్కే చూస్తావా? ఈలోగా అతిపెద్దిన తక్కువ్వడానికి ఎంత ప్రమాదం! అటు తిరిగి ఉన్న నాయకుడిని హెచ్చరించింది సంగీతం; ముంచుకు వస్తున్న ప్రమాదం గురించి.

"ఏయ్, వెనక్కి చూడుకో. అదో వస్తున్నాడు" అన్నాడొక ప్రేక్షకుడు ఆ ఉత్కంఠ భరించలేక.

* * *

ఛీ. పులటా పో అన్నాడు హీరో. అని తోసేశాడు. హీరోయిను నేలమీద కూలిపోయింది. రక్తం, కన్నీళ్ళు... ప్రేక్షకుడికి జాలికలిగిందో లేదో హీరోయిను మొహం మాస్తే...ఎందుకైనా మంచిదని ఆమెకు రామారావు ని ఫోన్ చేశాడు నేపథ్యం లోంచి "తల్లీ! అహా హాల హా... ఇంతేనా అంతేనా" అంటూ.

* * *

నేపథ్య సంగీతమనగా ఏమిటంటూ పాఠాలు చెప్పాలని పైవాక్యాలు రాయలేదు. కాని సినిమాలో నేపథ్యసంగీతాన్ని ఎంత అద్భుతంగా వినియోగించుకోవచ్చునో, పాటలు గాని దృశ్యం గాని అవసరం లేని ఆలోచనల్ని ఎంత చక్కగా కవ్వించవచ్చునో, ఎలాగుపయోగం చేసుకోవచ్చునో ఇవి స్థూలంగా సూచిస్తాయి. సినిమాలో నేపథ్య సంగీతానికి ఎంతైనా ప్రాధాన్యం ఉంది. కథ వాతావరణం, సన్నివేశంలో తీవ్రత ప్రేక్షకుడి హృదయానికి హత్తుకునేలా చేయడానికి, ఆయా ఘట్టాల్ని చక్కని వ్యాఖ్యానం చేయడానికి ఇంత గొప్ప సాధనం ఇదే.


సినిమాలు. డైలాగులతో మాట్లాడటం ఆరంభించడానికి పూర్వమే సంగీతం మాట్లాడటం ఆరంభించింది.


మూకీల కాలంలో, తెర వెనుక ఒక గ్రామఫోను పెట్టి, ఒక జాలపాలాయన హాలులో కూర్చొని వాయిద్యం తబలా పట్టుకుని. తెరమీద స్వరాలు కొట్టుకోవడం సందడి జరిగినప్పుడు వాటికి సంగీతం సమకూర్చేవారు. తెనాలిలో ఓ హోటలు ఈ 'ఆర్కెస్ట్రా' ను తెర వెనుక కూర్చొపెట్టి సంగీతం వినిపించారు.

పోనుపోను టాకీలు వచ్చి సౌండ్ ట్రాక్ ఏర్పడింది ఈనాటికి, ఇరవై నుంచి అరవై వాద్యాలతో ఆర్కెస్ట్రా పెట్టి రికార్డు చేయడం మాటలు వచ్చినప్పుడు వాటి ధ్వని తగ్గించి, కావాలసినప్పుడు పెంచి హెచ్చు చేయడం వగైరా పద్ధతులు వచ్చాయి.

చిత్రం పడిన ప్రేక్షక హృదయాలలో స్పందించడానికి సంగీతం ఎంత ముఖ్యమో అందరూ గ్రహించారు. కాని చాలమంది ఆ ప్రాముఖ్యానికి తగిన శ్రద్ధా సక్తులను చూపడంలేదు.

శ్రద్ధాసక్తులంటే, అవసరమున్నా లేకున్నా అరవై వాద్యాలు పెట్టి హోరెత్తించేయ్యాలని అర్థం కాదు. అవసరానికి తగిన సామాగ్రి చేసి వాంఛలు సమకూర్చి ఉంచాలి. వాటిని స్వతంత్ర ప్రతిభతో ఉపయోగించుకోవడం సంగీత దర్శకుల వంతు కాని ఈనాడు తెలుగు





సినిమాలో సంగీత రచయితలు తగినవాళ్లని ప్రయత్నిస్తున్నారు. కొందరు సంగీత దర్శకులు అంటే ఈనాటి అర్థం క్రొత్త మిళితం చేసేవారు అనే చెప్పుకోవాలి. చాలా మంది సంగీత సంపాదకులుగా కాలం గడుపుతున్నారు. అంటే ఎక్కడెక్కడి మంచి రికార్డులూ సంపాదించుకొచ్చి రీ రికార్డు చెయ్యడం.

ఏ మాత్రం తర్ఫీదు లేనివాళ్లని ఈ వాడు చాలా మంది ఈ స్థితికి వచ్చారు. ఇవాళా రేపటికి అలవాటుపడి. తనకు తెలిసిన పరిస్థితులను చూచి తిట్టుకుంటూ ఊరుకుంటున్నారు. 15 వాద్యాలకన్న ఎవరూ ఇవ్వరు అన్నదొక నినాదం. అయితే అపరిమిత ప్రోత్సాహం ఇచ్చి పనిచేస్తే ఆ పరిమాణంతోనే ఆ మాటకొస్తే అంతకన్న తక్కువ వాటితోనే అద్భుతాలు చేయవచ్చు చేసినారు చేస్తున్నారు. సంగీత దర్శకుడికి కావలసినవి రెండు వాద్యాలు. వయొలిన్, వీణ, సితార్, వేణువు, హార్మోనియం ఆర్గన్ వగైరాలలో ఏదో ఒకటి, రెండు కలిపి నిశ్శబ్దం. ఈ రెంటి

నేపథ్య సంగీతం

సమ్మేళనంతోను ప్రేక్షకుడి హృదయ వీణను పలికించవచ్చు.

ఒక్క వాద్యంలో వివిధ కోణాల నాదాలను సృష్టించి ఒక పూర్తి చిత్రానికి — అద్భుత భయానక రసప్రధానమైన దానికి — నేపథ్య సంగీతం సమకూర్చినవారిలో డిమిత్రి టియోంకిన్‌ను చెప్పుకోవచ్చు. 'థర్డ్ మాన్' అనే చిత్రంలో ఒక్క జితర్ వాద్యంతో ఆయన గుండె ఝల్లుమనిపించే సంగీతం వినిపించాడు. వాద్యం ఒక్కటి కావడమే కాక, సంగీతం కూడా ఒక్క స్వరంతో పరిమితి దానికే స్థాయిమార్చి కళలు మార్చి ప్రయోగించాడు. టియోంకిన్ సంగీతం 'హై నూన్' చిత్రంలో అకాడమీ అవార్డు కూడా అందుకొంది.

'జెనీవీవ్' అనే బ్రిటిష్ కామెడీలో, ప్రసిద్ధ విద్వాంసుడు లారీ ఆడ్లర్ ఆహ్లాదకరమైన చిత్రకథ పొడుగునా అద్భుతమైన హార్మోనికా వాద్యం ఒక్కదానితో చిన్నిరాగాలన్ని పోకడలు పోయాడు.

చాప్లిన్ తన చిత్రాలన్నిటికీ తానే సంగీతం సమకూర్చుకుంటాడు. సంగీత రచనా, దర్శకత్వం కూడా ఆయనదే. 'లైమ్‌లైట్' చిత్రంలో ముఖ్యవృత్తాన్ని ఉద్ఘోషించే ఆ వృత్తం చాప్లిన్ పేరులాగే చిరకాలం శ్రోతల హృదయాలలో మసలుతూ ఉంటుంది. "ఇటర్నల్లీ" అనే పేరుతో రికార్డుగా విడుదల అయిన ఆ సంగీతం, రికార్డులలో రికార్డులు బద్దలు కొట్టేసింది. నటియైన సితార్ విద్వాంసుడు రవిశంకర్, పథేర్ పాంచాలి చిత్రంలో పల్లెసీమ నిశ్శబ్ద గీతిని వేణునాదంలో పూరించి నిశ్శబ్దగానా వినిపించారు. అందులో ఉపయోగించిన మరొక్క వాద్యం సితారే. అలాగే 'అపరాజితో'లో కూడా కొద్ది వాద్యాలలో గొప్ప సంగీతం వినిపించి కథ హృదయానికి సాధ్యంగా తొత్తుకునేలా చేశారు.

'కల్పన' చిత్రంలో కృష్ణదాస్ షిరాలీ కూడా సంగీతాన్ని పస్మోర్వాప్రంగా ప్రయోగించారు. షిరాలీ ఇప్పుడు ప్రభుత్వ ఫిలింస్ డివిజన్‌లో సంగీత దర్శకుడుగా ఉంటున్నారు. కొన్ని కొన్ని డాక్యుమెంటరీలలోను, వార్తా చిత్రాలలోను ఆయన వినిపించిన వరసలు ఆ చిత్రాలకే ప్రాణం అనిపించేలా ఉన్నాయి. వీరందరికీ శబ్దం పైనా నిశ్శబ్దం పైనా కూడా విశేషమైన ప్రభుత్వం ఉంది.

ఇటీవలి తెలుగు చిత్రాలలో 'శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం' చిత్రం బ్రహ్మలోకం సన్నివేశానికి పెండ్యాల కూర్చిన వీణానాదం (వాసన్తగాడు చిట్టిబాబు) ఏ ఇతర శిల్పాలకు సాధ్యంకాని సృష్టి చేకూర్చింది.


కొద్ది వాక్యాలలో గొప్పభావం చెప్పడం కవులకే సాధ్యమైనట్లే ఇది కొద్దిమందికే సాధ్యపడవచ్చు. ఒకరు పది వాద్యాలలో చెప్పగలిగితే మరొకరు పాతిక కావాలనుకోవచ్చు. అయినా కొన్ని సన్నివేశాలూ, సంభాషణలు చూస్తే పెద్ద వాద్య సమ్మేళనం జత అనిపించవచ్చు.

పెద్ద పెద్ద వాద్య బృందాలను ఉపయోగించడం ఉత్తరాదిన ఎక్కువ. 'ఆర్కెస్ట్రైజేషన్' పాశ్చాత్యుల విద్య. బొంబాయి వారు ఆ శిల్పాన్ని సాధించి రకరకాల ప్రయోగాలు చేశారు. మద్రాసులో సగటున ఒక రీ-రికార్డింగుకు 20 వాద్యాలు ఉంటే, బొంబాయిలో 60 ఉంటాయి. ★

(మిగతా వైపారం)



భార్గవీవారి 'దేవాంతకుడు' చిత్రంలో రామారావు, కృష్ణకుమారి.



ఇటీవల జపాన్ పర్యటనచేసివచ్చిన పూర్వాపేక్ష్యు అధిపతి శ్రీ కామరాజును మిత్రులు అభినందించారు.

వార్తావరణం

సినిమా సెలవులలో

ఈ నెల నవరాత్రులకు సెలవు నెల. ఎండల వేడిమినుంచి, స్టూడియోలో దీపాల వేడి నుంచి, దైనందిన శూటింగుల తాకిడి నుంచి తప్పించుకొని కొంత విశ్రాంతి కోసం దూరము వెళ్ళేవారంతా ఈ నెల సెలవు పెట్టి ఊటీ, కొడైకెనాల్, నగరి వెళ్ళిపోతారు.

ఈ సాలున భానుమతి, రామకృష్ణగార్లు తమ చిత్రం 'బాటసారి' పని పూర్తి చేసి, ఈ నెల మొదటనే కొడైకెనాల్ వెళ్తున్నారు. అక్కడ వారికి స్వంత బంగళా ఉంది

నాగేశ్వరరావు మే 10 నుండి జూన్ 10 వరకూ 'సెలవు పెడుతున్నారు.' ఆయన కూడా కుటుంబంగా కొడైకెనాల్ వెళ్తున్నారు.

రంగారావు కార్యక్రమం ఇంకా నిర్ణయించుకోలేదు గాని, "నాకేమిటో ఇటీగా వెళ్ళి చల్లచేసుకొంటే ఏ పరమేశ్వరుడో అని కోరికగా ఉంది" అన్నారాయన నవ్వుతూ. అన్నంతే సేలవు కొరకు పోయినా, షూటింగ్ కార్యక్రమాలు ఇందుకు అనుకూలమైన రీతిని ఏర్పరచకోవడంలో ముందుచూపుతో వ్యవహరించి జాగ్రత్త తీసుకున్నారాయన.

ఎన్. టి. రామారావు తన స్వంత చిత్రం 'సీతారామ కల్యాణం' నిర్మాణ వ్యవహారంలో నిమగ్నులై ఉన్నందువల్ల, ఇతర చిత్రాలలో కాల్ షీట్లు రద్దు అయినందువల్ల బహుశా ఎక్కడికీ వెళ్ళకపోవచ్చు.

సావిత్రి, జెమిని గణేశన్లు ఊటీ వెళ్ళడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

రేలంగి తీరు వేరు: "ఊటీ ఊటీలు మా ఇంటి ఎయిర్ కండీషండ్ గదిలో అణిగి వున్నాయి. పాతికలక్ష కొట్టి ఫ్రెండ్స్ మాటలింగా ఉల్లాసం చేస్తున్నాయి. ఇంతకన్న చల్లటి చోటేముంది?" అంటారాయన.

"ఇంకో మాట. మనం గనక ఏటా పాటా లేకుండా ఊటీ చెక్కేస్తే, ప్రొడ్యూసర్లు తెరిచూస్తూ ఊటీకాదు హిమాలయాలకొచ్చి కోరుతుంది" అన్నారాయన లోపాయి కారీగా నవ్వి.

* * *

కాలానుగుణంగా జీవనం కలుగు నటుడు తెలుగు తారలు ఢిల్లీ వెళ్ళివచ్చే అవకాశముంది.

1959 లో ఉత్తమ చిత్రాలకు రాష్ట్రపతి బహుమతులిచ్చి సత్కరించబడం మే 1 న జరుగుతుంది.

'రాజమకుటం' చిత్రం 'నమ్మిన బంటు' తరపున దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుగారు, ఇటీ సావిత్రి వెళ్తారు. బహుమతి చిత్రాలు మాడిటా రెండింటికీ హీరో అయిన నాగేశ్వరరావు 'జయభేరి' తరపున వెళ్తారు. దర్శకుడు పుల్లయ్యగారు, ఆ చిత్రం నిర్మాత నిర్వాహకుడు ప్రతిభాశాస్త్రి కూడా వెళ్తున్నారు. నిర్మాత నారాయణమూర్తి తొలి చిత్రం పనిలలో ఉన్నందువల్ల బహుశా వెళ్లకపోవచ్చు. 'మాయింటి మహాలక్ష్మి' చిత్రం తరపున నటీనటులు జమున, హరనాథ్, దర్శకుడు రామినీడు, నిర్మాత గంగాధరరావు వెళ్తారు.

"1954 లో ఈ బహుమతులు ఏర్పాటు అయినప్పటినుండీ నేను నటించిన చిత్రాలలో ఒకదానికి బహుమతి వస్తూనే ఉంది. ఈసారి కూడా వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది" అంటారు జమున

* * *

పశ్చిమ జర్మనీలో ఆసియా చిత్రాలు

పశ్చిమ జర్మనీలో తొలిసారిగా ఆసియా చలనచిత్ర ప్రదర్శనోత్సవం జరుగుతోంది. 'ఫ్రాంక్ ఫర్ట్--ఆన్--మెయిన్' నగరంలో ఈ నెల 19 న ఆరంభమైన ఉత్సవంలో భారతదేశం, పాకిస్తాన్, సింహళం, బర్మా, ఇండోనేషియా, థాయిలాండ్, మలయా, దక్షిణ కొరియా, జపాన్ పాల్గొంటున్నాయి.

మనదేశం పేరిట రాంతారాం చిత్రం "ఝనక్ ఝనక్ పాయల్ బాజే", తపన్ సిన్హా చిత్రం 'కాబూలీవాలా' పంపిస్తున్నారు. ఈ రెండూ లోగడ అంతర్జాతీయ ఉత్సవాలలో బహుమతులు గడించుకొన్నాయి. 'కాబూలీవాలా' చిత్రం సంగీతానికి (పండిట్ రవిశంకర్) బహుమతి వచ్చింది.

రాజధాని కబుర్లు

(4-వ పేజీ తరువాయి)

మైన ఈ విద్యార్థి కథ వచ్చేవారం విందాం.

నాగేశ్వరరాయ వర్ధంతి

గత శుక్రవారం సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో ఒక సమావేశం జరిగింది సదస్యుల్లో బహుముఖప్రజ్ఞానిధు లున్నారు. పెనుగాలి వీచింది: సదస్యులను స్థానభ్రష్టుల్ని చెయ్యాలని వ్యర్థప్రయత్నం చేసింది. వానజల్లు పడింది. సదస్యుల హృదయాలను మరింత ఆర్ద్రం చేసిపోయింది.

సందర్భం. బహుముఖప్రజ్ఞాశాలి కాశీనాథుని నాగేశ్వరరావు గారి 22 వ వర్ధంతి మహోత్సవం. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దామోదరం సంజీవయ్య, ఆలూరి సత్యనారాయణ రాజు, మల్లిపూడి పళ్ళంరాజు, న్యాయమూర్తి శ్రీ కందా భీమశంకరం, తాపీ ధర్మారావు, నూకల నరోత్తమరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు దేశోద్ధారకునికి నివాళు లర్పించారు.

"నిండు మనంబు నవ్య నవనీత సమానము; పల్కు దారుణాఖండల శస్త్ర తుల్యము.." అన్న పద్యము గురుతొచ్చేది కాశీనాథుని చూసినప్పుడల్లా అన్నారు. న్యాయమూర్తి శ్రీ భీమశంకరం. దేశోద్ధారకుని ఋణం ఆంధ్రదేశం ఏ తీరున తీర్చుకోవాలో తీవ్రంగా ఆలోచించాలన్నారు శ్రీ ఆలూరి సత్యనారాయణరాజు.

క్రితం సంవత్సరం జరిగిన సభలో దేశోద్ధారకుని పేరిట ఒక మందిరం కళలకు నిలయంగా నెలకొల్పాలని వక్తలు సూచించారు. ఒక సంవత్సరం గడిచింది. సూచన సూచనగానే మిగిలిపోయింది. ఇది సమాగత ప్రేక్షకగణానికి గుర్తు చేయడానికి కాబోలు, ఎక్కడినుంచో నాటుగా వచ్చి పెనుగాలి వీచింది. అలంకారప్రాయంగా పెట్టిన దీపాలు ఆరి, వెలిగి, ఆరిపోయాయి. అలంకారంలో ఏమో వేసిన ముగ్గులు మేము వంగి నేల చూశాయి. చెరుకుబోగులుగా ప్రాగంధమైన వానచినుకులు, పెరిగిపెద్దవై, అంచుల్లో అనిశ్చితహృదయాలతో కూర్చున్న ప్రేక్షకుల్ని తడిపేశాయ్. ప్రేక్షకులు ముంగడు ఒకరికొకరు దగ్గరగా జరిగి కూచున్నారు. కాశీనాథుని పై తమకు గల భక్తికి నిదర్శనంగా వ్యగ్రమైన, విశాలమైన హృదయాలతో వేచి కూచున్నారు. ఆనాటి వక్తల ప్రేక్షకుల శ్రద్ధకు నిదర్శనంగా ఈ సంవత్సరం గడిచేలోగా ఏం చేస్తారో చూడాలి.

★

★ రేణుక ★

(12-వ పేజీ తరువాయి)

మందు ఎక్కించి ఇంజక్షన్ చేసింది. ఇంతలో రాజా డాక్టర్ని తీసుకువచ్చాడు. అతడు మూర్తిని కొంతసేపు పరీక్ష చేసి నివ్వెరగా లేచి నిల్చున్నాడు. డాక్టర్! ఏమయ్యింది అన్నాడు రాజా ఆదుర్దాగా. ఇది మెదడుకి సంబంధించిన జ్వరం. వెంటనే ఆరు ఇంజక్షనులు యివ్వాలి. ఆ బాటిల్స్ నాదగ్గర లేవు. అవి దొరక్కపోతే చాలా ప్రమాదం అన్నాడు డాక్టరు. ఇంక ఎక్కడా దొరకవా డాక్టరుగారూ అన్నాడు రాజా. అతని కంఠాన్ని దుఃఖచ్ఛాయలు క్రమ్మివేశాయి. బెజవాడలో దొరకవనే చెప్పవచ్చు అన్నాడు డాక్టర్.

అంతవరకూ కిటికీదగ్గర నిలబడి వున్న రేణు, డాక్టర్ గారూ ఆ యింజక్షను నేను చేశానులెండి అంది శూన్యంలోకి చూస్తూ.

మీరా మీరు! అంటూ ఆశ్చర్యంగా నోరు తెరిచాడు రాజా.

మీరు డాక్టరు చదివారా అంటూ ప్రశ్నించాడు డాక్టరు.

లేదుగాని అనుభవం వుంది అంటూ ప్రక్కనవున్న తలుపు తెరచుకుని లోపలకు వెళ్ళిపోయింది రేణు. ఇది ఏమి అర్థంగాక బయటకు నడిచారు రాజా, డాక్టరు.

ఆ మర్నాడు రాజా డాక్టరు వచ్చేవరికి మూర్తి లేచి కూర్చున్నాడు. డాక్టరు చూస్తూ "రాత్రి మీ భార్య యింజక్షను చేయటం మంచిది అయ్యింది. ఆ యింజక్షన్ బాటిల్స్ మా దగ్గరకు యింకా రాలేదు" అన్నారు.

ఎవరి సంగతి మీరు చెప్పేది అన్నాడు మూర్తి అర్థంగాక.

'నీ భార్య సంగతిరా' అన్నాడు రాజా.

మూర్తి మతిపోయినవాడిలా చూస్తున్నాడు. మూర్తికి కాఫీ తీసుకువచ్చిన రేణు డాక్టర్ని చూసి కంగారుపడింది. ఏమమ్మా నువ్వు డాక్టర్ కానప్పుడు అంత ఖరీదయిన యింజక్షన్ బాటిల్స్ ఎలా వచ్చినయ్యి అన్నాడు డాక్టరు శంక నివృత్తికోసం.

"బొంబాయిలో లేడీ డాక్టర్ మంజులా దేవి దగ్గర కొంతకాలం వున్నాను. అవి జ్ఞాపకార్థం కొన్ని మందులు యిచ్చింది" అంది రేణు.

ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

హాస్యరంగములోని ఘట్టములలో ఒకటి ప్రతివారం సరిపోదా? లేక హాస్యభరితమైన కార్టూన్ సరిపోదా? అర్థంగాక తెలియకపోయినను, తమిళ వారపత్రికల ముఖచిత్రములు ఎంతో మేలనిపిస్తుంది. ఏదయినాగాని యీ సినీతారల ముఖచిత్రముల 'సీరియల్'ను మార్చ ప్రయత్నింతురని నమ్ముచున్నాను.

సురేంద్ర, (వెల్లూరు)

కొత్త రేకు

మీరు ప్రచురిస్తున్న "తెలుగు వెలుగులు" వ్యాసాను ముఖ్యంగా పుస్తకరూపాన్న వెలువరించి మాలాంటి పాఠకుల కోర్కెను సఫలంచేస్తారని ఆశిస్తున్నాను. "తెలుగు వెలుగులు" పుస్తకరూపాన్న వెలువడినట్లు తెలుగు సారస్వతపుష్పం మరొక కొత్తరేకు తొడుగుతుందని నా అభిప్రాయం.

కందుల వెంకటరమణ, (పూనా).

* * *

ఏప్రిల్ 13వ తేది పత్రికలలో తెలుగు వెలుగు అతిప్రకాశవంతంగా వెలిగింది. సప్తస్వర సార్వభౌముడు శ్రీ సాలూరి రాజేశ్వరరావు "తెలుగు వెలుగు"లకు చెందిన కోవలరని భావించాం; కాని నాల్గవనాటికే ఆ అవకాశం ఇచ్చారు.

"రాజేశ్వరరావు చేసిన పాటలలో ఏది గొప్పదన్న ప్రశ్నకు సప్తస్వరాలలో ఏది ముఖ్యమన్న ప్రశ్నే సమాధానం," ఈ వాక్యాలు రాజేశ్వరరావు గొప్పతనం చాటడానికి చాలవేమో! పరిస్థితులతో కలిసి ఆయన 'కుస్తీ చేస్తున్నాడు" అన్న నిందను వ్యక్తిస్వాతంత్ర్యము కలిగిన 'కళ'లో వానిపై వేయడము సహించరానిది.

పడిమిడి కుమారస్వామి, (బొబ్బిలి.)

* * *

ఏప్రిల్ 1వ తేదీ సంచికలో 7వ పేజీ పేజీ పటం కట్టించి పెట్టుకుంటున్నాను

రోహిణి, (నరసారావుపేట.)

* * *

"పరిస్థితులమీద అలిగి తనూ వాటితో కలిసి కుస్తీ చేయటం రాజేశ్వరరావు వంటి బహుముఖ ప్రజ్ఞాశాలికి, సర్వజన ప్రేమపాత్రుడికి భవ్యం కాదు" అని అన్నారు కదూ! రాజేశ్వరరావు ప్రజ్ఞాశాలే కావచ్చు, సర్వజన ప్రేమపాత్రుడే కావచ్చు, కాని మానవమాత్రుడే కదా! తన ప్రజ్ఞని పూర్తిగా ప్రదర్శించటానికి తోటి మానవులతే నేమి, పరిస్థితులతే నేమి అడ్డుతగిలినప్పుడు ఆ ప్రతిబంధకాల్ని ఎదుర్కొనలేక పోవడం 'కుస్తీ' చేయడం అవుతుందా?

చక్రవర్తి పి. యస్. వేణుగోపాల్ (అనంతపురం)

రేణుక

మూర్తికి ఇప్పటికి ధైర్యం కలిగింది. రేణుకోసం చూశాడు ఎప్పుడు వెళ్ళిపోయిందో గాని అక్కడ లేదు. గది గుమ్మం దగ్గరకు వెళ్ళి పిలిచాడు. రేణు పరిగెత్తుకుంటూ వచ్చి అతను కదలకూడదని పక్కన కూర్చుని బతిమాలింది. మూర్తి గుమ్మానికి ఆనుకుంటూ నీరసంగా నవ్వి "పరవాలేదు, నేను ఒకటి అడుగుతాను నిజం చెపుతావా" అన్నాడు

రేణు తలవంచి అడగండి అంది. "ఏం చదివావు' అంటూ అర్థంలేని ప్రశ్న వేశాడు మూర్తి. 'బి. ఎ. పాసయ్యాను' అంది రేణు.

రేణుని దగ్గరకు తీసుకుంటూ నన్ను క్షమించు రేణూ: శేఖరం ఈ గొడవ చదివి నువ్వు చదువుగాని మూర్ఖురాలివేమో అనుకున్నాను" అన్నాడు.

ఎవరు అడ్వొకేట్ జగన్నాథరావ్ కొడుకేనా' అంది రేణు

మూర్తి ఆశ్చర్యపోతూ అవును 'నాడెలా తెలుసు' అన్నాడు.

"అతను నా క్లాస్ మేట్. ఎప్పుడూ ఆట పట్టిస్తూ ఏడిపిస్తూ వుండేవాడు ఒకసారి నన్ను ఏదో అంటే కాలి చెప్పుతో కొట్టాను." అంది రేణు

ఇక యిప్పుడు అవన్నీ ఎందుకులే రేణూ వాడికి తగినశాస్తి చేశావుగా. నీ ఎడల చాలా అన్యాయంగా ప్రవర్తించాను నన్ను క్షమించు రేణూ" అన్నాడు.

"మీ హృదయంలో చోటు లభించింది అంతే చాలు" అంటూ అతని హృదయం మీద వాలిపోయింది రేణు. అప్పుడే లోపలికి వచ్చిన పార్వతమ్మ యిది చూసి ఆనందం పట్టలేక దేవుడి గదిలోకి పరిగెత్తి దేవుడి ముందు సాష్టాంగపడింది.

శోచనీయం

"13-5-60వ సంచికలో, బహుమతి పొందిన కార్టూన్ 'చెలపకురా చదేవు" నిర్మలగారి సొంతము కాదు ఆ కార్టూన్ ఫారిన్ లాంగ్వేజ్ పబ్లిషింగ్ హౌస్, మాస్కో వారు ప్రచురించిన క్రిస్ రాడిలోవ్ గారి "పిక్చర్ స్టోరీస్" అనే పుస్తకంలో ఉన్నది. కుక్క బదులు ఎలుకను ఉపయోగించారు నిర్మలగారు!

ఇటువంటి వాటికి బహుమతి కూడా ఇవ్వడం శోచనీయం. ఇకముందైనా ఇటువంటివి జరుగకుండా వుంటారని ఆశిస్తున్నాను."

ము. చంద్రశేఖర్, (మద్రాసు).

మేముకూడా.

వారం వారం

నిన్న నే (శనివారం) రావలసిన పత్రిక రాకపోగా హోటల్ దగ్గర బుక్ స్టాల్ కు వచ్చాను. కాని...మరోగంట ఆగాలని బాయ్ అనగానే ఎదురుగా వస్తున్న బస్సులో ఎక్కి రీడింగ్ రూమ్ వద్ద నున్న ఏజెన్సీకి వెళ్ళాను. అక్కడా నిరాశ కలిగింది. మళ్ళీ అదే బస్సులో ఎక్కి తిరుగు ప్రయాణం చేశాను. హోటల్ షాప్ చేరగానే పత్రిక కనుపించింది. పక్క రూములో వెళ్ళి కొనుక్కొని మళ్ళీ బస్సు ఎక్కాను. పన్నెండయింది రూముకు చేరేసరికి నాటకంతో ప్రారంభించి రాజధాని కబుర్లు పూర్తిచేసేసరికి రెండయింది. పత్రిక పాతదయింది మళ్ళీ శనివారం వరకు నిరీక్షణ. ఏమిటో కుతూహలం మీరు మీ పాఠకులను విస్మయాలతో ముంచెత్తుతున్నారు ఇంకా చాలా......

చక్రవర్తి, (విశాఖపట్టణం).

* * *

ఇదివరకు ఉబుసుపోకగా చదివే నేను ఇప్పుడు ప్రతి వారపత్రిక ఆతురతతో చూస్తూవుంటున్నాను. దీనిని మించిన "తెలుగు వెలుగులు" శీర్షికలో వ్యాసములు మరెంతగానో ఆకర్షిస్తున్నాయి.

బొందుపాటి వీరరాఘవయ్య (చిల్లపల్లి).

తప్పు కాదు

18-4-60 వారపత్రికలో "ఉత్తరాలు" శీర్షికలో రెండు ఉత్తరములకు "విమర్శ" కు "ప్రశంస" అని "ప్రశంస" కు "విమర్శ" అనియు హెడ్డింగ్స్ ఇచ్చినారు. అది మీ తప్పా లేక వ్రాసినవారి తప్పా.

తప్పుకాదు. అనుకున్న దానికన్న బాగున్నదన్న వాక్యంలో అనుకున్నది చాలా తక్కువ అని విమర్శ ఉంది... ఆశించినంత బాగా లేదన్న రెండవ లేఖలో ఆశించినది చాలా ఎక్కువన్న ప్రశంస ఉంది.

ఆడవాళ్ళూ అసూయలూ

13-4-60 తేది ఆంధ్రపత్రికలో ఇ. యస్. ఆచార్యగారు వ్రాసిన "ఆడవాళ్ళు-అసూయలూ" అనే వ్యాసం చాల చక్కగా వ్రాసినారు. అసూయ వారికి సహజం అంతే గాని చదవగా చదవగా ఆడువారిలో అసూయ ఎక్కువగుతుందన్నమాట నేను నమ్మను. పురాణకాలంనుంచి, యిప్పటి వరకు చూస్తే, స్త్రీకి తనకంటే ఏ విషయాలలోనైనా యితర స్త్రీ గొప్పగా ఉంటే, తప్పకుండ అసూయపడుతుంది. అంతేగాని చదువుకొన్న స్త్రీలలో ఎక్కువ ఉండదు.

సబ్బినీడు ప్రభాకరరావు, (నెల్లూరు).

*   *   *

"ఆడవాళ్ళు - అసూయలూ" చదివాను. చాల బాగుంది. లోకంలో జరిగే కళ్ళకు కట్టినట్లు వర్ణించారు. కాని ఒక్క సందేహం. ఈ వ్యాసం చూస్తూనే బంధుకోటి అంతా చుట్టూచేరి నానాగోల, అల్లరిచేసి రచయితగారిని సాధిస్తారని నా నమ్మకం. మా యింట్లో మెంబర్ల అభిప్రాయంకూడా. ఇంతకూ రచయితగార్కి ఎవరు భార్య అయ్యారో సస్పెన్సులో పెట్టారు. రచయితకు ధన్యవాదములు.

ఇక పోతే ఉగాదిసంచిక చూచి నేను కూడ కొంత నిరాశపొందాను. కాని పరవాలేదు. బాగానే వుండేవది.

వేల్చూరి ప్రభాకర్, పల్లిపట్టు.

సరళ సలహా!

18-4-60 పత్రికలో 'లాంఛనాలు' మీద సరళ సలహా చాల చక్కగా ఉంది.

వి. ఉమామహేశ్వరి, నవపత్రి.

దీపావళి సంచికలో ప్రథమ బహుమతి సంపాదించుకొన్న 'తేలుపిల్ల' అను కథ, ఏప్రిల్ 6 వ తేదీ పత్రికలో 'ఉద్యోగం' కథ రచించినవారు, టెస్టు క్రికెట్ ప్లేయరు సి. రామచంద్రరావుగారే అని నేననుకుంటున్నాను. అసలు సి. రామచంద్రరావు పేరుగల వ్యక్తి క్రికెట్ టీములో నే లేదనీ, అసలు పేరు సి. రామచంద్రన్ అని, అతను టెస్టు ఇండియన్ క్రికెట్ ప్లేయరని తను తెలుగువాడే కాదని కథ లెలా వ్రాయగలడని, మా మిత్రుడు వాదిస్తూవున్నాడు.

టి. ఎస్. ఎన్. మూర్తి, విశాఖపట్నం.

మీ మిత్రుడిమాటే సరియైనది. కాని క్రికెట్ ఆటగాడిపేరు రామ్‌చంద్.

ఆంధ్రులు : రాముడు

"ఆంధ్ర హృదయేశ్వరుడు శ్రీరాముడు" అను విషయమై శ్రీ సుందర రామమూర్తిగారు ది 6-4-60 తేదీ ఆంధ్ర వారపత్రికలో శ్రీరామనవమిని పురస్కరించుకొని బహువిధముల శ్రీరామ నామమునకును మన ఆంధ్ర ప్రజాజీవితమునకు గల అత్యంత సన్నిహిత సంబంధమును విపులముగను, సుందరముగను చిత్రించియున్నారు.

కాని యిటీవల మన ఆంధ్రనాయకులలో నత్యంత రామభక్తుడు - రామదాసు - అని ప్రసిద్ధిబొందిన శ్రీ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణునిగూర్చి యేలనో పేర్కొనలేదు.

ప్రస్తుతం ఆంధ్రరత్నము మహాభక్తుడు. శ్రీరామచంద్రు డాతని యిష్టదైవము. అందుచే తాను కావించిన ప్రతి కార్యమును ఆతడు శ్రీరామనామముతో మేళవింప చేసెను. "రా" అనగా రాజ్యము—"మ" అనగా మనది, యని, "రామ" శబ్దమునకు స్వరాజ్యభావమును అర్థము చెప్పుటయేగాక, "మన స్వరాజ్యము రామరాజ్యమే కావలె" నని శ్రీ గాంధీమహాత్మునకును నొడివిపెట్టినవాడు—మన ఆంధ్రరత్నము. అట్టి రామరాజ్య స్థాపనకై తనయనుంగు చీరాలపేరాల క్షేత్రములో "రామనగరు" సంకల్పించెను-రామదండు స్థాపించెను - హనుమ ధ్వజము నెలకొల్పెను - రామాలయమునకు శంకుస్థాపన చేయించెను - రామరక్షగుల నభ్యర్థించెను- రామ భజనలను ప్రోత్సహించెను- ఆంధ్రవాణిని శ్రీరాముని కోసలుగ వర్ణించెను- ఆంధ్రరాష్ట్ర నిజాధిపతి భద్రాద్రివాసుడగు శ్రీ రామచంద్రమూర్తి యేయని నొక్కి వక్కాణించెడివాడు. అట్టి శ్రీ ఆంధ్రరత్నమును ఆంధ్రుల రామభక్తి ఉద్ఘాటనలో మనమెన్నటికిని మరువజాలము.

ఇతర ప్రాంతములందలి అలవాటు యెట్లున్నను, మన ఆంధ్రసీమలో పేరు, హోదా తెలియని జాబేదైన వచ్చినచో. అట్టి లేఖను "ఆకాశరామన్న- యుత్తరము"లని పిలుతురు. నిశ్చయముగ యిచ్చట పృథివ్యాపస్తేజో వాయువుల కతీతముగు "ఆకాశ" భూతము నధిష్ఠించు లోకైకపురుషుని "శ్రీరాముని"గ మన ఆంధ్రజాతి గుర్తించినది-చిత్రించినది. ఇది యెవ్వరో పండితుల యూహాగానముకాదు - మనజాతి జీవితానుభవమే. అందుచేతనే యిచ్చట 'ఆత్మారాముడు' మొదలు ఆకాశరామునివరకు, అంతా రామమయమే"నని చెప్పుట యెంతయు సమంజసము

గుమ్మడిదల వెంకట సుబ్బారావు.



★ హాస్య కథలు ★

చిలకపాట

రకరకాల పక్షుల్ని ఒకచోట వేలం వేస్తున్నారు. జనంలో ఒకడికి వాటిలోకల్లా ఒక చిలక బాగా నచ్చింది. దాన్ని ఇంట్లో పెట్టుకుని దాని మాటలు వింటుంటే బాగా కాలక్షేపం అవుతుందనుకుని వేలంపాట పాడాడు. చూస్తుండగానే పాట ఇరవై రూపాయలదాకా పెరిగిపోయింది. చివరికి ఇరవై ఇచ్చి చిలకను కొన్నాడు. ఇంటికి తీసుకుపోయి పంజరంలో పెట్టి "చిలకా! ఇహ కబుర్లు చెప్పు" అన్నాడు. చిలక మాట్లాడలేదు. "మాట్లాడవేం?" అని మళ్లీ అడిగాడు. చిలక దిక్కులు చూస్తోంది. తప్ప మాట్లాడలేదు. "ఏమిటి నీకు మాటలు రావా? ఇరవై రూపాయలు దండుగయ్యాయే!" అన్నాడు కోపంగా.

"మాటలు రాకపోవటమేమిటి? నీ పాట ఇరవై రూపాయలకు పెంచింది ఎవరనుకున్నావ్?" అంది చిలక.

* * * * * *

ఎలుక లెక్కలు

తండ్రి ఎలుక, తల్లి ఎలుక, పిల్ల ఎలుక మూడూ షికారుకెళ్ళి ఇంటికి తిరిగొస్తున్నారు. ఇంటికొచ్చిన తరువాత పిల్ల ఎలుక "అమ్మయ్యా. దోవలో ఆ పిల్లి మన్ని చూడకుండా వెళ్ళిపోయింది గాని, చూస్తే మన నలుగుర్ని గుటకాయస్వాహా చేసేదే?" అంది.

"నలుగురెక్కడ? ముగ్గురమేగా ఉంది?" అంది తల్లి ఎలుక.

పిల్ల ఎలుక కోపంగా "అమ్మా! నీకెన్ని సార్లు చెప్పాలి నాకు లెక్కపెట్టటం రాదని?" అని అరిచింది.

తలా తోకా లేనికథ

ఒక వానపాము అప్పుడే నేలలోంచి బయటికి వస్తూ వస్తూ వెనక్కి చూసింది. దగ్గర్లోనే ఇంకో వానపాము కనిపించింది. "నువ్వు చాలా అందంగా ఉన్నావు నిన్ను ప్రేమిస్తున్నాను. మనం పెళ్ళి చేసుకుందామా?" అని అడిగింది. రెండోది "నీకేం పిచ్చా? నేను నీ తోకని," అంది.

* * *


కాఫీ హోటల్లో ఒకాయన కూర్చుని పేపరు చదువుతున్నాడు. ఎదురు కుర్చీలో కూర్చున్న ఒకాయన చాలాసేపు చూసి చూసి "సార్! మీరు పేపరు తలకిందులుగా పట్టుకుని చదువుతున్నారు తెలుసా?" అన్నాడు.

తెలుసు తెలుసు. అలా చదవటం తేలిక అనా మీ ఉద్దేశం?" అవతలాయన విసుగ్గా అన్నాడు.

ఒకడికి ముక్కు మీద చిన్న గాయమైంది. స్నేహితుడడిగాడు. గాయం ఎలాగైంది అని. "పొరపాటున ముక్కు కొరుక్కున్నాను," అన్నాడు అతడు. "అదేమిటి, నీ ముక్కు నీకెలా అందింది?" అన్నాడు స్నేహితుడు.

"నే నప్పుడు కుర్చీ మీద ఎక్కి నుంచున్నాను," అన్నాడతడు.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd, by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S Sambhu Prasad


POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
స్నానానంతరము తాజాదనమునకు...
రోజంతా తాజాగా ఉండుటకు...
పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ — వాడండి!
దినోత్సాహము చేకూర్చే, సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరు వాడితే మండే ఎండలో మరియు ఉక్కపోసే వాతావరణముతో కూడ మీరు చల్లగా, తాజాగా ఉండగలరు. ఈ మెత్తని పౌడరును ఒళ్లంతా జల్లుకోండి. అది చెమటను ఎంతో త్వరగా పీలుస్తుంది మరియు మిమ్మల్ని రోజంతా తాజాగా మరియు సువాసనతో ఉండేలా ఉంచుతుంది.
ప్రపంచమంతటా సౌందర్యవతులు దీనినే ఎన్నుకొంటారు
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ. లో సంస్థాపించబడినది)

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

